Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 164 Issue No : 164 | గురువారం Thursday | ఫిబ్రవరి 26, 2026 26 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



ఐ-ప్యాక్ తో ఒప్పందం కుదుర్చుకున్న అఖిలేశ్


## యాదవ్

- వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు
- యోగి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా అఖిలేశ్ అడుగులు
- మమత, స్టాలిన్ సలహాలతో ఐ-ప్యాక్ తో ఒప్పందం

వివరాలు 2లో..

## ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రజారోగ్యం విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. శ్రీకాకుళంలో విజృంభిస్తున్న డయేరియా, రాజమహేంద్రవరంలో కలకలం రేపిన కల్తీ పాల ఘటనలపై బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.



- అధికారులతో సమీక్షలో ఏపీ సీఎం చంద్రబాబు
- రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలపై ఆరా
- శ్రీకాకుళం డయేరియా బాధితుల్లో ఇద్దరికి సీరియస్
- మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు సీఎంకు తెలిపిన అధికారులు

శ్రీకాకుళంలో డయేరియా బారిన పడి ప్రస్తుతం 76 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని.. ఒకరికి వెంటిలేటర్‌పై, మరొకరికి డయాలసిస్ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా క్లీన్ డ్రింకింగ్ వాటర్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కాగా, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా స్వయంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. రాజమహేంద్రవరం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. పాల శాంపిల్స్ నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మున్సిపల్, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.



ఇరాన్ సంక్షోభాన్ని దౌత్య మార్గం ద్వారానే

## పరిష్కరించాలి

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

వాషింగ్టన్ : ఇరాన్ సంక్షోభాన్ని దౌత్య మార్గం ద్వారానే పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. కానీ టెహ్రాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి తాను ఎప్పటికీ అనుమతించనని ట్రంప్ హెచ్చరించారు. మేము వారితో చర్చలు జరుపుతున్నాము. వారు కూడా ఒక ఒప్పందం కుదుర్చుకోవాలనుకుంటున్నారు.

2 పేజీలో..

ఇజ్రాయెల్‌కు చేరుకున్న

## ప్రధాని మోదీ

- ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి మోదీకి ఘన స్వాగతం పలికిన నెతన్యాహు
- పలు రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకోనున్న భారత్-ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ : భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. టెల్ అవీవ్‌లోని బెన్-గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మోదీకి ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా విచ్చేసి, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి ఘనస్వాగతం పలికారు.



2017లో తొలిసారి ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోదీ, మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆ దేశ గడ్డపై అడుగుపెట్టడం ఇరు దేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది.

2 పేజీలో..



చేనేతకు 'అసెంబ్లీ'

## ఆదరణ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

చేనేత వస్త్రాల అమ్మకాల పెంపుదలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విజయవంతమవుతున్నాయి. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లకు విశేష స్పందన లభిస్తోంది. స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ విప్‌లు చేనేత వస్త్రాల కొనుగోలుకు ముందుకొస్తున్నారు. రోజూ ఆ స్టాళ్లను సందర్శిస్తూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు.

- మిగతా 2లో..

వేంపల్లె మండలంలో

## భక్తి వైభవం

- నందిపల్లిలోని శ్రీ నందీశ్వర ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న వైయస్ జగన్



ప్రజాభూమి ప్రతినిధి, కడప/వేంపల్లి : వేంపల్లె మండలం నందిపల్లిలోని శ్రీ నందీశ్వర ఆలయంలో నిర్వహించిన నూతన విగ్రహ ప్రతిష్ఠ (శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామి వారు), కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొని, స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు.

- మిగతా 2లో..



పర్యాటకరంగంలో వెల్లువలా

## పెట్టుబడులు

**శాసనమండలిలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తూ భారీస్థాయిలో ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

2 పేజీలో..



## కేరళ ఆరోగ్యమంత్రిపై దాడి

తిరువనంతపురం : కేరళ ఆరోగ్యమంత్రి వీణాజార్జ్‌పై కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం కేరళ స్టూడెంట్స్ యూనియన్ (కెఎస్‌యు) దాడికి యత్నించింది. ఈ దాడిలో ఆమె మెడ, చేతికి స్వల్పగాయాలయ్యాయి. కన్నూర్ రైల్వేస్టేషన్‌లో బుధవారం ఈ ఘటన జరిగింది. కల్లియాడ్‌లో అంతర్జాతీయ ఆయుర్వే పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించి తిరిగి వస్తుండగా కన్నూర్ రైల్వే స్టేషన్‌లో ఆమెపై కెఎస్‌యు విద్యార్థులు దాడికి యత్నించారు. వైద్య చికిత్స నిమిత్తం ఆమెను కన్నూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

రాష్ట్రంలో ఆధునిక

## గోడౌన్లు

**రైతు నిల్వ సామర్థ్యాలకు ఎఐఎఫ్**

- రూ.504 కోట్ల భారీ పెట్టుబడి..గ్రామీణ వ్యవసాయ రంగానికి నూతన శకం
- శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం తెలిపిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

శాసన మండలిలో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఎఐఎఫ్) కింద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఏసిఎస్)ను బహుళార్థ సాధక సౌకర్య కేంద్రాలు (ఎంపిఎఫ్సీ)లుగా అభివృద్ధి చేసే కార్యక్రమంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అచ్చెన్నాయుడు సమగ్రంగా సమాధానం ఇచ్చారు.

2లో..



జూన్ 2020లో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, రైతు భరోసా కేంద్రం (ఆర్ఎస్కే) స్థాయిలో నిల్వ మరియు ఆరబెట్టే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. విశాఖపట్నం జిల్లా మినహా రాష్ట్రవ్యాప్తంగా గోడౌన్లు మరియు డ్రైయింగ్ యార్డుల నిర్మాణం జరుగుతోందని, మొత్తం రూ.504.42 కోట్ల వ్యయంతో ఈ పథకం అమలవుతోందని పేర్కొన్నారు. నాబార్డ్ ద్వారా రీఫైనాన్స్ సదుపాయం కల్పించబడుతుందని, పిఏసిఎస్‌లకు 4% వడ్డీపై 3% వడ్డీ రాయితీ లభిస్తుందని, 90% రుణం మరియు 10% మార్జిన్ మనీ విధానంలో ప్రాజెక్టులు అమలవుతున్నాయని

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై

## యుద్ధం!

- 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్.పి.వి.టీకా
- 1,683 ఆరోగ్య కేంద్రాల ద్వారా పంపిణీ
- 28న లాంఛనంగా జాతీయ స్థాయిలో పీఎం మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబుచే ప్రారంభం
- తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్) నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్రంలోని 14 సంవత్సరాలు నిండిన సుమారు 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్.పీ.వీ(హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ఇవ్వనున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 0.5 ఎంఎల్ వ్యాక్సిన్‌ను ఇంజక్షన్ రూపంలో ఇస్తామని, తద్వారా హెచ్.పీ.వీ వైరస్ ద్వారా వచ్చే క్యాన్సర్ల నుంచి రక్షణ లభిస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1,683 ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని వెల్లడించారు.

# సంపాదకీయం

## నాలగేళ్లయినా ముగియని ఉక్రెయిన్ సంక్షోభం !




ప్రపంచంలో ఏ యుద్ధాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్రరాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది. రష్యా బాటలోనే అమెరికా కూడా అడపాదడపా దాడులతో ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకోవాలని చూస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక భౌతిక దాడులతో పాటు, ఆర్థిక దాడులతో ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్నారు. ఇకపోతే ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ చేష్టల కారణంగా రష్యాతో కయ్యానికి దిగారు. పుతిన్, ఎలన్‌స్కీ ఇద్దరూ బాగానే ఉన్నారు. కానీ ఇరు దేశాల ప్రజలు తీరని సంక్షోభంలో కూరుకు పోయాయరు. వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరి 24వ తేదీతో ఉక్రెయిన్ యుద్ధం ఐదెయేట ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. నిజానికి ట్రంప్ కూడా ముగింపు చేసే సాహసం జరగడం లేదు. యుద్ధాలకు నేను ముగింపు పలుకుతున్నానని బీరాలు పలికిన ట్రంప్ ఈ యుద్ధాన్ని కూడా ఆపుతానని చెప్పినా, ఆ పని చేయలేక పోయారు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనకుండా చేసిన ట్రంప్ ఎలా పెత్తనం సాగిస్తున్నాడో గమనించవచ్చు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటారన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించినట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సిఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వ మిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను వమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఈ నాలుగేళ్ల యుద్ధ పర్యవసానాలను పరిశీలిస్తే ఇది అంత తేలికగా ముగిసేలా లేదు. పుతిన్ కూడా వదిలేలా లేరు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండాలని జెలెన్‌స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పునరుద్ఘాటిస్తున్నాడు. అయితే అమెరికా ప్రభావంలో ఉన్న జెలెన్‌స్కీ మాత్రం పాత సోవియట్ బంధాన్ని మరచి వ్యవహరించడమే యుద్ధానికి హేతువుగా గుర్తించాలి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేడు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలిపోయినట్లు చెబుతున్నారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు. క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్‌స్కీ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు. రష్యా సైనిక చర్య ప్రారంభం నుంచి నాలుగేళ్లలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయింది. రష్యా ప్రధాన కేంద్రీకరణ మౌలిక సదుపాయాలను నాశనం చేయటం, ఆర్థిక మూలాలను దెబ్బ తీయటంపైనే కొనసాగుతున్నది. విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ఫ్యాక్టరీలను నడిపేందుకు డీజిల్ జనరేటర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి. మిలిటరీ చర్య ప్రారంభించిన తొలి రోజుల్లో పుతిన్ యంత్రాంగం వేసిన అంచనాలు దెబ్బతిన్నాయి. నాటో కూటమి దేశాలు ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, ఆర్థిక సాయంతో పాటు రష్యన్ మిలిటరీ కదలికల గురించి కీలకమైన సమాచారాన్ని అందించటంతో తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. దాంతో వ్యూహం మార్చు కోవాల్సి వచ్చింది. కొన్ని వారాల్లో కీవ్ పతనం అవుతుందన మాస్కో అంచనాలు తప్పాయి. రష్యా కోరిన విధంగా కొంత ప్రాంతాన్ని కోల్పోయి ఒప్పందం చేసుకుంటే సరే లేకపోతే ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని డోనాల్డ్ ట్రంప్ గతేడాది నవంబరులో బహిరంగంగానే చెప్పాడు. గతేడాది ఇరాన్ మీద దాడులు, మరోసారి హెచ్చరికలు, వెనిజులా అధ్యక్షుడిని అపహరించిన డోనాల్డ్ ట్రంప్ రష్యా మీద చర్యకు ఎందుకు వెనకాడుతున్నట్లు అని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. రష్యా మీద ఎన్ని ఆంక్షలు విధించినప్పటికీ అవి పనిచేయటం లేదని ట్రంప్‌కు అర్థమైంది. మొత్తానికి ఈ రావణ కాష్టం చల్లారేలా లేదు. ఇరు దేశాలు కూర్చుంటేనే సయోధ్య కుదరగలదు. అమెరికాలాంటి దేశాలు, నాటో జోక్యం వల్లనే ఇది మరింత ముదిరిందన్న సుస్పష్టం.

# ఐ-ప్యాక్‌తో ఒప్పందం కుదుర్చుకున్న అఖిలేశ్ యాదవ్

- వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు
- యోగి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా అఖిలేశ్ అడుగులు
- మమత, స్టాలిన్ సలహాలతో ఐ-ప్యాక్ తో ఒప్పందం

**ఉత్తరప్రదేశ్ :** భారత రాజకీయాల్లో కీలకమైన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2027 ప్రారంభంలో జరగనున్నాయి. కానీ, అప్పుడే ఆ రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలయింది. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో అధికారాన్ని కైవసం చేసుకునేందుకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ భారీ స్కెచ్ వేశారు. వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా... దేశంలోనే అత్యంత విజయవంతమైన రాజకీయ వ్యూహకర్తల సంస్థ 'ఐ-ప్యాక్' తో అఖిలేశ్ ఒప్పందం కుదుర్చుకున్నారు.
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ ఇచ్చిన సూచన మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు. ఐ-ప్యాక్ వ్యూహాలతోనే బెంగాల్‌లో టీఎంసీ, తమిళనాడులో డీఎంకే విజయాలు సాధించిన నేపథ్యంలో, అదే ఫార్ములాను యూపీలోనూ వర్తింపజేయాలని ఆయన నిర్ణయించారు. పార్టీ ప్రచారాన్ని కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా జిల్లా, బూత్ స్థాయి వరకు



బలంగా తీసుకువెళ్లే బాధ్యతను ఐ-ప్యాక్‌కు అప్పగించారు.

# రాష్ట్రంలో ఆధునిక గోడౌన్లు



వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్జిన్ మనీ కింద రూ.50.4 కోట్లు మంజూరు చేసి అందులో రూ.20 కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని, 33 సంవత్సరాల పాటు ఏడాదికి రూ.1 నామమాత్రపు అద్దెకు ప్రభుత్వ భూమి లీజుకు ఇస్తున్నట్లు, రిజిస్ట్రేషన్ ఫీజు మరియు స్టాంపు డ్యూటీ మినహాయింపు కల్పించినట్లు చెప్పారు. ఈ పథకం కింద రుణాలకు ప్రభుత్వ హామీ ఉంటుందని స్పష్టం చేశారు.
ఇప్పటివరకు 1005 ఎంపిఎఫ్సీ గోడౌన్ల పనులు ప్రారంభమై, 717 గోడౌన్లు మరియు అనుబంధ డ్రైయింగ్ యార్డులు పూర్తయ్యాయని, 572 లో 1111 సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి తేమ మీటర్లు, తూనిక బ్యాలెన్స్‌లు, డెస్క్‌టాప్‌లు సరఫరా చేసినట్లు తెలిపారు. 232 పిఏసిఎస్ లలోని 462 అసేయింగ్ కేంద్రాలకు అవసరమైన ల్యాబ్ పరికరాలు అందించామని చెప్పారు. మొత్తం రూ.381.72 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని, అందులో గోడౌన్ల నిర్మాణానికి రూ.373.97 కోట్లు, పరికరాల సరఫరాకు రూ.7.75 కోట్లు ఖర్చయ్యాయని వెల్లడించారు. ఈ చర్యల ద్వారా రైతులకు శాస్త్రీయ నిల్వ సదుపాయాలు కల్పించి, పంటలకు మెరుగైన ధరలు సాధించే అవకాశాలు పెరుగుతున్నాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఈ పథకం కీలకంగా నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు మండలికి తెలియజేశారు.
రైతు ఆదాయం పెంపే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఆకాల వర్షాల కారణంగా పంట చేతికి వచ్చే సమయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించిందని, 2014--19 తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో టార్పాలిన్లు పంపిణీ చేశామని, ఆ తరువాత పంపిణీ నిలిచిపోయిందని తెలిపారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టార్పాలిన్లు కొనుగోలు చేసి ప్రతి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే)లో బల్క్‌గా నిల్వ ఉంచామని, ఇంతకుముందు వ్యక్తిగతంగా పంపిణీ చేసేవారమని, ఇప్పుడు అవసరమైన రైతులు ఆర్ఎస్కే ల ద్వారా తీసుకుని అవసరం తీరిన తరువాత తిరిగి ఇచ్చే విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత విస్తృతంగా అభివృద్ధి చెందిందని, ఆధునిక ఎలక్ట్రానిక్ డ్రయర్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ అవి అధిక వ్యయంతో ఉన్నాయని తెలిపారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో చర్చించి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలో ఒకటి లేదా రెండు చోట్ల నమూనా ప్రాతిపదికన ఎలక్ట్రానిక్ డ్రయర్లు ఏర్పాటు చేసి, ఫలితాలు అనుకూలంగా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. తడి ధాన్యాన్ని శాస్త్రీయంగా ఎండబెట్టి రైతులకు మెరుగైన ధర లభించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక డ్రయింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై యుద్ధం!

తొలివిడత కింద ఇప్పటికే కేంద్రం నుంచి 1,90,890 డోసుల వ్యాక్సిన్ రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. అవసరాలకు తగ్గట్లు వ్యాక్సిన్ కేంద్రం నుంచి రాష్ట్రానికి అందుతుందని తెలిపారు. ఈ నెల 28న ప్రధాని మోదీ రాజస్థాన్ లోని అజ్మీర్లో ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, దీనికి అనుగుణంగా రాష్ట్రంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి తెలిపారు. వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమ ప్రారంభం, ఇతర ఏర్పాట్లపై మంత్రి శ్రీ సత్యకుమార్ బుధవారం ఉన్నతస్థాయిలో సమీక్ష జరిపారు.
రాష్ట్రంలో కోల్డ్ చైన్ (నిల్వ) సదుపాయం కలిగిన 1,683 ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో మాత్రమే బాలికలకు వ్యాక్సిన్ అందిస్తారు. బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చేముందు అధికారులు తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి. ఆరోగ్య కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య వ్యాక్సిన్ ఇస్తారు. బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చినట్లు సర్టిఫికేటు అందచేస్తారు. విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సుమారు 3 నెలలపాటు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుంది. వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించిన వివరాలు యు-విన్ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లో రియల్ టైం డేటా కింద నమోదుచేస్తారు.
వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెచ్.పీ.వీ వైరస్ క్యాన్సర్ల (టైప్ 6,11,16,18 ) ముప్పు దాదాపుగా తగ్గుతుంది.
14 ఏళ్లు నిండి 15 ఏళ్లలోపు కలిగిన బాలికలు రాష్ట్రంలో 3,45,377 మంది ఉన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల శాఖ నుంచి సేకరించిన సమాచారం ప్రకారం అత్యధికంగా కర్నూలు జిల్లాలో 23,957 మంది ఉన్నారు. తక్కువగా పోలవరం జిల్లాలో 2,777 మంది బాలికలు ఉన్నారు. 28 జిల్లాల్లో ఉన్న బాలికల సంఖ్యకు అనుగుణంగా వ్యాక్సిన్ ను జిల్లాలకు పంపిణీ జరుగుతోంది.
మహిళలు క్యాన్సర్ బారినపడకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలను ఇంతకుముందే ప్రారంభించింది. రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం సత్యకుమార్ తొలి సంతకాన్ని క్యాన్సర్ సర్వే ఫైలుపైనే పెట్టారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 1.71 కోట్ల మందికి ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ (ఎన్సీడీ - 04) జరిగింది. ఇందులో 53,63,867 మంది మహిళలు ఉన్నారు. వీరిలో 6.40% (3,43,487 మంది) సర్వైకల్ క్యాన్సర్కు సంబంధించి హైరిస్కుతో ఉన్నారని గుర్తించారు . బ్రెస్ట్ క్యాన్సర్లో 4.64%, ఓరల్ క్యాన్సర్ లో 2.90% చొప్పున హై రిస్కు కేసులు ఉన్నట్లు గుర్తించారు. వీరికి దశల వారీగా పరీక్షలు నిర్వహించి.. ఫలితాల ఆధారంగా నిర్ధారణ జరిగిన అనంతరం మెరుగైన చికిత్స అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

## ఇరాన్ సంక్షోభాన్ని దౌత్య మార్గం ద్వారానే పరిష్కరించాలి : ట్రంప్

కానీ మేము ఆ సీక్రెట్ పదాలను వినలేదు. మా దగ్గర ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు అని ట్రంప్ తాజాగా స్టేట్ ఆఫ్‌ది యూనియన్ ప్రసంగంలో అన్నారు. దౌత్యం ద్వారానే ఈ సమస్యను పరిష్కరించాలని నేను కోరుకుంటున్నాను. కానీ నేను ఒక్కటి మాత్రం కచ్చితంగా చెబుతాను. ప్రపంచంలోనే ఉగ్రవాదానికి నంబర్ వన్ స్పాన్సర్‌గా ఉన్న దేశం అణ్వాయుధాన్ని కలిగి ఉండటానికి నేను ఎప్పటికీ అనుమతించను అని ట్రంప్ పునరుద్ఘాటించారు.

## ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ

ఈ పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టం ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగించనుండటం. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించబోతున్న మొట్టమొదటి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించనున్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని నెస్సెట్ భవనాన్ని భారత త్రివర్ణ పతాక వర్ణాలతో అలంకరించడం విశేషం. ఈ గౌరవం ప్రపంచంలోని అతికొద్ది మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. పర్యటనలో భాగంగా ఇరువురు నేతలు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రేపు జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో ఆర్థిక, భద్రత, రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో కీలక ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేయనున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికత బదిలీపై చర్చలు జరగనున్నాయి. మరోవైపు, మోదీ రాకను పురస్కరించుకుని ఇజ్రాయెల్ మీడియా 'నమస్తే.. షాలోమ్' అంటూ ఫ్రంట్ పేజీ కథనాలతో స్వాగతం పలికింది. "మోదీ, నెతన్యాహుల మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం కేవలం ఇద్దరు నేతల మధ్య సంబంధం మాత్రమే కాదు, ఇది రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న దృఢమైన బంధం" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం పేర్కొంది. పర్యటనలో భాగంగా మోదీ ప్రవాస భారతీయులతో కూడా సమావేశమై, వారితో సంభాషించనున్నారు.

## వేంపల్లె మండలంలో భక్తి వైభవం

అనంతరం వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలని, భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని తెలిపారు. నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీ నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చేనేతకు 'అసెంబ్లీ' ఆదరణ

ఈ నెల 20 తేదీన చేనేత స్టాళ్లను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు చెందిన ప్రఖ్యాతగాంచిన చేనేత ఉత్పత్తులను ఆ స్టాళ్లలో అమ్మకానికి పెట్టారు. ఆనాటి నుంచి రోజూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విప్ లు ఆ స్టాళ్లను సందర్శిస్తున్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ...నిత్యం స్టాళ్లను సందర్శిస్తూ.. తోటి మంత్రులు, ఎమ్మెల్యేలతో చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసేలా కృషి చేస్తున్నారు. బుధవారం కూడా మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, ప్రశాంతిరెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు చేనేత స్టాళ్లను సందర్శించి వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత... చేనేత రెడీ మెడ్ దుస్తులు సహా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పొందూరు షర్ట్ లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలను వారికి చూపించి కొనుగోలు చేయించారు. అసెంబ్లీ విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు సైతం స్టాళ్లలో చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం విశేషం. అసెంబ్లీలో ఏర్పాటు చేసిన స్టాళ్లకు విశేష స్పందన రావడంపై ఆయా జిల్లాల నేతన్నలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. సీఎం చంద్రబాబుకు, స్పీకర్ అయ్యన్నపాత్రుడికి, మంత్రి సవితకు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, ప్రభుత్వ విప్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



# పర్యాటకరంగంలో వెల్లువలా పెట్టుబడులు

బుధవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నలకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన, స్పష్టమైన సమాధానం ఇచ్చారు.
**ఉపాధి మరియు పెట్టుబడుల వెల్లువ :** ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 39,264 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించడం వల్ల గత 18 నెలల్లోనే రూ. 20,088 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, ఇది ఒక విప్లవాత్మక మార్పు అని ఆయన అభివర్ణించారు. ఇందులో రూ. 9,445 కోట్లతో సుమారు 7,348 గదుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో పర్యాటక రంగంలో వినూత్న మార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తెచ్చామన్నారు. అంతర్జాతీయ వేదికలపై ఏపీ బ్రాండ్ ను పెంపొందించేకు కృషి చేశామన్నారు. తద్వారా పర్యాటక రంగంలో పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని వివరించారు. ముఖ్యంగా సీఐఐ సమ్మిట్ లో పెద్దఎత్తున ఎంవోయూలు కుదుర్చుకున్నామన్నారు.
**కేంద్ర ప్రభుత్వ సహకారం - నిధుల వివరాలు :** కేంద్ర ప్రభుత్వంలోని పిలిగ్రిమ్ రెజువనేషన్ అండ్ స్పిరుచ్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్( ప్రసాద్), స్వదేశీ దర్శన్ 2.0, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్ మెంట్ (సీబీడీడీ), స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్స్ (శాస్కి) తదితర పథకాల కింద రాష్ట్రానికి రూ.429.06 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి దుర్గేష్ వివరించారు. శాస్కి ద్వారా అఖండ గోదావరికి రూ.94.44 కోట్లు, గ్రాండ్ క్యానియన్ ఆఫ్ ఇండియా అయిన గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్లు, అరకులోయ బొర్రా గుహల ఎక్స్ పీరియన్స్ సెంటర్ అభివృద్ధికి రూ.29.88 కోట్లు, సీబీడీడీ ద్వారా అహోబిలం అభివృద్ధికి రూ.25 కోట్లు, ప్రపంచ స్థాయి బౌద్ధ గమ్యస్థానంగా నాగార్జున సాగర్ బౌద్ధ వారసత్వ కేంద్రాల అభివృద్ధికి రూ.25 కోట్లు, ప్రసాద్ ద్వారా అన్నవరం, సింహాచలం వరహాలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాల్లో నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 54.04 కోట్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో శరవేగంగా పనులు జరుగుతున్నాయని వివరించారు.
**కొత్త ప్రతిపాదనలు - పర్యాటక సర్క్యూట్లు :** ఇప్పటికే కేంద్రానికి మరిన్ని ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రసాద్ పథకం క్రింద గుంటూరు జిల్లాలో మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి, శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధి, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, శ్రీ గృహమల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామన్నారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద మచిలీపట్నం బీచ్ ను వైబ్రాంట్ బీచ్ గా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామని వివరించారు. ఇవి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ ను కలిసి డీపీఆర్ లు అందించామన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని చెబుతూ విశాఖ-అరకు, విశాఖ-సింహాచలం-అరసవిల్లి, రాజమహేంద్రవరం సర్క్యూట్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి ప్రత్యేక సర్క్యూట్, అమరావతి, తిరుపతిలలో వివిధ రకాల సర్క్యూట్ లు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కోనసీమలో హోమ్ స్టే పాలసీ తీసుకొచ్చి



హోమ్ స్టేలను పెంపొదిస్తున్నామన్నారు.
**పారదర్శకత - పెట్టుబడిదారులకు ఆహ్వానం :** పర్యాటక ప్రాజెక్టుల కోసం అందుబాటులో ఉన్న భూముల వివరాలను (సర్వే నంబర్లతో సహా) పర్యాటక శాఖ వెబ్‌సైట్‌లో బహిరంగంగా ఉంచామని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిబంధనల ప్రకారం డీపీఆర్ లతో, బ్రాండింగ్ కంపెనీ తో వచ్చే ఇన్వెస్టర్లకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇవేవీ తెలుసుకోకుండా కొందరు సభ్యులు పర్యాటక శాఖపై నిందలు వేయడం తగదన్నారు. దరఖాస్తు చేసుకునే ఉద్దేశముంటే పార్టీలకతీతంగా సహకరించేందుకు తాము సిద్ధమన్నారు. ఈ సందర్భంగా అధికారుల స్పందనపై కొందరు శాసన మండలి సభ్యులు లేవనెత్తిన అంశాలపై స్పందిస్తూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ తో పాటు మంత్రి అచ్చెన్నాయుడు కూడా స్పష్టం చేశారు. శాసనమండలి సభ్యులు సత్యదూరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.
అటవీ, పర్యాటక, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖల మధ్య సమన్వయం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సీఎం చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ నిరంతరం సమీక్షిస్తోందని, తద్వారా పర్యాటక రంగాన్ని సరికొత్త ఎత్తులకు తీసుకెళ్తామని మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

# మచిలీపట్నం లో భారీ చోరీ

**50 తులాలు బంగారం, 1,40,000 నగదు చోరీ**
**బంగారం అంచనా విలువ 70 లక్షలు**




ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం : మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధి సర్కార్ తోటలో భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు తలుపులు పగల కొట్టి చోరీకి పాల్ప డ్డారని స్థానికులు వాపోతున్నారు సేకరిం చిన వివరాలు ప్రకారం గుడ్లవల్లేరు మండలం కౌతరం ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న నిమ్మగడ్డ మార్క్ రేట్ బుధవారం ఉదయం తన నివా సానికి తాళాలు వే సుకొని పాఠ శాలకు వెళ్ళింది. ఇంటిలో ఎవరు లేకపోవడంతో ఇంటి తలుపులు పగల కొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఉర్దూ పాఠశాలకు రంజాన్ మాసం కావడంతో ఉర్దూ పాఠశాలకు మధ్యాహ్నం సెలవు ప్రకటించడంతో ఉపాధ్యాయురాలు ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటంతో ఉపాధ్యాయురాలు ఇంట్లో చోరీ జరిగిందని నిర్ధారించి చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. చిలకలపూడి పోలీసులు క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్లతో దర్యాప్తు చేస్తున్నారు. చోరీ కాబడిన విలువ భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. దాదాపు 50 తులాల బంగారం, 1,40,000 నగదు, చోరీ జరిగినట్లు బంధువులు తెలిపారు. చోరీ కాబడిన బంగారం నేటి మార్కెట్ విలువ దాదాపు 70 లక్షల పై మాటేనని స్థానికులు తెలిపారు.



## జిల్లాలో సజావుగా ఇంటర్ పరీక్షలు..

### - పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 23వ తేదీన ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయి. పరీక్షల మొదటి రోజు నుంచే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని, ఉత్సాహంగా పరీక్షలు రాస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులు సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల మేరకు జరుగుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సరైన విధంగా హాజరు నమోదు, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా హాళ్లలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాయడానికి తగిన డెస్కులు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, ఫస్ట్ ఎయిడ్ వంటి ఏర్పాట్లు ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 36,928 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,980 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 76,908 మంది విద్యార్థులకు 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు జరుగుతున్నాయి. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకరరావు పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తూ సజావుగా జరిగేలా చూస్తున్నారు.

## కొనుగోలుదారులు-అమ్మకందారుల సమ్మేళనం నిర్వహణకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
వచ్చే మార్చి నెల 10 వ తేదీన కొనుగోలుదారులు-అమ్మకందారుల సమ్మేళనం నిర్వహణకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ పెనమలూరు మండలంలోని కానూరులో గల వి ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి అక్కడి ఆడిటోరియంలో కొనుగోలుదారులు - అమ్మకం దారుల సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మార్చి నెల 10 వ తేదీన కొనుగోలుదారులు - అమ్మకముదారుల సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని 200 మంది వ్యాపారవేత్తలు వారికి సంబంధించిన వివిధ రకాల ఆహార ఉత్పత్తులు, వస్త్రాలతో ఈ సమ్మేళనంలో ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తారన్నారు.అలాగే 100 మంది దాకా కొనుగోలుదారులు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్నారని వారంతా మన జిల్లాలోని వివిధ రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు మార్కెటింగ్ సౌకర్యాన్ని అనుసంధానం చేస్తున్నామన్నారు తద్వారా జిల్లాలోని వివిధ రకాల ఉత్పత్తులకు మంచి డిమాండ్ పెరిగి జిల్లాకు చెందిన వ్యాపారవేత్తలు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు.సమ్మేళనంలో పాల్గొనే వారికి మంచినీరు తదితర వసతులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సజావుగా సమకూర్చాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ జి కల్పన, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఉయ్యూరు ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్, డిఐసి జిఎం వెంకటరావు ఏపీఐఐసీ జెడ్.ఎమ్. బాబ్జి, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత సమాజమే లక్ష్యం

**–విశాఖ రేంజ్ పోలీసుల ఉక్కుపాదం:ఐజీ గోపీనాథ్ జట్టి**

**భారీ స్థాయిలో గంజాయి నిర్మూలన (Destruction)**

**మరియు గత 20 నెలల ప్రగతి నివేదిక**



ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:
విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ , అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి బుధవారం మీడియా సమావేశంలో గంజాయి నిర్మూలనకు చేపట్టిన బహుముఖ వ్యూహాలను మరియు సాధించిన అద్భుత ఫలితాలను వెల్లడించారు. జూన్ 2024 నుండి జనవరి 2026 వరకు రేంజ్ వ్యాప్తంగా సాగిన గంజాయి వ్యతిరేక పోరాట వివరాలను వారు వివరించారు. డీజీపీ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా, పరవాడ లోని కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ వద్ద ఇన్సినరేషన్ పద్ధతిలో భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను ధ్వంసం చేశారు.*అల్లూరి సీతారామరాజు జిల్లాలో 451 కేసులకు సంబంధించి 35,268.374 కిలోల గంజాయి, 132.157 లీటర్ల హషీష్ ఆయిల్.*అనకాపల్లి జిల్లాలో 332 కేసులకు సంబంధించి 17,068.24 కిలోల గంజాయి, 10.03 లీటర్ల హషీష్ ఆయిల్.మొత్తంఅనకాపల్లి మరియు అల్లూరు సీతారామరాజు జిల్లాలతో కలిపి 783 కేసులకు సంబంధించిన 52,336.614 కిలోల గంజాయి మరియు 142.187 మీటర్ల హసిష్ ఆయిల్ ను ధ్వంసం చేయడం జరిగింది.గత 20 నెలల్లో పోలీసులు జరిపిన మెరుపు దాడుల్లో గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు 24 అంతర్రాష్ట్ర ముఠాలను గుర్తించి, 129 మంది సభ్యులపై నిరంతర నిఘా ఉంచామన్నారు మత్తు పదార్థాల వ్యాపారం ద్వారా గడించిన అక్రమ ఆస్తులపై NDPS చట్టం కింద వేటు వేశామన్నారు. ఇప్పటివరకు 14 మంది ప్రధాన నిందితులకు సంబంధించి రూ. 9,19,17,290/- విలువైన ఆస్తులను గుర్తించి, వాటిని ఫ్రీజ్ చేస్తూ కన్ఫర్మేషన్ ఉత్తర్వులు జారీ చేశామన్నారు.గంజాయికి అలవాటు పడ్డ నేరస్థులపై 92 ప్రతిపాదనలు సిద్ధం చేయగా, 34 డిటెన్షన్ ఆర్డర్లు అమలయ్యాయని 1599 మందిపై హిస్టరీ షీట్లు తెరిచామన్నారు. 33 అత్యాధునిక డ్రోన్ల ద్వారా 129 హాట్‌స్పాట్‌లపై 1360 సార్లు నిఘా పెట్టి, నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారన్నారు.నేరస్థుల డేటా ట్రాకింగ్ కోసం KHOJ, NIDAAN మరియు NATGRID వంటి యాప్‌లను సమర్థవంతంగా వినియోగిస్తున్నామన్నారు పోలీసు యంత్రాంగం కేవలం శిక్షలకే పరిమితం కాకుండా, బాధితులకు పునరావాసం కల్పిస్తోం దన్నా రు. 6 డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా 401 మంది బాధితులకు కౌన్సెలింగ్ ఇచ్చి, 244 మందిని కేంద్రాలకు పంపామన్నారు. గంజాయి సాగు మాన్పించి, 29,840 ఎకరాల్లో ప్రత్యా మ్నాయ పంటలు వేయించేలా 1.59 కోట్ల మొక్కలను పంపిణీ చేశామన్నారు."యువత తమ బంగా రు భవిష్యత్తును మత్తుకు బలి చేయవద్దని గంజాయి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు సహకరించాలని సమాచారం కోసం 1972 (EAGLE టోల్ ఫ్రీ) లేదా 1933 నంబర్లను సంప్రదించాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు జి.ఆర్. ఆర్. మోహన్, వి.విష్ణు స్వరూప్, ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహనరావు, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎస్.బాల సూర్యరావు, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన




ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు ఆదేశాల మేరకు, నగరాన్ని శుభ్రంగా ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'స్వచ్ఛోత్సవ్ 2026' కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు . ఇందులో భాగంగా బుధవారం స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చెత్త విభజన (సోర్స్,సిగ్రెగేషన్ ) పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను గుర్తు చేశారు. కేవలం పరిసరాల పరిశుభ్రత మాత్రమే కాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ , హైజీన్) పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్యంగా చేతులు కడుక్కోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు కీలక మెలకువలు నేర్పించారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ యం. గోపాల్ రావు , 45 వ డివిజన్ ఇంచార్జ్ ఫణి , సానిటరీ ఇన్స్పెక్టర్లు శివ ప్రసాద్ , మహేష్ , శానిటేషన్ & ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు , ఐఇసి టీమ్ సభ్యులు శ్రీకాంత్ పాల్గొని చెత్త నిర్వహణపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. తడి, పొడి, హానికరమైన వ్యర్థాలు ,ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్) చెత్తను ఇంటి వద్దే వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. ఏ రకమైన వ్యర్థాలను ఏ రంగు డబ్బాలో వేయాలో విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపించి అవగాహన కల్పించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు.

## వాహనాల రిజిస్ట్రేషన్ లో నిర్లక్ష్యం వద్దు


**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
వాహనాల రిజిస్ట్రేషన్ లో ప్రజలకు ఏ విధమైన సేవలు అందుతున్నాయో అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆరా తీశారు బుధవారం జిల్లా కలెక్టర్ పెనమలూరు మండలం కానూరులోని సంతోష్ నెక్స షోరూంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ షోరూమ్ యజమానితో వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి సేవలు అందుతున్నాయి, ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.గతంలో రవాణా శాఖ కార్యాలయంలో జరిగే రిజిస్ట్రేషన్లను ప్రస్తుతం వాహన్ సాఫ్ట్వేర్ ద్వారా ఆయా వాహనాల షోరూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఆ కొత్త సేవల పనితీరు ఎలా ఉంది ఏ మేరకు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజల సంతృప్తి స్థాయి ఇంకా మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు ఏమి తీసుకోవాలో షోరూం వారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాల షోరూంలో రిజిస్ట్రేషన్, బీమా, పన్నులు వగైరా చార్జీలు వివరాలను తెలిపే బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని కలెక్టర్ ఆర్టీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావును ఆదేశించారు. తద్వారా ప్రజలు ఏమేమి చార్జీలు



ప్రభుత్వం వసూలు చేస్తోంది, తాము ఏమి చెల్లించాలి అనే విషయం పైన సంపూర్ణ అవగాహన కలిగి ఉంటారని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్టీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావు, ఉయ్యూరు ఎంవిఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో దారుణం.. భార్యను గొంతు నులిమి చంపిన భర్త



ప్రజాభూమి ప్రతినిధి,ఆరిలోవ:
ఆరిలోవ బాలాజీ నగర్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది.భార్యపై పెంచుకున్న అనుమానంతో ఓ వ్యక్తి ఆమెను చున్నీతో గొంతు నులిమి కిరాతకంగా హత్య చేశాడు.స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం.. బాలాజీ నగర్‌కు చెందిన దుర్గ (33),ఆమె భర్త బురదపాటి దేముడు (42) ఇద్దరూ నగరంలోని లైఫ్ స్టైల్ షోరూమ్‌లో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు.కొంతకాలంగా భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న దేముడు, మంగళవారం ఉదయం ఆమెతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన అతడు,దుర్గ మెడకు చున్నీతో గొంతు నులిమి హత్య చేశాడు.కుమార్తె నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చిన తండ్రి నర్సింహులు ఇంటికి వెళ్లి చూడగా,తలుపులు లోపల నుంచి వేసి ఉన్నాయి. తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా,దుర్గ మెడపై గాయాలతో విగతజీవిగా పడి ఉంది. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.హత్య చేసిన అనంతరం నిందితుడు దేముడు తప్పించుకోకుండా ఇంట్లోనే ఫ్రిడ్జ్ వెనుక దాక్కున్నాడు. అయితే,ఇంటి బయట అతడి బైక్ ఉండటంతో పోలీసులు ఇంట్లోనే గాలించగా నిందితుడు దొరికిపోయాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ కేసుపై సీఐ మల్లేశ్వరరావు పూర్తిస్థాయి దర్యాప్తు జరుపుతున్నారు.

## బందరు పాల కేంద్రాలపై విస్తృత తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
రాజమండ్రి కల్తీ పాల ఘటన నేపథ్యంలో కృష్ణాజిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పాల కేంద్రాలపై తనిఖీలు నిర్వహించాలని అధికారుల సూచన మేరకు బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో మూడు, ఐదో డివిజన్ పాల కేంద్రాలలో అధికారులు తనిఖీ చేపట్టారు. చిలకలపూడి ప్రాంతంలో ఎస్ ఎస్ మిల్క్, జిల్లా పరిషత్ సెంటర్ కృష్ణవేణి మిల్క్ డైరీ పాల కేంద్రాల నుండి పాల శాంపిల్స్ ను సేకరించి వాటిని పరీక్షించడానికి ల్యాబ్స్ కి పంపించారు. ఈ పాల కేంద్రాలలో ఎమ్మార్పీ , ఎక్స్పైరీ డేట్ లేని, అత్యధిక కాలం ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన బాదం పాల ప్యాకెట్లను గుర్తించి అధికారులు వాటిని డిస్ట్రాయ్ చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిం చని కొన్ని పాల కేంద్రాలపై అధికారులు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి గోపాలకృష్ణ వినియోగదారులకు కొన్ని సూచనలు చేశారు. పాలు తనిఖీలను సులభంగా ఇంటిలోనే నిర్వహించుకోవచ్చు అని అన్నారు. అలానే పాల ఉత్పత్తులను కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు వాటి నాణ్యతను , ఎక్స్పైరీ తేదీలను పరిశీలించి కొనుగోలు చేయాలని తెలిపారు. పాల ఉత్పత్తులపై అనుమానాలు ఉన్న యెడల ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ తనిఖీలో మచిలీపట్నం వెటర్నరీ డాక్టర్ వీరంకి మధుబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దివిసీమ అభివృద్ధికి ఎంవీ కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ

**ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు**

**ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి**

అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి:
దివిసీమ అభివృద్ధికి ఎంవీ కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ వహించారని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు అన్నారు. బుధవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి నారాయణ, మండలి వెంకట్రామ్, నాగాయలంక మండల జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, టీ.కొత్త పాలెం గ్రామ కూటమి నాయకులు వేములమడ హరిప్రసాద్, బండ్రెడ్డి వెంకట శేషగిరిరావు, భోగా ది కరుణాకర్, తోట బుజ్జి, రేమాల నరసింహారావు, అద్దంకి లింగయ్య, అల్లపర్తి మోహన్ లాల్, తోట బుజ్జి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, ఈ ప్రాంత పురోగతిలో కృష్ణారావు పాత్ర మరువలేనిది అన్నారు. వారి సేవలు స్మరించుకుంటూ దివిసీమ ప్రజలు ఏడాది పొడవునా శత జయంతి జరుపుకోవటం విశేషం అన్నారు.మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నీటి సం ఘాల అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, కూరాకుల శివప్రసాద్, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకు ల సీతామహాలక్ష్మి, డైరెక్టర్ అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, ప్రజా సంఘాల కన్వీనర్ నారే పాలెం శంకరరావు, వార్డ్ సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, నాయకులు మండలి రామ్మోహనరావు, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, భోగాది బాల కృష్ణ, బడే సుబ్బారావు, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, బషీర్, సోమి రెడ్డి, సీహెచ్ హరినాథబాబు, బడే సుబ్బారావు, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు, కొండ వీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, గుడివాక రాము, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 26, ఫిబ్రవరి 2026

## శివాలయం, నవగ్రహాముల ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



స్థానిక 13వ డివిజన్, మారడాని రంగారావు కాలనీ నందు శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణం లో శివాలయము మరియు నవగ్రహముల ఆలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రివర్యులు మరడాని రంగారావు మరియు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎ ఎం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,డివిజన్ ఇంచార్జ్ మెరుగుమాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## దళిత సేన 2026 డైరీని ఆవిష్కరించిన దళితసేన నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ఏలూరు నగరం దళిత సేన రాష్ట్ర కార్యాలయంలో దళిత సేన 2026 సంవత్సరపు డైరీ ఆవిష్కరణను దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ అధ్యక్షతన దళిత సేన నాయకులు కలిసి ఘనంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో దళిత సేన రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల యొక్క సంక్షేమం అభివృద్ధి వారి యొక్క హక్కులు సాధన కొరకు మరియు అంబేద్కర్ పూలే జగజ్జీవన్ రామ్ ఆశయ సాధన లో భాగంగా పనిచేయు కార్యక్రమాల గురించి దిశ నిర్దేశం చేశారు ఈ డైరీ ఆవిష్కరణలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు ఏలూరు జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ కృష్ణాజిల్లా దళిత సేన అధ్యక్షులు భూసే అనిల్ కుమార్ పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు చీలి మోహనరావు పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు దిరుసు పాముల పుష్ప తూర్పుగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు దిరిసిపాం కృష్ణమూర్తి ఏలూరు జిల్లా దళిత సేన ఇంచార్జ్ బుల్లా రవికుమార్ దళిత సేన ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు పెదపాటి ఏసురత్నం దళిత సేన ప్రధాన కార్యదర్శి పింగుల ఈదియ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి పుంద్రాజు వరపు కృష్ణ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల ఝాన్సీ రాణి తాడేపల్లిగూడెం నియోజకవర్గం అధ్యక్షులు దూలపల్లి సత్తయ్య నాయకులు పాల్గొన్నారు.

## ఏలూరులో రోడ్డెక్కిన ప్రజలు

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో, చిరంజీవి బస్టాండ్ సమీపంలో స్థానికులు తీవ్ర నిరసన కార్యక్రమం చేపట్టారు.తమ నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణం (బ్రాందీ షాప్) ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నారు.స్థానిక మహిళలు, యువకులు,వృద్ధులు కలసి "మా కాలనీలో మద్యం షాప్ వద్దు" అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగి స్తున్నారు. ఈ మద్యం దుకాణం వల్ల యువత చెడిపోతుందని, కుటుంబాల్లో సమస్యలు పెరుగు తాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు స్పష్టం చేస్తూ, "బ్రాందీ షాప్‌ను పూర్తిగా తొలగించే వరకు మా నిరసన ఆపము" అని హెచ్చరించారు.స్థానికులు రోడ్డు మీద కూర్చొని శాంతియుతంగా ధర్నా చేస్తుండగా, పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు కూడా అక్కడకు చేరుకున్నారు.అధికారులు ఈ సమస్యపై త్వరగా స్పందించి, ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని నిరసనకారులు కోరుతున్నారు.ప్రస్తుతం ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



ప్రజా సేవలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది.ఈ మెడికల్ క్యాంపులో స్థానిక ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా పట్టణ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ ఆరోగ్య సమస్యలకు పరిష్కారం పొందారు.ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల కట్టుబాటు స్పష్టంగా కనిపించిందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

## మదన గోపాల స్వామి ఉత్సవాలకు ఏర్పాట్లు



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మండల కేంద్ర మైన తాళ్లపూడి లో వేంచేసివున్న శ్రీ రుక్మిణి సత్య భామ సహిత మదన గోపాల స్వామి ఆలయ 140 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ పేర్కొంది. ఈ నెల 27, 28, మార్చి.1 తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు. 27 న కల్యాణం, 28 హరికథ, 1 న భారీ అన్నదానం నిర్వహిస్తారని, ప్రముఖుల ప్రవచనాలు వుంటాయని భక్తులు పెద్ద ఎత్తున వీటిని వినియోగించు కోవాలని కోరారు. ఈ మేరకు కరపత్రాలు పంపిణీ, నిధులు సేకరణ చేపట్టారు.

## ప్రధానమంత్రి ముఫ్తీ బిజిలీ యోజన పథకం
## సంబంధిత అధికారులు, బ్యాంకర్స్ సమన్వయంతో పనిచేసి ప్రగతిని సాధించాలి

- వివిధ బ్యాంకుల్లో పెండింగులో ఉన్న 600 ఋణ ధరఖాస్తులు రెండురోజుల్లో క్లియర్ చెయ్యాలి.
- పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపథకం క్రింద జిల్లాలో 37 వేల ధరఖాస్తులు రాగా 7,320 రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేశాం.
- పియం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సమావేశం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై ప్రగతిని మండలాలు వారీగా సమీక్షించారు. పియం సూర్యఘర్ యోజన పథకం అమలుపై విద్యుత్తు శాఖ అధికారులు, వివిధ బ్యాంకర్ల అధికారులు, వెండర్లు ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం ద్వారా ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకోవడానికి భారీ సబ్సిడీ లభిస్తుందన్నారు. దీని ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా అదనపు విద్యుత్‌ను విక్రయించి ఆదాయం పొందవచ్చునని అన్నారు. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలు వారీగా విస్తృతమైన సూర్య ఘర్ సదస్సులు అన్ని గ్రామాలలో డిపార్ట్‌మెంటల్ సిబ్బంది నిర్వహించి ఇంటింటి అవగాహన ప్రచారాలు కారణంగా 37 వేల ధరఖాస్తులు నమోదు కాగా 23,905 కిలో వాట్స్ సామర్థ్యం గల 7,320 గృహాలకు గ్రూప్ రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేశామన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ధరకు సంబంధించి వినియోగ దారులు ఎంప్యానెల్డ్ విక్రేతలతో చర్చలు జరిపి జాప్యం లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా బ్యాంకు రుణాలు వివిధ ఆర్థిక సంస్థలతో వివిధ దశల్లో ప్రాసెసింగ్‌లో ఉన్నవాటికి విధానపరమైన జాప్యాలను తొలగించాలన్నారు. జిల్లాలో చింతలపూడి నియోజక వర్గంలో 5,061, దెందులూరు లో 6,262, ఏలూరులో 8,593, గోపాలపురం నియోజకవర్గం ద్వారకా తిరుమలో 1,391, పోలవరంలో 3,946, ఉంగుటూరులో 6,724, నూజివీడు నియోజకవర్గంలో 1,995, కైకలూరు నియోజక వర్గంలో 2,631 ధరఖాస్తులు రావడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 41,615 వ్యవసాయ సంబంధిత ధరఖాస్తులు రాగా వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. మార్చి మాసంలో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లను అమర్చటం జరుగుతుందని వెల్లడించారు. పీఎం సూర్య ఘర్ సోలార్ రూఫ్ టాప్ ఫ్రీ పవర్ పథకం ద్వారా ఒక్కో కిలోవాట్ పవర్‌కు రూ 30 వేల వరకు సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని, 2 కిలోవాట్ పవర్ కెపాసిటీ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుంటే రూ 60 వేలు, 3 కిలో వాట్ ప్యానళ్లు అయితే రూ 78 వేలు రాయితీ అందిస్తోందని తెలిపారు. 3 కిలోవాట్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే రూ 1.45 లక్షల ఖర్చు అవుతుందని అందులో కేంద్ర ప్రభుత్వం రూ 78 వేలు రాయితీ అందించగా మిగిలిన మొత్తాన్ని బ్యాంకులు నుంచి రుణాలు రూపంలో పొందవచ్చునని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటే, ఇంటింటా సౌర విద్యుత్ తో పాటు, అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను విక్రయించడంతో పాటు లాభాలు ఆర్జించవచ్చునని తెలిపారు. తద్వారా నెలానెలా వచ్చే విద్యుత్ బిల్లులు నుంచి ఉపశమనం పొందవచ్చునని తెలిపారు.ఈ సమావేశంలో విద్యుత్తు శాఖ యస్ఇ పి.సాల్మన్ రాజు, డిప్యూటీ ఇఇ కమర్షియల్ ఏ.రమాదేవి, జిల్లా నెడ్ క్యాఫ్ అభివృద్ధి అధికారి యు. హరీష్, డిఇఇలు ఫీర్ అహ్మద్ ఖాన్, అంబేద్కర్, టెక్నికల్ కె.శ్రీనివాస రావు, ఏడిఇలు, వివిధ బ్రాంచీలు బ్యాంకు అధికారులు, వివిధ కంపెనీలు వెండర్ను ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్‌ని పటిష్ట పరచాలి

### అధ్యక్షులు రెవరెండ్ బి.సాల్మన్ రాజు

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**



యూనియన్ కార్యకలాపాలను గ్రామాలలో విస్తరింప చేయడానికి కమిటీలు ఏర్పాటు చేసినట్లు సాల్మన్ రాజు చెప్పారు. కమిటీని విస్తృతపరచడానికి మండల వ్యాప్తంగా నాలుగు కమిటీలు ఏర్పాటు చేశామని ప్రతి కమిటీ లో నలుగురు చొప్పున ఏర్పాటు చేశామని చెప్పారు. మండల వ్యాప్తంగా ఉన్న 12 పంచాయతీలలో పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విస్తరింప చేస్తామని అని చెప్పారు. నందమూరి నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాస్టర్లు పాల్గొన్నారు. కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసి సభ్యులకు తెలియబరుస్తున్నట్లు చెప్పారు. ప్రతి కార్యవర్గం నుండి ఎవరైనా ఒకరు తప్పుకున్న యధావిధిగా కార్యక్రమాలు నిర్వహింప చేయాలని తీర్మానం చేసినట్లు చెప్పారు. ఈ తీర్మానాలను ప్రతి ఒక్కరు ఆమోదింప చేశారు. కార్యక్రమంలో పూచికపాడు గౌరవ అధ్యక్షులు రెవరెండ్ కే ఐజాక్ శాస్త్రి, కార్యదర్శి సీ ఎల్ కుమార్, ట్రెజరర్ ఎల్ జాన్ మోషేస్, మంత్రి జాన్ మోషేస్, రెవరెండ్ ఎం ఇజ్రాయిల్, రెవరెండ్ పి పౌలు, స్థానిక సంఘ కాపరస్తురాలు తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం ఎన్నికల హడావుడి మొదలు అవ్వనుంది. తాళ్లపూడి మండలం అసెంబ్లీ ఎన్నికల జాబితా ప్రకారం గ్రామాల వారి వార్డు, డివిజన్లుగా విభజించే ప్రక్రియ మొదలు పెట్టినట్లు ఎంపీడీఓ వేణు గోపాలరెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఎంపీడీఓ మాట్లాడుతూ తాళ్లపూడి మండల జనాభా 42వేల వరకు వుంటుందని మార్చ్ 9 లోపు డివిజన్లు గా ఏర్పాటు చేసి, ఉన్నతాది కారులకు పంపుతామమని తెలిపారు. మార్చ్ 9 తరువాత ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ చేస్తామని వెల్లడించారు. ఓటర్ లిస్ట్ లో తప్పులు ఒప్పులు మార్చుకోవచ్చని తెలిపారు. ఈ లోపు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ కొన సాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న అద్వర్యం లో పలు గ్రామల కార్య దర్శులు ఓటర్లిస్ట్ విభజించే ప్రక్రియ చేపట్టారు.

## తోట రామకృష్ణను అభినందించిన వైసీపీ నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ నియమితులైన సందర్భంగా మర్యాద పూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసేందుకు పలువురు నాయకులు, వైకాపా వర్గాలు పెద్దెవం గ్రామానికి వచ్చి తోట ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ నేపధ్యం లో తూర్పు గోదావరి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గండ్రోతు సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జట్టా ఏడుకొండలు, కొవ్వూరు మండల అధ్యక్షులు వేంపాటి సురేష్, తూర్పుగోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, మద్దిపాటి సురేష్ , చాగల్లు వైఎస్ఆర్సిపి నాయకులు ముద్రగడ భగవాన్ కొవ్వూరు మండలం మహిళా అధ్యక్షురాలు తులసి, తాళ్లపూడి మండలం మహిళా నాయకురాలు మమతా, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, కొవ్వూరు మాజీ ఏఎంసి డైరెక్టర్ సుంకర రంగబాబు, ఉమ్మడి పచ్చిమ గోదావరి జిల్లా కాపు సంఘం వైస్ ప్రెసిడెంట్ వనిమిరెడ్డి శ్రీను, నాయకులు నల్లాకుల వేణు గోపాలకృష్ణ, కోడి గంగారావు, మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ చముకూరి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి వారి కుమారులు మాజీ సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, కొండబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియచేశారు.

## జిల్లాలో పీ-4 కార్యక్రమం ద్వారా 60 శాతం బంగారు కుటుంబాలను వెరిఫికేషన్ పూర్తి

### వివిధ అంశాలు ప్రగతిని, రాష్ట్ర ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి పీయుష్ కుమార్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ పియూస్ కుమార్ జిల్లా కలెక్టర్లు జిల్లా ఆర్థిక గణాంక అధికారులు సంక్షేమ శాఖలు, విజన్ యాక్షన్ ప్లాన్ అధికారులు, యంగ్ ప్రొఫెషనలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రభుత్వ దాతలు ప్రజల భాగస్వామ్యం పీ-4, పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్, పిజిఆర్ఎస్ అర్జీలు పరిష్కారాలు, అభివృద్ధి ప్రాజెక్టులపై జిల్లాలు వారీగా పురోగతిపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేటు నుంచి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు పీ-4 కార్యక్రమం ద్వారా 60 శాతం బంగారు కుటుంబాలను వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. రెండు, మూడు రోజుల్లో పీ-4 బంగారు కుటుంబాలు వెరిఫికేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చెయ్యడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో పీ-4 కార్యక్రమంపై జిల్లా స్థాయి అవగాహనతో కూడిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో విజన్ యూనిట్స్ కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు మండలాలు వారీగా నమోదు చెయ్యడం జరుగుతుందని, వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు మానిటరింగు చెయ్యడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అమలు జరుగుతున్న ప్రగతిని శాఖలు వారి వివరించటం జరిగింది. కెపెర్ఫార్మన్స్ ( కెపిఐ) ఇండికేటర్లపై శాఖలు వారీగా శిక్షణ తరగతులు నిర్వహించడం వలన నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 71,910 బంగారు కుటుంబాలు గుర్తించగా, 5,554 మార్గదర్శులు 43,814 దత్తత తీసుకున్నారని తెలిపారు. మిగతా 28,096 కుటుంబాలకు దత్తత తీసుకునే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, ఇన్చార్జి సిపివో బి.శ్రీదేవి, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, డిఆర్డీఏ పిడి టి.వి.విజయలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె. షాజా నాయక్, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న పోస్టు, డాక్టర్స్ పోస్టు వెంటనే భర్తీ చేయాలి

### ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**




ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు తక్షణం భర్తీ చేయాలని ఆదివాసీ ఎంప్లాయిస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ రాజమండ్రి జోన్ 2 వారికి బుధవారం వినతి పత్రాన్ని అందించడం జరిగింది.15 సంవత్సరం నుండి ఏజెన్సీ ఏరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో ఖాళీ గా ఉన్న ఆడ, మగ, సూపర్వైజర్ ఎం.పి.ఎహ్.ఇ.ఓ పదోన్నత పోస్ట్ లను భర్తీ చేయాలని రీజినల్ డైరెక్టర్ సూపరింటెండెంట్ కి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించడం జరిగింది, సూపర్వైజర్ మరియు ఎం.పి.ఎహ్.ఇ.ఓ పదోన్నత పోస్టుల భర్తీ చేయడం వలన ఉద్యోగుల మధ్యన సమన్వయం మంచిగా ఉంటుంది. అలాగే ఏజెన్సీ ప్రాంత ఉద్యోగలను ఏజెన్సీ ప్రాంత ఉద్యోగుల తోనే భర్తీ చెయ్యాలని కోరడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీ గా ఉన్న డాక్టర్స్, హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, నైట్ వాచ్ మెన్, స్టాఫ్ నర్స్ పోస్టు వెంటనే భర్తీ చేయాలని లేని యెడల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలంటే చాలా ఇబ్బందికరంగా పీ హెచ్.సి లో డ్యూటీలు చేయాలంటే ఇబ్బంది పడవలసి వస్తుందాని కాబట్టి ప్రభుత్వం అధికారులు, వైద్యా ఆరోగ్య శాఖలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాని ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కోరారు. అలా జరగని పరిస్తితిలో ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులు యూనిటీ గా ఉండాల్సిన అవసరం ఉందని అలా ఉండకుండా వేరే యూనియన్ ల మాయలో పడి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని హెచ్చరించారు.ఏజెన్సీ ప్రాంత మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు ఉద్యోగులకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటున్నారని అసోసియేషన్ వారికి సమస్యలు చెప్పి పరిష్కరించడానికి ఉద్యోగులు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం వేంకటేశ్వర రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు సున్నం శ్రీ రాములు దొర, పోలవరం జిల్లా మహిళా నాయకులు జి చంద్రమ్మ, ఆత్రం రోజారామనీ ,ఏలూరు జిల్లా మహిళా నాయకులు కోటం. సువర్ణ, టి వెంకటలక్ష్మి, యం వి మహాలక్ష్మి, బి సుజాత, జి.గంగాదేవి, కె. వెంకటలక్ష్మి, పి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## దాతల సహకారమే సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి

**-ఆదిపూడి విజయ్ వర్ధన్**

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

సమాజంలోని అట్టడుగు వర్గాలు, నిస్సహాయులకు సేవలు అందించేందుకు దాతల సహకారం ఎంతో అవసరమని అమెరికాకు చెందిన విశ్రాంత ఇంజనీర్ ఆదిపూడి విజయ్ వర్ధన్ అన్నారు. మండలంలోని తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో నూజివీడుకు చెందిన ప్రముఖ సంఘసేవకులు డా. అడుసుమిల్లి ప్రతాప్ కుమార్ ఆర్థిక సహకారంతో పల్నాడు జిల్లాకు చెందిన యాసారపు శాంతికి కృత్రిమ కాలును అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హీల్ పారడైజ్ విద్యార్థులకు స్వచ్ఛందంగా ఇంగ్లీష్, లెక్కలు బోధించడం తనకు సంతృప్తినిస్తోందన్నారు. కార్యక్రమంలో హీల్ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్ మరియు కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు రజని పర్యటన

- కొత్తపేట మండలంలో పాఠశాలల సందర్శన
- విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు, భద్రతపై అవగాహన.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

పుణ్యమంతుల రజని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు, మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ సోమవారం కొత్తపేట మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించి పలు సూచనలు చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట మండల గవర్నమెంట్ బాలుర, బాలికల హైస్కూల్‌లతో పాటు అంబాజీపేట మండలం తొండవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు. విద్యార్థుల చదువు, పాఠశాల వాతావరణం, ముఖ్యంగా బాలికల భద్రతపై తీసుకుంటున్న చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో గానీ, బయట గానీ జరిగే ప్రతి విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు వెంటనే తెలియజేయాలని తెలిపారు. చిన్నారులు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు పెరుగుతుండటం ఆందోళనకరమని, ఇటువంటి ఘటనలను నివారించేందుకు చట్టాలతో పాటు సామాజిక అవగాహన కూడా అవసరమని వివరించారు.

విద్యార్థినీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని గుడ్ టచ్ - బాడ్ టచ్ అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పదో తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట బాలుర, బాలికల పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కోరుకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- పి డి ఎస్ యు డిమాండ్
- ఈనెల 27న చలో విజయవాడ జయప్రదం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

పెండింగ్‌లో ఉన్న పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెరిగే ధరలకు అను గుణంగా పెంచాలని పేద విద్యార్థి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో ఈనెల 27న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు డిమాండ్ చేశారు, బుధవారం స్థానిక ఎస్సీ కళాశాల హాస్టల్ లో చలో విజయవాడ సంబంధించి గోడపత్రిక ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తికావచ్చిందని ఈ కాలంలో పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు సుమారు 6400 కోట్లు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన కళాశాల యాజ మాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, మరోవైపు ఏ విద్యార్థిని కూడా యాజమాన్యాలు వేధించకుండా సర్టిఫికెట్లు హాల్ టికెట్లు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా ఆచరణలో అమలు కావడం లేదని ఎందుకంటే ప్రతి కళాశాలకు కోట్ల రూపాయలలో ఫీజులు పెండింగ్ ఉండటం వలన యాజమాన్యాలు కళాశాల నిర్వహణకు అధ్యాపకుల జీతభత్యాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే విధంగా జీవో నెంబర్ 77 తీసుకొచ్చిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో 77ను రద్దు చేస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని అది నేటికీ అమలు చేయలేదని తెలిపారు, సంక్షేమ హాస్టల్లో చదువు కునే పేద విద్యార్థుల మెస్ చార్జీలు పెరిగే ధరలకు అనుగుణంగా పెంచకపోవడం వలన నాణ్యతలేని ఆహారం తింటున్నారని కావున మెస్ చార్జీలు తక్షణం పెంచాలని జీవో నెంబర్ 77 రద్దు చేయాలని పెండింగ్ ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న పి డి ఎస్ యు ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ధర్నాను విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పి స్వరూప్. వి సంతోష్ ఏ సతీష్ కుమార్ .పి స్వరాజ్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.




# పోచవరం గ్రామాన్ని పోలవరం ముంపు పరిధిలోకి చేర్చాలి

**ఐటీడీఏ వద్ద గ్రామస్తుల ధర్నా**

ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు

కూనవరం మండలం పోచవరం గ్రామాన్ని పోలవరం ప్రాజెక్ట్ ముంపు పరిధిలో చేర్చి ఆర్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పోచవరం గ్రామస్తులు చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదల సమయంలో తమ గ్రామం చుట్టూ నీరు ముట్టడి చేసి, బయటకు వెళ్లేందుకు కనీస రోడ్డు సౌకర్యం కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో కూడా సేవలు అందక గతంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగిందని చెప్పారు. వరదల సమయంలో తినడానికి సరిపడా ఆహారం లేక ఉపవాసం ఉండాల్సిన పరిస్థితులు ఎన్నోసార్లు ఎదురయ్యాయని, చిన్నపిల్లలు మరియు వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పశువులను కాపాడుకోవడంలో కూడా తీవ్ర కష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు.ధర్నా సందర్భంగా ఐటీడీఏ పి.ఓ. స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తుల సమస్యలను విన్నారు. రాబోయే వరదల సమయంలో పోచవరం కాలనీపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తుగా నిత్యావసర సరుకులు, వైద్య పరికరాలు, నాటు పడవలు, విద్యుత్ లేకపోయినా ఇబ్బంది లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆర్ ఆర్ 41.14 లెవెల్‌లో 30 గ్రామాల ప్యాకేజీ పూర్తయిన వెంటనే పోచవరం కాలనీ పేరును ప్రాధాన్యంగా ప్యాకేజీ శాంక్షన్ జాబితాలో చేర్చేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు తమ ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొక్కెరపాటి రవీంద్ర తో పాటు పోచవరం గ్రామస్తులు సూదిపాక శ్రీనివాస్ రావు, సూదిపాక వెంకటమ్మ, కొయ్యల బుబమ్మ, చంద్రుగొండ వరలక్ష్మి, పిడియాల జయ, దాది పద్మ, జమీలి బాలరాజు, బూరుగు సుశీల, చంద్రుగొండ కుమారి, కొయ్యల వరలక్ష్మి, ఎస్.కె. మునీరా, కొయ్యల రమణ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ క్రీడల్లో ఎంపికైన విద్యార్థినులకు సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు

మన్య సిమలో ఆదివాసి ఆణిముత్యాలు ముగ్గురు విద్యార్థినులు జాతీయ స్థాయి క్రీడల్లో ఎంపికైనారు. ముగ్గురు విద్యార్థులను తెలుగు దేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ బుధవారం ఆయన ప్రాంగణంలో గౌరవ సన్మానం చేసి ఒక్కో విద్యార్థినికి 5వేల రూపాయలు చొప్పున ముగ్గురకు 15 వేల రూపాయలను అందజేశారు. చింతూరు డివిజన్లోని జాతీయ స్థాయి క్రీడల్లో ఎంపికైన గోల్డ్ మెడల్ లను సాధించిన గిరిజన ఆదివాసి తెగకు చెందిన ముగ్గురు ఆణిముత్యాలను ఆయన అభినందించారు.విఆర్ పురం మండలం సోమల గూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో వీరు విద్యనభ్యసిస్తున్నారు. ప్రస్తుతం వీరు ముగ్గురు ఈనెల 27, 28 తేదీల్లో తమిళనాడు రాష్ట్రం సేలంలో జరిగే జాతీయ స్థాయి రిజిలీ యన్ క్రీడలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనారు.వీరిలో చింతూరు మండలం కు చెందిన అల్లిగూడెం, 9వ తరగతి విద్యార్థిని మడకం సురేఖ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి జనవరి 2026న జాతీయ క్రీడలు ఢిల్లీలో ఎస్ టి ఎఫ్ నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్నది. దీంతో ఖేల్ ఇండియాలో ఆడేందుకు అవకాశం దక్కింది మరో విద్యార్థిని బంధం సరిత చింతూరు మండలం కల్లేరు గ్రామపంచాయతీ పరిధిలోని కుయగూరు గ్రామానికి చెందిన విద్యార్థిని కూడా ఇదే తరహాలో క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఎన్నికయింది. మరో విద్యార్థిని విఆర్ పురం మండలం పెదమట్టపల్లి గ్రామానికి చెందిన బీరబోయిన శ్రావణి ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలు అనేక రంగాల్లో నేడు రాణిస్తున్నారని జాతీయస్థాయిలో క్రీడల్లో ఎంపికైన మన మన్యం ఆదివాసి బిడ్డల ప్రతిభకు తాను ఎంతగానో సంతోషిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు ఇలాగే వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని లోకం విద్యార్థిని విద్యార్థులు ముందుకు సాగాలని దేశాభివృద్ధి నే కాకుండా దేశ గౌరవాన్ని కూడా కాపాడే బాధ్యత నేడు యువత పైనే ఆధారపడి ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం మండల తెలుగుదేశం అధ్యక్షులు బొర్రా నరేష్ సోమల గూడెం హాస్టల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# స్ఫూర్తిదాయకంగా డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి మెమోరియల్ హాల్ లో బుధవారం విద్యావేత్త డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి 31 వ వర్ధంతి కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లయన్ జివి రావు డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ రుద్రయ్య చౌదరి విద్యా రంగంలో గొప్ప ధ్రువతార అని అభివర్ణించారు. ప్రజా వైద్యుడు డాక్టర్ చెలికాని స్టాలిన్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రుద్రయ్య చౌదరి చిత్రపటానికి పలువురు పట్టణ ప్రముఖులు ఆయన శిష్యగణం పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ.... రుద్రయ్య చౌదరి గొప్ప దార్శనికుడని కొనియాడారు. రుద్రయ్య చౌదరితో తనకు గల అనుబంధాన్ని ఈ సందర్భంగా డాక్టర్ స్టాలిన్ గుర్తుతెచ్చుకున్నారు. రుద్రయ్య చౌదరి విద్యా రంగానికి అమూల్యమైన సేవలు చేశారని ఆయన పేర్కొన్నారు.అనంతరం ముఖ్య అతిథి కొప్పర్తి వెంకటరమణమూర్తి వర్తమాన సమాజంలో చరిత్ర అధ్యయనం – ప్రాముఖ్యం అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వెంకటరమణమూర్తిని ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి ఎండోమెంట్ ట్రస్ట్ ద్వారా మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసారు. అనంతరం గణిత రంగంలో విశిష్టమైన సేవలు చేసిన పట్టణానికి చెందిన డాక్టర్ కె వి వి సత్యనారాయణకు మోడరన్ ఫౌండేషన్ తరపున మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు ఆధ్వర్యంలో "గణిత మహర్షి" పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ సత్యనారాయణ స్పందిస్తూ... గొప్ప విద్యావేత్త రుద్రయ్య చౌదరి వర్ధంతి రోజున ప్రతిష్టాత్మక మోడరన్ ఫౌండేషన్ గణిత మహర్షి పురస్కారం పొందటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రుద్రయ్య చౌదరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ.... రుద్రయ్య చౌదరి తనకు గురు సమానులని పేర్కొన్నారు. నేటికీ ఆయన ఆదర్శాలే తనకు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ వందన సమర్పణలో భాగంగా మాట్లాడుతూ... ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలలో ప్రముఖ విద్యావేత్తగా రుద్రయ్య చౌదరి విశేషమైన ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. ఆ మహనీయుని వర్ధంతి కార్యక్రమాన్ని మోడరన్ విద్యాసంస్థలు వేదికగా నిర్వహించడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, హైస్కూల్ హెచ్. ఎం. చిట్టిబాబు, ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, డిగ్రీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ మరిడమ్మ లారీ ఓనర్స్, వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

**-అధ్యక్షుడుగా వాకాడ కనకరాజు, కార్యదర్శిగా గొర్ల శివ**



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలో స్థానిక ది లారీ మోటార్ వర్కర్స్ యూనియన్ కళ్యాణ మండపంలో శ్రీశ్రీశ్రీ లారీ ఓనర్స్ మరియు వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక లాంఛనంగా జరిగింది. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులుగా జ్యోతుల రమణ, అధ్యక్షులుగా వాకాడ కనకరాజు, ఉపాధ్యక్షులుగా కేసనకుర్తి వీరబాబు , కార్యదర్శిగా గొర్ల శివ , సహాయ కార్యదర్శిగా కరిమెరకల కృష్ణ కోశాధికారిగా పోరాబత్తుల సత్తిబాబు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన వాకాడ కనకరాజు మాట్లాడుతూ, కార్యవర్గ ఎన్నిక ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగినందుకు చాలా సంతోషంగా ఉందని ఇదే ఐక్యతతో మనం ఎల్లప్పుడూ కలిగి ఉండాలని యూనియన్ సభ్యులను కోరారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వాకాడ కనకరాజు నూతన కమిటీని, యూనియన్‌కి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మరిడమ్మ లారీ ఓనర్స్ మరియు వర్కర్స్ యూనియన్ సభ్యులంతా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీద జీలుగుమిల్లి శ్రీ జగదాంబ అమ్మవారి 69వ వార్షికోత్సవాలు ఘన ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి దేవస్థానం లో 69వ వార్షికోత్సవ మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు సంప్రదాయ పూర్ణకుంభ స్వాగతం పలికారు. గరగ నృత్యాలతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం జిల్లా జనసేన అధికార ప్రతినిధి గడ్డం మణుగుల రవికుమార్ సాంప్రదాయంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహింప చేశారు. గుడి పునర్నిర్మాణం పైన ఆలయ కమిటీతో సంప్రదింపులు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షం కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జీలుగుమిల్లి జగదాంబ అమ్మవారి ఆలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ ఆరు రోజుల పాటు జరిగే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, ఆలయ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి కృష్ణయ్య, చిర్రి శ్రీనివాస్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కక్కిరాల రవికుమార్, కొండపల్లి దుర్గాప్రసాద్, కొండపల్లి వీర్రాజు, ఎన్.సత్యం, గద్దె సుబ్రమణ్యం, చిర్రి నాగరాజు, రాపాక రాజేష్, సాదు చెన్నారావు, కక్కిరాల అప్పారావు, మాతంశెట్టి కిషోర్, కక్కిరాల రాము, కోరుకొండ సూరిబాబు, నారద నరేంద్ర, ఉలవల శివ, కోల మధు, సిహెచ్ శేఖర్, పి.జయబాబు, గంధం పద్మారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, బొలగాని అఖిల్, ఉండవల్లి కిరణ్ కుమార్, కక్కిరాల మురళి, ఉలవల వెంకటేశ్వరరావు, పాలోజి దుర్గప్రసాద్, మైలవరపు రాము, పెట్టూరి రాంబాబు, సిహెచ్ అశోక్ కుమార్, కుంజా ప్రేమ్ కుమార్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవాలు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కొన్ని రోజుల పాటు కొనసాగనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

### మెనూ ప్రకారం వసతి గృహంలో
## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి.

**-ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు.**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, శనివార పేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సంద ర్శించారు. పరిసరాలను పరిశీలించి, విద్యార్థుల తో అందుకున్న సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా రత్నప్రసాదు మాట్లాడుతూ ప్రతినెల గ్రహాన్ని సందర్శించి గృహంలోని బాలురకు అందిస్తున్న వసతులుపై విచారణ నిర్వహించి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమ రావతి వారికి నివేదిక పంపించే కార్యక్రమంలో భాగంగా ఈరోజు వసతి గృహాన్ని సందర్శిం చడం జరిగిందని అన్నారు. అలాగే అబ్జర్వేషన్ లోని బాలురకు న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలుపైన అవగాహన కలిగించడం జరిగిందని తెలియజేశారు. ఈ వసతి గృహంలో కొన్ని రకాలు కూరగాయలను, ఆకుకూరలను పండించి విద్యార్థులకు అందిస్తు న్నారని, ఇది సూపరింటెండెంటును, సిబ్బందిని అభినందించటం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రకృతి సేద్యం ద్వారా పండించిన కూరగాయలు పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తుం దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు కోనే సునీత, పుచ్చల వెంకటేశ్వరరావు, వసతి గృహ సూపరింటెండెంటు శ్రీవల్లి, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ తీరుపై వీఆర్వోల నిరసన.

**-వేధింపులు ఆపాలని డిమాండ్.**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరుజిల్లా బుట్టాయిగూడెం మండల తహశీల్దార్ వైఖరిపై స్థానిక వీఆర్వోలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. తహశీల్దార్ తమను విధుల్లో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు న్నారని, మానసిక వేధింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.గతంలోనే ఈ వేధింపుల విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని వీఆర్వోలు గుర్తుచేశారు. ఆయన ప్రవర్తనలో మార్పు వస్తుందని ఇన్నాళ్లూ ఓపిక పట్టినప్పటికీ, రోజురోజుకూ వేధింపులు మరింత ఎక్కువయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, తహశీల్దార్ తీరుపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పిఆర్సి కమిషన్ ను నియమించి ... 30% మధ్యంతర భృతి ప్రకటించండి: ఎస్ టి యు

. ఉద్యోగి సంక్షేమం విస్మరించారు

. హామీలు ఇచ్చారు .. అమలు మరిచారు

. ధర్నాతో దగ్గరిల్లిన ధర్నా చౌక్




ప్రజాభూమి,ఎన్ పి కుంట

12వ పిఆర్సి కమిషన్ నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కు ఇచ్చిన మేనిఫెస్టో హామీల అమలు కోసం చలో విజయవాడ, మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగిందని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంజులు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు అంటూ వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని హామీలు ప్రకటించి అందలమెక్కిన తర్వాత విస్మరించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12వ పిఆర్సీ కమిషన్ నియమించి మెరుగైన పిఆర్సి ఇస్తామని, 30% మధ్యంతర భృతి ప్రకటిస్తామని, ఆర్థిక బకాయిలను విడతల వారీగా ఉద్యోగులకు చెల్లిస్తామని, సిపిఎస్ జిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని, కేంద్ర ప్రభుత్వం మెమో 57 ను రాష్ట్రంలో అమలు చేస్తామని, , కాలానుగుణంగా కరువు బత్యం ప్రకటిస్తామని హామీ ఇచ్చి నేడు అమలువైపు అడుగులు వేయకుండా మౌనం వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని విజయవాడ ధర్నా చౌక్ నందు వేలాది మంది ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. హామీల అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఐక్య ఉద్యమంగా మలిచి ఉధృతం చేస్తామని తెలిపారు. కస్తూరిబా బాలికల పాఠశాలలో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందికి ఎం టి ఎస్ అమలు చేస్తామని హామీలకే పరిమితమయ్యారని ఆచరణలో చూపాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు రాష్ట్ర కౌన్సిలర్ రామ్మోహన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి జయకృష్ణ,, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్విఎన్ ప్రసాద్,జిల్లా మైనార్టీ కన్వీనర్ ఖలీల్ అహ్మద్, జిల్లా నాయకులు ముద్దు కృష్ణ,రాము మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 1 నుండి కైవారం తాతయ్య జయంతి వేడుకలు

-కరపత్రాలు, గోడపత్రికల విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాలు లో శ్రీ క్షేత్రం కైవారం తాతయ్య జయంతి వేడుకలను మార్చి 1వ తేదీ నుండి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఇందుకు సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. మూడు రోజులు కార్యక్రమంలో భాగంగా మార్చి 1వ తేదీన జయంతి ఉత్సవాలను ప్రారంభించి 4వ తేదీ ముగించనున్నట్లు తెలిపారు. కైవారం తాతయ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో దాదాపు 25 వేల మంది సభ్యత్వం ఉన్న అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం చేయించాలని ఉద్దేశంతో వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గురువులు సద్గురు శ్రీయోగి నారాయణ సేవా సమితి అధ్యక్షులు రవిశంకర్, ప్రతినిధులు మహేష్ కుమార్,నిమ్మకాయల రాము, రాజప్ప, సంజీవరెడ్డి, రామాంజనేయులు, బాబన్న అశ్వర్థప్ప, వెంకట్రాముడు, నాగేంద్రప్ప, మణి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నేతను కలిసిన 22వ వార్డు నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డిని బుధవారం పట్టణంలోని 22వ వార్డు నింకంపల్లి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేణురెడ్డి వార్డులో పార్టీ పరిస్థితి, నాయకుల సమన్వయం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితరు అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం అందరూ ఐకమత్యంగా పనిచేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే అందరి ముందు ఉన్న లక్ష్యమని, అందుకోసం అందరూ సంయుక్తంగా పనిచేయాలన్నారు. ఇందులో భాగంగా వార్డు నాయకులు వేణు రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ మన్సూర్ ఖాన్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా, నాయకులు హుమయూన్ భాష, సమీర్, పీరు సాబ్, ఇందాద్ ఖాన్, ఫక్రుద్దీన్, సమీర్, మజీర్, ఫారుక్, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.



## రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రికి పరిటాల సునీత విజ్ఞప్తులు

- శ్రీ సత్యసాయి జిల్లా నేతల సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పేరూరు ప్రాజెక్ట్, బంగారు గనులతో పాటు పలు ప్రాజెక్టులపై వినతి
- పలువురు మంత్రులకు కూడా ఎమ్మెల్యే సునీత వినతులు
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, మంత్రులు



ప్రజా భూమి, ధర్మవరం

రాప్తాడు నియోజకవర్గంలోని కీలకమైన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు పలువురు మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత వినతి పత్రాలు అందజేశారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించిన సమీక్షా సమావేశం నిర్వహించగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ప్రత్యేకంగా కొన్ని అంశాలు తీసుకెళ్లారు. ఇందులో ప్రధానంగా జీడిపల్లి-పేరూరు పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ కోసం భూములిచ్చిన రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం, రాక్రీట్ సంస్థ చేసిన అక్రమాలు, హంద్రీనీవా ప్రాజెక్టు ఫేస్-2, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 1లక్ష 3వేల 362ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ డీపీఆర్ కు నిధులు, రేమాండ్స్ పరిశ్రమ ఏర్పాటు వేగవంతం చేయడం వంటివి ఉన్నాయి. చెన్నేకొత్తపల్లి మండలంలో 4వేల ఎకరాల బీడు భూములలో హార్టికల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు, గోరు చిక్కుడు పరిశ్రమ కోసం నిర్మించిన భవనాల్లో ఇతర పరిశ్రమలు ఏర్పాటు, రామగిరి బంగారు గనులను మళ్లీ ప్రారంభించడం వంటి వాటిపై విన్నవించారు. వీటితో పాటు నడిమివంకకు రక్షణ గోడ, ఆత్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలు, పంపనూరు, పండమేరు దేవాలయాల వద్ద పార్కులు, కనీస సౌకర్యాలకు నిధులు కేటాయించాలన్న అంశాలు ఉన్నాయి.

**మంత్రులకు కూడా పలు అంశాలపై విజ్ఞప్తులు :** బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత పలువురు మంత్రులను కలిసి నియోజకవర్గంలో సమస్యలు, అభివృద్ధిపై వినతి పత్రాలు అందజేశారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను కలిసి త్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు రూ.2.80 కోట్లు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హోం మంత్రి వంగలపూడి అనితను కలిసి రామగిరిలో ఎస్ఐ, 12 స్టాఫ్ క్వార్టర్స్ అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే మరమ్మతులు అవసరమైన 3కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణిని కలిసి నియోజకవర్గంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయి.. మరికొన్ని నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. పిల్లలు, సిబ్బంది అవసరాలు, సౌకర్యాల దృష్ట్యా వీటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. మరోవైపు పశు సంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కలిసి అనేక వెటర్నరీ డిస్పెన్సరీలు, గ్రామీణ పశువుల యూనిట్లు, పశు పశువైద్య ఆసుపత్రులు శిథిలావస్థలో ఉన్నాయని వివరించారు. వాటి వివరాలు అందజేసి.. అక్కడ కొత్త భవనాలు నిర్మించి.. తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి నసనకోట ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.50 లక్షలు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో 30 గ్రామాలలో భజన మందిరాలు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని కోరారు. ఎమ్మెల్యే సునీత వినతులపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. అన్నింటినీ పరిశీలించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు...

## అధ్యక్షా.. అంగన్వాడీ కేంద్రాలు, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

- అసెంబ్లీలో మరోసారి వాణి వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- అద్దె భవనాలు, పాత భవనాల్లో అంగన్వాడీలు ఉన్నాయన్న సునీత
- నూతన భవనాలు, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి
- అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకోవాలని కోరిన సునీత



ప్రజా భూమి, ధర్మవరం

అధ్యక్షా.. అంగన్వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యల్ని.. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని అసెంబ్లీ వేదికగా మరోసారి ఎమ్మెల్యే పరిటాల సునీత తన వాణి వినిపించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ పిల్లలకు తొలి గురువు అంగన్వాడీ కార్యకర్త అయితే.. తొలి పాఠశాల అంగన్వాడీ కేంద్రం అన్నారు. అలాంటి కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేవన్నారు. కొన్నిచోట్ల ఇంకా బాడుగ ఇళ్లలో కేంద్రాలు నడుస్తుండగా.. మరికొన్ని చోట్ల ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వంలో నాడు - నేడు అని చెప్పి కొన్ని అంగన్వాడీ కేంద్రాల పనులు మధ్యలో వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్స్ నిర్మాణాలు, త్రాగునీటి సౌకర్యం పనులు జరుగుతున్నాయన్నారు. చాలా చోట్ల అంగన్వాడీ కేంద్రాలకు కాంపౌండ్ వాల్స్ అడుగుతున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 55 నూతన అంగన్వాడీ భవనాలు మంజూరు చేయాలని.. అసంపూర్తిగా ఉన్న 32అంగన్వాడీ భవనాల పనులను పూర్తి చేయాలని కోరారు. 69 అంగన్వాడి కేంద్రాలకు కొత్త కాంపౌండ్ వాల్స్ మంజూరు చేయాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అంగన్వాడీ ఆయాలకు ప్రమోషన్లు ఇచ్చారని.. అలాగే సెల్ ఫోన్లు ఇచ్చి వారి పనితీరు మెరుగుపడేలా చేస్తున్నారన్నారు. కానీ గత కొన్ని రోజులుగా వారు తమ దృష్టికి కొన్ని సమస్యల్ని తీసుకొస్తున్నారని వివరించారు. వారికి వేతనాలు తక్కువగా ఉన్నందున ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చూడాలన్నారు. ఇంకా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే సునీత కోరారు..

## రికార్డు స్థాయిలో తపాలా ఇన్సూరెన్స్ ప్రీమియం

-రాష్ట్రంలో హిందూపురం ప్రథమ స్థానం - తపాలా ఉద్యోగుల సంబరాలు






ప్రజాభూమి, హిందూపురం టౌన్

దేశవ్యాప్త భీమా సంకల్పం 3.0 డ్రైవ్ లో హిందూపూర్ పోస్టల్ డివిజన్ రికార్డు స్థాయిలో ప్రీమియం సాధించి రాష్ట్రస్థాయిలో హిందూపురం ప్రథమ స్థానాన్ని కైవాసం చేసుకుంది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా హిందూపురం తపాలా డివిజన్ రూ.3 కోట్ల 37 లక్షల ఇన్సూరెన్స్ ప్రీమియం సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని తపాలా ఉద్యోగులు తెలిపారు. దీంతో బుధవారం తపాలా ఉద్యోగులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రధాన తపాలా కార్యాలయంలో ఉద్యోగులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇందులో భాగంగా పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూపురం పోస్టల్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన 50 రోజుల్లోనే ఇటువంటి చారిత్రాత్మక విజయానికి కారణమైన పోస్టల్ సూపరింటెండెంట్ నాగూర్ రెడ్డి భాషాని హిందూపురం తపాలా ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఈ పథకంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు తపాలా ఉద్యోగులందరూ సంయుక్తంగా పనిచేయడంతోనే ఈ విజయం సాధించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తపాలా శాఖ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. కాగా ఈ మేళాలో అత్యధిక ప్రీమియం వసూలు చేసిన తపాల ఉద్యోగులను సూపరింటెండెంట్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ లు మల్లికార్జున, శ్రీనివాసరావు, ఇన్స్ పెక్టర్లు రాజేష్, విమల్ కుమార్, అనిల్ రెడ్డి, గోవర్ధన్ నాయక్, జిలాన్ భాష, పోస్ట్ మాస్టర్ మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో వీరమరణం పొందిన హవిల్దార్ సాకే నరేష్కు ఘన నివాళులు అర్పించిన రహమత్ అలీ, టాస

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



భారత సైన్యంలో 21 గ్రెనేడియర్స్ యూనిట్‌లో విధులు నిర్వర్తిస్తూ దేశ రక్షణలో వీరమరణం పొందిన నెం.2706636ఔ హవిల్దార్ (జూఖ రాణ) నరేష్ సాకే, గార్లదిన్నె గ్రామం, అనంతపురం జిల్లా నివాసి అయిన వీర సైనికుని చివరి అంత్యక్రియలు బుధవారం ఉదయం 11.00 గంటలకు ఆయన స్వగ్రామంలో అత్యంత గౌరవప్రదంగా శోభాయమానంగా నిర్వహించబడ్డాయి. వీర సైనికుని పార్థివ దేహం ఈరోజు ఉదయం స్వగ్రామానికి చేరుకున్న అనంతరం, భారత సైన్యం రాష్ట్ర ప్రభుత్వం తరఫున గౌరవ వందనం సమర్పించబడింది. అనంతరం డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్ శాఖ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి, తరఫున పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ దుఃఖకరమైన గౌరవప్రదమైన కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ రహ్మత్ అలీ, టాసా తో పాటు ఇతర సీనియర్ సైనిక అధికారులు హాజరయ్యారు. అదేవిధంగా



ఏఎస్పీ, డీఎస్పీ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి, అనంతపురం, ఆర్డీఓ, సీఐ, ఎస్‌హెచ్‌ఓ గార్లదిన్నె తదితర జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మాజీ సైనికులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వీర సైనికునికి చివరి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన మరియు సైనిక్ వెల్ఫేర్ శాఖ తరఫున జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి ఎండి.రజాక్ ఖాన్ వీరమరణం పొందిన సైనికుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారం మృత సైనికుని కుటుంబానికి అందించవలసిన ఆర్థిక సహాయం, సంక్షేమ పథకాలు మరియు ఇతర లబ్ధులు అందేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుని త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ఆయన సేవలు దేశానికి ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## అనంతపురం నగర పరిసరాల్లో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయండి

**-అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి దగ్గుపాటి**

**-టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్న మంత్రి సవిత**



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగర పరిసర ప్రాంతాల్లో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేసి మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి నగరంలో పరిస్థితుల గురించి సభ దృష్టికి తీసుకెళ్లారు. అర్బన్ నియోజకవర్గంలో ప్రతి ఏటా జనాభా పెరుగుతోందని జిల్లాలోని అన్ని ప్రాంతాల వారు వచ్చి ఇక్కడ పిల్లల చదువుల కోసం, జీవనోపాధి, ఇతరత్రా వాటి కోసం స్థిరపడుతున్నారు. ఈ క్రమంలో మహిళలు చాలా మంది ఇళ్ల వద్ద ఖాళీగా ఉంటున్నారని వారికి పని చేయాలన్న ఆశ, అవసరం రెండూ ఉన్నాయన్నారు. మేము ఎన్నికల ప్రచార సమయంలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు చాలా మంది సంక్షేమ పథకాల కంటే ముఖ్యంగా ఉపాధి కల్పించమని అడిగారని గుర్తుచేశారు. చాలా మంది షాపింగ్ మాల్స్, జువెలర్స్ దుకాణాల్లో చాలా తక్కువ వేతనాలకు పని చేస్తున్నారన్నారు. మహిళలు, తక్కువ చదువులకే ఆపేసిన వారు నగరంలో చాలా మంది ఉన్నారని ఇలాంటి వారి కోసం టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక భారీ టెక్స్ టైల్ పార్క్ అనంతపురం నగర పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందని.. దానికి అనుబంధంగా మరికొన్ని చిన్న పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. అనుబంధ యూనిట్లు ద్వారా ఆర్థిక వనరులు పెరుగుతాయని దగ్గుపాటి వివరించారు. నైపుణ్యం ఆధారిత ఉపాధి ద్వారా ఈ ప్రాంతంలోని యువత, మహిళల సాధికారతకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి మా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ కు కూడా విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత స్పందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని అనంతపురం పరిసర ప్రాంతాల్లో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు తగిన చర్యలు చేపడుతామన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
గురువారం 26 ఫిబ్రవరి 2025

# రైతులు మంచి ఆదాయాన్ని ఇచ్చే ఉద్యానవన పంటల వైపు మళ్ళాలి....

- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలి : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- ఉపాధి హామీ పనులను, వాటర్ షెడ్ పనులను, అంగన్వాడీ కేంద్రాన్ని, ఎస్సీ హాస్టల్, సీసీ రోడ్ల పనులను, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్....

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

రైతులు మంచి ఆదాయాన్ని ఇచ్చే ఉద్యానవన పంటలవైపు మళ్ళాలని, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం లక్కిరెడ్డిపల్లి మండలం అప్ప కొండయ్య గారి పల్లి లో ఉపాధి హామీ పనులను, దీన్నేపాడు గ్రామంలోని కోమటివాని వంక వాటర్ షెడ్ ను, రామరాజు వంక వాటర్ షెడ్ వాటర్ షెడ్ ను, కోనంపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, మామిడి తోటను, దొర్రి చెరువు, లక్కిరెడ్డిపల్లి లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ను, సీసీ రోడ్ల పనులను, లక్కిరెడ్డిపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. లక్కిరెడ్డిపల్లి మండలం అప్ప కొండయ్య గారి పల్లి లో ఒక మామిడి తోటలో జరిగిన ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, మామిడి తోటకు నీరు ఎలా వస్తుంది డ్రిప్ ఇరిగేషన్ ఎందుకు వినియోగించుకోవడం లేదు ఆదాయం ఎంత వస్తుంది గతంలో ఏ పంట పండించారు వంటి పలు ప్రశ్నలను మామిడి తోట రైతును అడిగి పలు సూచనలు చేశారు.లక్కిరెడ్డిపల్లి మండలం కరువు ప్రాంతంగా ఉండడం వల్ల భూగర్భ జలాలను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నీటి యాజమాన్య సంస్థ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. సహజ వ్యవసాయ పద్ధతులను రైతులందరూ అవలంబించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన ప్రాంతాలలో నీటి కుంటల పనులను త్వరగా పూర్తి చేయాలని నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఆదేశించారు. దీన్నేపాడు గ్రామంలోని కోమటివాని వంక వాటర్ షెడ్ ను, రామరాజు వంక వాటర్ షెడ్ వాటర్ షెడ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వరి పంట కాకుండా రైతులకు ఆదాయాన్ని ఎక్కువగా ఇచ్చే ఉద్యాన పంటలను పండించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాటర్ షెడ్ లను ఎక్కడ ఏర్పాటు చేస్తారు భూమి పరిమియాబిలిటీ ఏవిధంగా తెలుసుకుంటారు వంటి పలు ప్రశ్నలను నీటి యాజమాన్య సంస్థ వారిని అడిగి తగు సూచనలు చేశారు. అనంతరం అక్కడి రైతులతో మాట్లాడుతూ వరి పంట కాకుండా ఉద్యాన పంటల వైపు మళ్ళితే మంచి ఆదాయం వస్తుందని నీటి వినియోగం తగ్గుతుందని భూగర్భ జలాలను బాగా వినియోగించుకోవచ్చని సూచించారు. అనంతరం మామిడి తోటను పరిశీలించి మామిడికాయలకు ప్రభుత్వం సబ్సిడీతో అందించే కవర్లను స్వయంగా అందించారు. మామిడి కవర్లను ఏ విధంగా వినియోగించుకోవాలి అనే విషయంపై గ్రామస్తులందరికీ అర్థమయ్యేలా తెలియ చెప్పాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. లక్కిరెడ్డిపల్లి లోని దొర్రి చెరువును పరిశీలిస్తూ.... వర్షాకాలంలో పడే ప్రతి బొట్టును చెరువులోకి చేరవేసేలా కాలువ పనులు పూర్తవాలని ఆదేశించారు. కాలువల పూడికతీత తరువాత ఎప్పటికప్పుడు అవి పూడిపోకుండా చర్యలు తీసుకోవాలని సాగునీటి శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని స్వయంగా పరిశీలించారు. పిల్లల ఎత్తు మరియు బరువును స్వయంగా పరిశీలించి రిజిస్టర్లలో నమోదు చేసిన నెంబర్లతో సరిపోల్చారు. అనంతరం ఐసిడిఎస్ శాఖ అధికారి హైమావతి కి అంగన్వాడీ కేంద్రాలపై పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది వినియోగిస్తున్న మొబైల్ యాప్ ను స్వయంగా పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆ హాస్టల్ కు ఒక స్మార్ట్ టీవీ మరియు ఆర్వో ప్లాంట్ ను అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్లో ఉన్న వసతులను స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. హాస్టల్ వద్ద ఇటీవలే నిర్మించిన సిసి రోడ్డును స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. లక్కిరెడ్డిపల్లి లోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రానికి ఓపి ఎంతమంది వస్తారు వసతులన్నీ సరిగా ఉన్నాయా లేదా అవసరమైన మేరకు సిబ్బంది ఉన్నారా లేదా వంటి పలు అంశాలను చర్చించి, మొదటి అంతస్తులో జరుగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని డిజిటల్ ఎక్స్రే ను ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అక్కడికి వచ్చిన మీడియా వారితో మాట్లాడుతూ కరువు ప్రాంతమైన లక్కిరెడ్డిపల్లి మండలంలో ప్రాజెక్టు జలధార ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా మరిన్ని నీటి వసతులు పెరుగుతాయని త్వరలో తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. రైతులందరూ ఉద్యాన పంటల వైపు మళ్లాలని సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా పురుగుమందులను పంపిణీ చేసే ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మనుషులను వినియోగించుకుంటే ఎంత సమయం పడుతుంది డ్రోన్ ను వినియోగించుకుంటే రైతులకు గిట్టుబాటు అవుతుందా లేదా వంటి పలు ప్రశ్నలను వ్యవసాయ శాఖ అధికారులనడిగి తగు సూచనలు చేశారు. రైతులకు మంచి ఆదాయం అందించే ఉద్యాన పంటలపై అవగాహన పెంచి ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లక్కిరెడ్డిపల్లి మండలానికి చెందిన పలు గ్రామస్తులు తమ గ్రామాలకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ గారికి విన్నవించుకోగా వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తాసిల్దారును మరియు ఇతర అధికారులను ఆదేశించారు.



## రూరల్ సీఐ రమణ పై మద్యం కేసు నమోదు


ప్రజాభూమి,పులివెందుల



ఏసీబీ అధికారుల దాడులలో పట్టుబడిన పులివెం దుల రూరల్ సీఐ వెంకటరమణపై మరో కేసు నమోదైనట్లు ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి బుధవారం తెలిపారు. ఏసీబీ సీఐ నాగరాజు తన సిబ్బందితో కలిసి రూరల్ సీఐ రమణ ఇంటిలో సోదాలు నిర్వహించినప్పుడు 59 మద్యం బాటిళ్లను పట్టుకుని పులివెందుల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారన్నారు. ఇందులో భాగంగా మద్యం బాటిళ్లను సీజ్ చేసి ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ చెన్నారెడ్డి తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మదన్మోహన్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీకర్ కళ్యాణ మండపం లో సిరిగిరెడ్డి సదాశివారెడ్డి, సిరిగిరెడ్డి తులశమ్మ ల కుమారుడు సిరిగిరెడ్డి. జగదీశ్వర్ రెడ్డి, నిర్మలాదేవి ల కళ్యాణోత్సవానికి బుధవారం తొండూరు మండల ఇన్చార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శశికాం త్ రెడ్డి ,తొండూరు మండల వైసీపీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వివాహ వేడుకలకు హాజరైన వారితో వారు కాసేపు ముచ్చటించారు.

## సింహాద్రిపురంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



అన్నదాతల శ్రేయస్సే లక్ష్యంగా, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకో వాలన్న దృఢ సంకల్పంతో సింహాద్రిపురంలో మార్క్ ఫెడ్,నాఫెడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ బండి రామసురా రెడ్డి ,శనగల కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట దళారుల పాలై నష్టపోకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను ప్రతి ఒక్క రైతూ వినియోగించుకోవాలని కోరారు. గతంలో రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈశనగల కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. సింహాద్రిపురం మండలంతో పాటు పరిసర గ్రామాల శనగ రైతులందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇక్కడే తమ పంటను విక్రయించి లాభ పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ,మార్కెటింగ్ శాఖల అధికారులు,కూట మి నాయకులు పుప్పాల శ్రీధర్ రెడ్డి,సింహాద్రిపురం సింగిల్ విండో అధ్యక్షుడు పీజీ గోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## జనసేన 'ఉద్యమి' సభ్యత్వ నమోదును మహా యజ్ఞంలా విజయవంతం చేయాలి

### రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, సిద్ధవటం: జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న "జనసేన ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంలా భావించి విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ పిలుపునిచ్చారు. సిద్ధవటం మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 26 నుండి మార్చి 10వరకు ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో సభ్యత్వ నమోదు కీలకమని, యువత, మహిళలు, కార్మికులు ఇందులో పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చూడాలని ఆయన సూచించారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి "ఉద్యమి"కి ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు, ఇందుకోసం పవన్ కళ్యాణ్ గారు ఇప్పటికే రెండు కోట్ల భారీ విరాళాన్ని అందజేశారని వివరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే వారిని వారి సేవల ఆధారంగా ఉద్యమి, సాధక్, ప్రదాత అనే మూడు విభాగాల్లో గుర్తించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిద్ధవటం మండల జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ ఆశయాలను వివరిస్తూ సభ్యత్వ నమోదును పకడ్బందీగా నిర్వహించాలని అతికారి క్రిష్ణ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## ఐఐటి, నీట్ ఒలంపియాడ్ విజేతలకు సిద్ధవటం ఎస్సై హారిక అభినందనలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటంలోని నలంద హైస్కూల్ విద్యార్థులు జాతీయ, రాష్ట్ర మరియు జోనల్ స్థాయి ఐఐటి, నీట్ ఒలంపియాడ్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన విజయోత్సవ సభకు మండల ఎస్సై హారిక ముఖ్య అతిథిగా హాజరై, ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే అతి చిన్న వయసులోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, ఫిబ్రవరి 23న వెల్లడైన ఫలితాల్లో తమ విద్యార్థులు దక్షిణాది రాష్ట్రాల పోటీని తట్టుకుని నిలబడ్డారని, వీరికి హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్‌లో అవార్డులు ప్రదానం చేశారని తెలిపారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు నిరంతరం ప్రోత్సహిస్తున్న మీడియా ప్రతినిధులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో వెంకటేష్, ఉపాధ్యాయులు వైశాలి, నారాయణమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఆరు వారాలుగా అందని ఉపాధి వేతనాలు

### పూడిక పనుల్లో కూలీల అవస్థలు!



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామ ఉపాధి కూలీలు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని కొండ ప్రాంతంలో పూడిక తీత పనులు చేస్తున్న కూలీలు బుధవారం తమ గోడును వెళ్లబోసుకున్నారు. గత ఆరు వారాలుగా చేసిన పనులకు సంబంధించి నగదు చెల్లింపులు జరగలేదని, దీనివల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పని దినాలను 150 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే పనులు చేయడానికి అవసరమైన గడ్డపారలు వంటి పనిముట్లు (కొరముట్లు) కూడా ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. బకాయి ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి తమను ఆదుకోవాలని అధికారులను కోరారు. ఈ విషయమై ఏపీఓ నరసింహులు వివరణ ఇస్తూ.. ప్రస్తుతం ఉప్పరపల్లి గ్రామంలో 24 మంది కూలీలు పనులు చేస్తున్నారని తెలిపారు. మార్చి నెలలో కొత్త బడ్జెట్ కేటాయింపులు జరిగిన వెంటనే కూలీలందరికీ పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇక పనిముట్ల విషయానికి వస్తే, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వెంటనే కూలీలకు అందిస్తామని చెప్పారు. కూలీలు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరికీ వారు చేసిన పనులకు ఖచ్చితంగా వేతనాలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు.

## న్యాయవాది పవన్ కుమార్ పై జరిగిన దాడిని ఖండించిన న్యాయవాది యమ్ రత్న కిషోర్

### రత్న కిషోర్ కడప జిల్లా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు

ప్రజాభూమి,వేముల



కర్నూల్ బార్ అసోసియేషన్ చెందిన పవన్ కుమార్ పై కర్నూలు 4వ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింహ చేసిన భౌతిక దాడి, అవమానకరమైన దూషణలను, కడప జిల్లా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా లీగల్ సెల్ అధ్యక్షులు రత్న కిషోర్ దాడిని ఖండిస్తున్నామన్నారు. రత్న కిషోర్ మాట్లాడుతూ. ప్రజలను రక్షించాల్సిన బాధ్యత అధికారి విక్రమ్ సింహ, పవన్ కుమార్ న్యాయవాది తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న సమయంలో పోలీస్ అధికారి దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. న్యాయవాదిపై దాడి చేయడం అంటే స్వయంగా న్యాయస్థానాలపై చట్టాల మీద దాడి చేసినట్లే అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బ తీసే విధంగా పోలీస్ అధికారి వ్యవహరించడం చాలా దారుణం అన్నారు. ఈ అఘాయిత్యానికి బాధ్యుడైన సీఐ విక్రమ్ సింహను తక్షణమే సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి అతనిపై కఠిన శిక్షను విధించాలన్నారు. ఈ దుర్ఘంతంపై న్యాయ సమాజం ఏకమై పోరాడాల అన్నారు. న్యాయం తప్పకుండా గెలుస్తుందని తెలిపారు.

## క్రైస్తవ్యం కులము కాదు,మతము కాదు, మోక్షానికి మార్గం

**-త్రివర్ణ పతాకంలో మూడు రంగుల మాదిరి మనమంతా ఒక్కటే**
**-దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**

ప్రజాభూమి,పులివెందుల టౌన్



క్రైస్తవ్యం కులం కాదు,మతము కాదు,మోక్షానికి మార్గం చూపిస్తుంది అని, త్రివర్ణ పతాకంలో మూడు రంగులలా మనమంతా ఒకటేనని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ క్రైస్తవం ఎప్పుడు కులాలను మతాలను మార్చుదు క్రైస్తవ్యానికి కులం లేదు,మతం లేదు అన్నారు.ప్రపంచ శాంతి కోసం తపించే క్రైస్తవుల రక్షణ సువార్త ప్రచారాన్ని కొంతమంది వ్యక్తులు అడ్డుకో వడం చాలా దారుణమన్నారు. క్రైస్తవమనేది కులం కాదు మతం కాదు క్రైస్తవం అనేది మోక్షానికి మార్గం చూపించేది తప్ప కుల మతాలను మార్చద ని అందరము సహోదర భావంతో మూడు రంగుల జెండా ఎలా ఉందో అలా అందరం కలిసి మెలిసి ఉండాలని క్రైస్తవులపై దాడిని తీవ్రంగా వ్యతిరేకి స్తూ ఖండిస్తున్న అన్నారు. అట్టివారిపై చట్టబద్ధం గా కఠినంగా శిక్షించాలని ,భారతదేశంలో ప్రతి ఒక్కరము భారతీయ పౌరులుగా మన మతాలను మన గౌరవించుకుంటూ పరమతాలను ఎంత అయిన గౌరవించాల్సిన అవసరం ఉంది అన్నారు. కనుక మనమందరము మనల్ని గౌరవించుకుంటూ ఇతరులను గౌరవిస్తూ ఈ సమాజంలో జీవించాలని తెలిపారు.క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసి భయం కలిగిస్తున్న వీరిని చట్టపరంగా శిక్షించాలి ఆయన డిమాండ్ చేశారు.

## గుడ్ టచ్.... బ్యాడ్ టచ్ లపై విద్యార్థినిలకు అవగాహన



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల పట్టణం ఆరోగ్య కేంద్ర పరిధిలోని భాకరాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ లో మిషన్ వాత్సల్య ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ ఆర్ ప్రసన్న లత బాల్యవివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల అనేక అనర్థాలు ఎదురవుతాయన్నారు. బాల్య వివాహా లపై ఫోక్స్ చట్టం 2012లో అమలు చేయడం జరిగిందన్నారు. ఈ చట్టం చిన్నారుల లైంగిక వేధింపులు, అత్యాచారాలు నుండి పిల్లలను రక్షణ కల్పిస్తుందన్నారు. చిన్నపిల్లలపై జరిగే అఘాయి త్యాలకు కఠినమైన జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన పిల్లలు అంగవైకల్యంగా పుట్టడం జరుగు తుందన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తర్వాత వివాహాలు చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు చూసేటప్పుడు అనవస రమైన వాటిని చూడకూడదని వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ గంగిరెడ్డి, ఉపాధ్యాయునిలు కుమారి హైమావతి, వరలక్ష్మి, సావిత్రి, ఆశా వర్కర్లు మేరీ, పద్మజ, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

## సమరశంఖంకు తరలి వెళ్లిన ఎస్టీయు నాయకులు

### సమరశంఖంతో అయినా ప్రభుత్వం కళ్లు తెరవాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాల పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ బుధవారం విజయవాడలోని ధర్నా చౌక్ నందు ఎస్టియు చేపట్టిన సమర శంఖంనకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్రనాయకుడు పిరమణారెడ్డి మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి కమిషనర్ నియామకంతో పాటు వెంటనే 30% ఐ.ఆర్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను ఉద్యోగుల పేస్లిప్ లలో సూచించి ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన రూట్ మ్యాపును ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలలో కనీసం రెండింటినైనా వెంటనే ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను డీఎస్సీ 2003 వారికి వర్తింపజేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జిల్లా యూనిట్ గా కారుణ్య నియామకాలు చేపట్టాలని, పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు పెన్షన్ ప్రయోజనాలను మొదటి రోజే చెల్లించాలని తదితర డిమాండ్లతో విజయవాడ కేంద్రంగా సమర శంఖం పూరించామన్నారు. పెద్ద ఎత్తున చేపట్టిన ఈ సమర శంఖం చూసిన ప్రభుత్వం తమ పంథా మార్చుకోవాలన్నారు అలా కాక బొద్దు నిద్ర నటిస్తే మాత్రం చలో అసెంబ్లీ చేపట్టక తప్పదన్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు సత్యనారాయణ, బాలరాజు నాయక్ ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,గురు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు మూల రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సంత కుస్థలంకేటాయించాలి

### కలెక్టర్ విన్నవించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండిషఫీ నాయక్

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య



లక్కిరెడ్డిపల్లి మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల తనిఖీ నిమిత్తం లక్కిరెడ్డిపల్లి మండలానికి విచ్చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ కలసి లక్కిరెడ్డిపల్లి కూరగాయల సంత జరుపుకోవడానికి స్థలం కేటాయించాలని, ఇటీవల కాలంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ ఆవరణంలో పశువుల సంత ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి మంగళవారం పశువుల సంత జరుగుతున్నదని చుట్టుపక్కల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని కలెక్టర్ కు వివరించారు. అందుకు కలెక్టర్ నిశాంత్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ ను అభినందించారు.కలెక్టర్ నిశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించి తక్షణం కూరగాయల సంత ఏర్పాటు చేసుకున్నందుకు 50 సెంట్ల కేటాయించాలని మండల తహసిల్దార్ క్రాంతి కుమార్ ఆదేశించారు

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 26 ఫిబ్రవరి 2025


## శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం ఆలయంలో లక్ష కుంకుమార్చన..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి: చంద్రగిరి మండలంలోని తొండవాడ గ్రామంలో ఉన్న శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం ఆలయంలో 17వ వార్షిక మహోత్సవం సందర్భంగా లక్ష కుంకుమార్చన ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయపీఠాధిపతి సూరిస్వామి మాట్లాడుతూ ఉత్సవాలలో రెండవ రోజు బుధవారం ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరంవేద పండితులుజి.సీతారామ శర్మ బృందంచే ప్రాతః కాలార్చన, ప్రత్యంగిరా మూల'మంత్ర హోమములు, శరభేశ్వర హోమము నిర్వహించి, అత్యంత పవిత్రమైన లక్ష కుంకుమార్చన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారికి నైవేద్యం,హారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం 5 గంటలకు లక్ష కుంకుమార్చన పూర్తిచేశారు.అనంతరం ప్రదోష కాల పూజనిర్వహించి,నైవేద్యము, మంత్రపుష్పము,తీర్థ ప్రసాదం వినియోగము గావించిరి. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా బుచ్చినాయుడు పల్లి సర్పంచ్ యం. రవి నాయుడు, చంద్రగిరి అంతరంగిక భక్తులు వ్యవహరించిరి,వీరికి ఆలయ కార్య నిర్వాహకులు పూజారి శివశంకర ప్రసాద్,వడ్డీ కాసుల రామ్మూర్తి నాయుడు తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.



## స్విమ్స్- టిటిడి ప్రాణదాన పథకం క్రింద 193 మంది పేదరోగుల ఎంపిక..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరుపతి)

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు 25 వతేది బుధ వారం సాయంత్రం 4.00 గం॥ల కు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం కమిటి హాల్ నందు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయ డా॥ శ్రీనాథ్ రెడ్డి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్, ఆర్.ఎం.ఓ. డా॥ కోటిరెడ్డి, బర్డ్ హాస్పిటల్ ఆర్.ఎం.ఓ. డా॥ రామ్మూర్తి, టిటిడి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా॥ కుసుమకుమారి, రుయా హాస్పిటల్ డా॥ సుబ్బలక్ష్మి, మెటర్నటీ హాస్పిటల్ డా॥ శ్రీనివాసులు, స్విమ్స్‌కు చెందిన సంబంధిత విభాగాధిపతులు డాక్టర్లు, సిబ్బంది పాల్గొని 193 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది. పేషంట్ల యొక్క ఆరోగ్య స్థితిగతులను, బియ్యం కార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభాగాల క్రింద ఎంపిక చేయడం జరిగింది.ఇందులోకార్డియాలజి-02, కార్డియో థొరాసిక్ - 14, ఇ.ఎన్.టి.-01, జనరల్ సర్జరి -05, మెడిసిన్ - 16, మెడికల్ ఆంకాలజీ- 01, నెప్రాలజి-63, న్యూరాలజి -18, న్యూరో సర్జరీ-35, గైనకాలజి - 04, రేడియేషన్ ఆంకాలజీ -03, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రీలజీ- 29, సర్జికల్ ఆంకాలజీ - 01, యూరాలజీ -01 మొత్తం 193 మంది పేషెంట్లను ఎంపిక చేయడం జరిగింది.పేద రోగులకు ప్రాణదానం క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆర్థిక సహాయం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యానికి ఈ సందర్భంగా పేషంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి చేయూతనిచ్చే టి.టి.డి. ప్రాణదాన పథకానికి దాతలు, సంస్థలు సహృదయంతో ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందించలన్నారు.



## శరవేగంగా జరుగుతున్న మోడల్ స్కూల్ సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు...!!

### కేవీబీ పురం మండల అధ్యక్షులు రామాంజులు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

ప్రతి పల్లె వీధులు సిమెంట్ రోడ్లు నిర్మాణం జరుగుతుంది అని నాయకులు కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికలలో ప్రతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని ఆదర్శ పాఠశాల వద్ద సిమెంట్ రోడ్డు పరిశీలించడానికి విచ్చేసిన సందర్భంగా మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామాంజులు నాయుడు తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సౌజన్య వైస్ ప్రిన్సిపాల్ కిషోర్ పిఈటి ఫిరోజ్ మాజీ సర్పంచ్ వెంకటేష్ సిఆర్పి సూపర్ మోడల్ స్కూల్ కమిటీ సభ్యులు కాటయ్య వరలక్ష్మీ నాగేశ్వరమ్మ సుధా సీనియర్ నాయకులు నాగరాజు రెడ్డి బాబు వగత్తూరు బూతు ఇంచార్జ్ వెంకటేష్ గోవిందా స్వామి అవసరం సురేష్ రెడ్డి తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి.





## సముద్ర మార్గం ద్వారా అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు... ఇతర దేశాల,రాష్ట్రాల బోట్లు సముద్రంలో అక్రమ రవాణా చేస్తే మత్స్యకారులు వెంటనే సమాచారం తెలియజేయాలని మెరైన్ సబ్ ఇన్స్పెక్టర్ సౌమ్య అన్నారు.బుధవారం వాకాడు మండలం కొండూరు పాలెం తుఫాన్ షెల్టర్ లో మత్స్యకార కాపులు,కొండూరు పాలెం మత్స్యకార గ్రామస్తులతో సముద్ర భద్రతపై మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మెరైన్ సబ్ ఇన్స్పెక్టర్ సౌమ్య మాట్లాడుతూ కొండూరు పాలెం, దుగ్గరాజుపట్నం,లైట్ హౌస్, సముద్రంలో బోటు షికారు నిషేధమని,షర్ట్ విరుద్ధంగా బోటు షికారు చేసిన మనుషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, సముద్రంలో అనుమానస్పదంగా మనుషులు కనిపించిన ఈ ప్రాంతంలో నివసించే మత్స్యకారులు వెంటనే మెరైన్ పోలీస్ స్టేషన్ కు సమాచారమేవ్వాలని ఆమె తెలిపారు,ముక్యంగా ఈ ప్రాంతంలో మత్స్యకారులు సముద్రంలో జోనోపాధి మీద ఆధారపడి ఉంటారని, ఎప్పటికప్పుడు మత్స్యకారులు కూడా పర్యవేక్షణలో ఉండాలని ఆమె కోరారు.




# కళాశాల భవనాలకు నిధులు మంజూరు చేయాలి

### డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణాలు చేపట్టాలి - ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం



సత్యవేడు నియోజకవర్గం లో పాడుబడ్డ డిగ్రీ, జూనియర్ కళాశాలకు భవనాలు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ పేరిట భవనాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఏపీ అసెంబ్లీలో గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ విద్యాశాఖ మంత్రి, గౌరవ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. బుధవారం ఏపీ అసెంబ్లీ సమావేశంలో తనకు మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ రఘురామకృష్ణరాజు కు ఎమ్మెల్యే ధన్యవాదములు తెలుపుతూ. సత్యవేడు లో డిగ్రీ కళాశాల భవనం శిధిలావస్థకు చేరుకుంది. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. అలాగే పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు భవనాల 30 ఏళ్ల క్రితం నిర్మించారు. తరగతి భవనాలు కొరత, ప్రహరీ నిర్మాణం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, గౌరవ విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ఇప్పటికే వివరించాను. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెంటనే నిధులు కేటాయించి భవనం, ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టాలి. డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణం చేపట్టాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు అన్నీ రకాల సహాయం చేశారు.. నాకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించారు. గత ప్రభుత్వం లో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవనం నిర్మాణానికి నియోజకవర్గంకు రూ.50 లక్షలు ఖర్చు చేసి కట్టిస్తామని మాటిచ్చి చేయలేదు అధ్యక్షా. మన ప్రభుత్వం వచ్చాక గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు మేరకు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి నియోజకవర్గానికి రూ.50 లక్షలు, మండలానికి రూ.30 లక్షలు చొప్పున భవన నిర్మాణానికి మంజూరు చేస్తామని, ఇందుకు స్థల సేకరణ కోసం జిల్లా కలెక్టర్ లకు ఫైల్ కూడా పంపించారు. నేను పుత్తూరులో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ సంఘం అధ్యక్షునిగా గత 50 సంవత్సరాలుగా ఉన్నాను. భవనం కట్టించారు.. మంచి కార్యక్రమం జరిపించడానికి భవనం కావాలి. ఈ హౌస్ లో 30 మంది రిజర్వుడు(ఎస్సీ, ఎస్టీ) ఎమ్మెల్యేలు ఉన్నాము. పుత్తూరు, తిరుపతి లలో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవనాలు ఉన్నాయి. గౌరవ విద్యా శాఖ మంత్రి స్పందించి కనీసం అవసరం ఉన్న చోట, సత్యవేడు నియోజకవర్గం తో పాటు మిగిలిన ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు ఎమ్మెల్యేలు ఉన్న చోట విద్యా ప్రదాత.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణాలు చేపట్టాలని మీ ద్వారా(స్పీకర్) సవినయంగా కోరుతున్నాను.

### విద్యార్థుల్లో భద్రత, ధైర్యం మరియు చట్టాలపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంగా

# జిల్లా పోలీసులు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు





ప్రజా భూమి ప్రతినిధి ,చిత్తూరు

చిత్తూరుజిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇన్‌చార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో జిల్లా అంతటా పాఠశాలలు, కళాశాలల్లో ఈ అవగాహన సదస్సులు నిర్వహించబడుతున్నాయి.ఈ అవగాహన కార్యక్రమాల్లో ధైర్య స్పర్శ, బాల్యవివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, గంజాయి మరియు ఇతర డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాలు, హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, అలాగే శక్తి యాప్ ప్రాముఖ్యత వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.- విద్యార్థులు చిన్న వయసులోనే మంచి--చెడును గుర్తించే అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ స్పష్టంగా గుర్తించగలగాలని, ఎవరైనా అనవసరంగా తాకినప్పుడు లేదా అసౌకర్యంగా అనిపించినప్పుడు వెంటనే “నో” అని చెప్పి నమ్మకమైన పెద్దలకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.- బాల్యవివాహం చట్ట విరుద్ధమని, బాలికలు 18 సంవత్సరాలు పూర్తిచేయకముందే పెళ్లి చేయడం వల్ల చదువు ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం మరియు భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని వివరించారు. అందువల్ల విద్యార్థులు చదువులో ముందుకు సాగి జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.18 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే లైంగిక నేరాలపై పోక్సో చట్టం కఠినంగా అమలులో ఉందని, ఇలాంటి సంఘటనలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. - అత్యవసర పరిస్థితుల్లో 112 (ఎమర్జెన్సీ నంబర్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) వంటి హెల్ప్‌లైన్ నంబర్లు తక్షణ సహాయం అందిస్తాయని, ప్రతి విద్యార్థి వాటిని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని సూచించారు. - జిల్లా ఎస్పీ ప్రారంభించిన ప్రతిష్టాత్మక “ధైర్య స్పర్శ” కార్యక్రమం ద్వారా భయాన్ని కలిగించే ప్రాంతాలను గుర్తించి, ప్రజలు ధైర్యంగా సంచరించే సురక్షిత ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇలాంటి ప్రదేశాల గురించి పోలీసులకు సమాచారం అందించాలని, వాటిని “ధైర్య స్పర్శ -- భయానికి ముగింపు, భద్రతకు ఆరంభం” భావనతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందించిన శక్తి యాప్ అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరమని, ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరడంతో పాటు కుటుంబ సభ్యులకు కూడా సమాచారం అందుతుందని వివరించారు.



## మహిళ సాధికారత అవగాహన ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెంకట్రామపురం సమీపంలో ఉన్న సెవన్ హిల్స్ ఫార్మసీ కళాశాల, ఐక్యూఏసి ఆధ్వర్యంలో మహిళా సాదికారత అవగాహన ర్యాలీ తిరుపతి రూరల్ మండలం తనపల్లె గ్రామమునందు నిర్వహించారు. “డ్యూ టు గైన్” థీమ్ ఆధారంగా జరిగే ప్రపంచ మహిళా దినోత్సవం -2026 ను పురస్కరించుకొని భారతదేశ గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన ద్వేయంగా సాదికారిత సాదించాలని ర్యాలీలో పాల్గొన్న డైరక్టర్ డాక్టర్ లక్షలయ్య, ఎన్ఎస్ఎస్ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ శరవణకుమార్ మహిళా సిబ్బంది మరియు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు







## ఆర్తులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### అన్నార్థులకు చేయూతనిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు -చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థులకు అండగా నిలుసోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నార్తులకు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. సుమారు ఆరు లక్షల రూపాయలు విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పది బాధిత కుటుంబాలకు చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అందజేసి, వారిలో స్థైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. ఉన్నత ఆశయంతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని కొనియాడారు. పేదరికం లేని సమాజ స్థాపినే సంకల్పంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే పలు వ్యాధులతో బాధపడే వారికి, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుకుంటూ, వారిలో స్థైర్యాన్ని కోల్పోకుండా ఉండటానికి తగు జాగ్రత్తా చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలియజేశారు. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనా దక్షతకు నిదర్శనమని సీఎం సేవలను ప్రశంసించారు.

## ప్రైవేటు వాహనాలకు అడ్డాగామారినరేణిగుంట మేజర్పంచాయతీ కార్యాలయం

ప్రజాబోమ ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంటలోని పంచాయతీ ఆవరణ లోని ఖాళీస్థలంలో బయట వాహనాలకు పార్కింగ్ గా మారుతుండడంతో ,మునుముందు రోజుల్లో ఇలాగే కొనసాగితే, ప్రభుత్వ, పంచాయతీ వాహనాలకు పార్కింగ్ చేసుకునేందుకు స్థలం కరువవుతుందని చెప్పడంలో, ఎటువంటి అతిశయోక్తి లేదు.నిత్యం అధికారులు చూస్తున్న దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలోని ,ఆంతర్యం ఏమిటో అన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యాలయం ఆవరణలో, బయట వాహనాలను తొలగించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



## రాస్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి ఏర్పేడు మండలం.

శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసర్చ్ వారి సహకారంతో ఏర్పేడు మండలంలోని, ఏర్పేడు కమ్మ వీధిలో ఈరోజు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ ౦.పండు బాబు రావడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాస్ పొదుపు సంఘాల సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు ఎన్నో ఆర్థికేతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇందులో భాగంగా టాటా ట్రస్ట్ అధికారి హేమంత్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పై ముందస్తు క్యాన్సర్ మహమ్మారిపై తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పిస్తూ ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న మహిళలకు, పురుషులకు మధుమేహం, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, రక్తపోటు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించి అన్ని పరీక్షలను ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి 120 మంది ఆడవాళ్లు మరియు మగవాళ్ళు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి టాటా ట్రస్ట్ సిబ్బంది డాక్టర్ వెంకయ్య బాబు, హేమంత్ కుమార్, రెడ్డి కుమారి మొదలైన వారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాసి సిబ్బంది ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, ఉష,విజయ, రాజు తదితరులు పాల్గొన్నారు





## మడ అడవులు పై మత్స్యకారులకు అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని కొండూరు పాలెం గ్రామంలో తుఫాన్ షెల్టర్ నందు కాపులకు,మత్స్యకార కుటుంబాలకు మడ అడవులు వలన కలిగే ప్రయోజనాలు గురించి మత్స్యకారులకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు మాట్లాడుతూ సముద్రంలో తాబేలు సంరక్షణ వలన సముద్రపు నీళ్లు పరిశుద్ధంగా ఉంటాయని, సముద్రంలో పాసి,పొల్యూషన్ తాబేలు శుభ్రం చేస్తాయని ఇతర రాష్ట్రాల నుండి వచ్చే పెద్ద బోట్లు వలన తాబేలు కు ప్రమాదం సంభవించి తాబేలు చనిపోతున్నాయని, మత్స్యకారులందరూ పెద్ద బోట్లను రానికుండా చూడాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు,మడ ఫారెస్టులను పెంచుకోవడం వలన సముద్రం ఉధృతి వలన ముందుకు సముద్రపు రానికుండా మాడ చెట్లు కాపాడతాయి అన్నారు, మడ చెట్లు పెంపకం వలన పర్యావరణం రక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భాను,మెరైన్ సిబ్బంది శ్రీనివాసులు,కాపులు చిరంజీవులు,రామయ్య, పచ్చయ్య,మత్స్యకార గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంగ్ల భాష పై పట్టు సాధించాలి - చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



ఆంగ్ల భాష పై విద్యార్థులు మంచి పట్టు సాధించాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. బుధవారం బైరెడ్డిపల్లి మండలం, కమ్మనపల్లి గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికలు) నందుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా భోజనశాల (డైనింగ్ హాల్) మరమ్మత్తుల పనుల నిమిత్తం కోసం రూ.7 లక్షలు నిధులతో నిర్మించిన డైనింగ్ హాలును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు కేవలం విద్య మాత్రమే కాకుండా ఆరోగ్యం, పోషకాహారం, నివాస వసతులు కూడా అత్యంత ముఖ్యమని తెలిపారు. అందుకే ప్రభుత్వం భోజనశాలల అభివృద్ధికి నిధులు కేటాయించి, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. మరమ్మత్తుల అనంతరం భోజనశాల పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడం వల్ల విద్యార్థులకు మరింత సౌకర్యం కలుగుతుందని చెప్పారు. చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యార్థులు పిలుపునిచ్చారు, ఆంగ్ల భాష పై మంచి పట్టు సాధించాలని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను మీరు నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు.లక్ష్మీ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్, బెంగళూరు వారి సహకారంతో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నూతన భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు నిర్మాణ పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించి, భవన నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యత, భద్రతా ప్రమాణాలు, పనుల వేగం తదితర అంశాలపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలికల విద్యకు అనుకూలంగా తరగతి గదులు, హాస్టల్ వసతులు, మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యాలు, విద్యుత్ ఏర్పాట్లు తదితర మౌలిక వసతులు సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. దాతల సహకారంతో విద్యారంగంలో ఇటువంటి అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, లక్ష్మీ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ ఈ. చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సత్య సుప్రజ, కళాశాల కమిటీ చైర్మన్ మధుసూదన, లక్ష్మీ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, పాఠశాల నిర్వాహకులు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రియుడితో విడదీయరాని ప్రేమ బంధం, కన్న ప్రేమకుతెగిపోయిన బంధం





ప్రజా భూమి ప్రతినిధి : ఏర్పేడు

ప్రియుడి కోసం కన్నకూతురిని కడతేర్చిన కసాయి తల్లి, స్వర్ణముఖినది ఒడ్డున పూడ్చిపెట్టిన చిన్నారి మృతదేహం . తల్లితనాన్నే మరిచి ప్రియుడి కోసం కన్నకూతురిని హతమార్చిన హృదయ విదారక ఘటన తిరుపతి పరిసర ప్రాంతాల్లో వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిరుపతిలోని పోస్టల్ కాలనీకి చెందిన ఆశాలత (19)కు గతంలో వివాహం జరిగినప్పటికీ భర్తతో విభేదాలు రావడంతో విడిపోయి ,తనతల్లి వద్ద నివసిస్తోంది. ఈ క్రమంలో ఏర్పేడు మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారి. ఇద్దరూ సహజీవనం కొనసాగిస్తూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే తన కన్నకూతురు తన, రెండవవివాహానికి అడ్డుగా ఉందని భావించిన ఆశాలత, అమానుషంగా తన సొంత బిడ్డను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అనంతరం మృతదేహాన్ని పాపానాయుడుపేట నుంచి చెన్నంపల్లి వెళ్లే మార్గంలో ఉన్న స్వర్ణముఖి నది సమీపంలోని, నిశ్శబ్ద ప్రదేశంలో పూడ్చిపెట్టినట్లు తేలింది. చిన్నారికి అమ్మమ్మ,మిస్సింగ్ ఫిర్యాదుతో బయటపడిన నేరం ఈ నెల 19వ తేదీ నుంచి తన కుమార్తె, మనవరాలు కనిపించడం లేదంటూ ఆశాలత తల్లి ,పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ,కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో ఆశాలత ప్రవర్తనపై అనుమానం వ్యక్తమవడంతో పోలీసులు కఠినంగా ప్రశ్నించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు సమాచారం. బుధవారం నిందితుడని వెంటతీసుకుని వచ్చిన పోలీసులు ఏర్పేడు తహసిల్దార్ భార్గవి, వీఆర్వోలు సమక్షంలో పూడ్చిపెట్టిన ప్రదేశాన్ని తవ్వించి చిన్నారిదుర్గ మృతదేహాన్ని వెలికి తీచారు. అనంతరం ఘటన స్థలంలోనే మెడికల్ పోస్టుమార్టం జరిగింది, అనంతరం కుటుంబ సభ్యులకు చిన్నారి దుర్గ మృతదేహాన్ని అందజేశారు,. చట్టపరమైన చర్యలు ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రేమ పేరుతో అమాయక చిన్నారి ప్రాణం బలైన ఈ దారుణం స్థానిక ప్రజలను తీవ్రంగా కలచివేసింది. తల్లి చేతుల మీదే ప్రాణాలు కోల్పోయిన చిన్నారి విషాదం ప్రాంతంలో చర్చనీయాంశమైంది. కుటుంబ బంధాల విలువలు, మాతృ ప్రేమలు, ఎక్కడికి చేరుతున్నాయనే ప్రశ్నలు ఈ ఘటనతోమరోసారి , మానవ సమాజానికి ప్రశ్నగా మారింది..

# కళాశాల భవనాలకు నిధులు మంజూరు చేయాలి

## డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణాలు చేపట్టాలి - ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి: సత్యవేడు



సత్యవేడు నియోజకవర్గం లో పాడుబడ్డ డిగ్రీ, జూనియర్ కళాశాలకు భవనాలు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ పేరిట భవనాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఏపీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.బుధవారం ఏపీ అసెంబ్లీ సమావేశంలో తనకు మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ రఘురామకృష్ణరాజు కు ఎమ్మెల్యే ధన్యవాదములు తెలుపుతూ.. సత్యవేడు లో డిగ్రీ కళాశాల భవనం శిధిలావస్థకు చేరుకుంది. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. అలాగే పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు భవనాల 30 ఏళ్లు క్రితం నిర్మించారు. తరగతి భవనాలు కొరత, ప్రహరీ నిర్మాణం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ఇప్పటికే వివరించాను.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెంటనే నిధులు కేటాయించి భవనం, ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టాలి. డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణం చేపట్టాలి. ముఖ్యమంత్రి నాకు అన్నీ రకాల సహాయం చేశారు.. నాకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించారు..గత ప్రభుత్వం లో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవనం నిర్మాణానికి నియోజకవర్గంకు రూ.50 లక్షలు ఖర్చు చేసి కట్టిస్తామని మాటిచ్చి చేయలేదు అధ్యక్షా..మన ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి నియోజకవర్గానికి రూ.50 లక్షలు, మండలానికి రూ.30 లక్షలు చొప్పున భవన నిర్మాణానికి మంజూరు చేస్తామని, ఇందుకు స్థల సేకరణ కోసం జిల్లా కలెక్టర్ లకు ఫైల్ కూడా పంపించారు.నేను పుత్తూరులో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ సంఘం అధ్యక్షునిగా గత 50 సంవత్సరాలుగా ఉన్నాను. భవనం కట్టించారు.. మంచి కార్యక్రమం జరిపించడానికి భవనం కావాలి.. ఈ హౌస్ లో 30 మంది రిజర్వుడు(ఎస్సీ, ఎస్టీ) ఎమ్మెల్యేలు ఉన్నాము. పుత్తూరు, తిరుపతి లలో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవనాలు ఉన్నాయి. విద్యా శాఖ మంత్రి స్పందించి కనీసం అవసరం ఉన్న చోట, సత్యవేడు నియోజకవర్గం తో పాటు మిగిలిన ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు ఎమ్మెల్యేలు ఉన్న చోట విద్యా ప్రదాత.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ భవన నిర్మాణాలు చేపట్టాలని మీ ద్వారా(స్పీకర్) సవినయంగా కోరుతున్నాను.

# జానకిరామిరెడ్డి ఆశయాలను సాకారం చేయడమే ఆయనకు ఘన నివాళి

## -- సంస్మరణ సభలో ఎంపీ గురుమూర్తి భావోద్వేగం

ప్రజా భూమి ప్రతినిధి :గూడూరు



గూడూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యరటపల్లి జానకిరామిరెడ్డి ఉత్తరక్రియలలో తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. వరగలి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి జానకిరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో ఎంపీ మాట్లాడుతూ జానకిరామిరెడ్డి మరణం వరగలి ప్రాంతానికే కాకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండి, ప్రతి అంశాన్ని క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేస్తూ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడిగా ఆయనను స్మరించారు.వరగలి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తికావడంలో జానకిరామిరెడ్డి పాత్ర కీలకమని, చుట్టుపక్కల గ్రామాల దేవాలయాల పునర్నిర్మాణానికి ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని ఎంపీ తెలిపారు. కొన్ని దేవాలయాలను ఎండోమెంట్ శాఖలో చేర్చే విషయమై కూడా ఆయన తనతో చర్చించిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. జానకిరామిరెడ్డి చేసిన సేవలను స్మరిస్తూ ఎంపీ భావోద్వేగానికి గురయ్యారు.తమ్మినపట్నం, లింగవరం గ్రామాల రహదారి అభివృద్ధి అంశంపై ఆయన నిరంతరం పట్టుదలతో కృషి చేశారని, లింగవరం పంచాయతీ పరిధిలో సుమారు రెండున్నర కోట్ల రూపాయలతో రోడ్డు పనులను మంజూరు చేసేలా చర్యలు చేపడుతున్నామని ఎంపీ వెల్లడించారు.కండలేరు క్రీక్ పరిధిలో మోమిడి, వరగలి ప్రాంతాలు కోతకు గురవుతున్న సమస్యపై కూడా జానకిరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేసి, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేయాలని సూచించారని తెలిపారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫండ్స్ కింద ఈ పనులు చేపట్టే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని ఎంపీ చెప్పారు. తమ్మినపట్నం, లింగవరం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణంపై కూడా ఆయన చివరి వరకు ఫాలోఅప్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ అభివృద్ధి పనులన్నింటినీ పూర్తిచేసి ఆయన ఆశయాలను సాకారం చేయడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తపించిన ఆత్మీయుడు, సౌమ్యుడు, సేవాభావం కలిగిన నాయకుడిగా జానకిరామిరెడ్డిని స్మరించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సభలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాల విక్రయ కేంద్రాలలో అకస్మిక తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి. తిరుపతి




, తిరుపతి నగరంలో లోని అన్నారావు సర్కిల్ రిజర్వాయర్ రోడ్ ఇస్కాన్ రోడ్ లో గల పలు ఆవు, గేదె పాల విక్రయ కేంద్రాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగినది జిల్లా ఆహార భద్రత అధికారి మద్దిలేటి మరియు జగదీష్,, జాతీయ వినియోగదారుల సంఘాల సమైక్య ప్రతినిధి డాక్టర్ హరిబాబు, జిల్లా వినియోగదారుల సంఘ అధ్యక్షులు పి.రాజారెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగినది.వీటిని సాధారణ పరీక్షలైన, అయోడిన్ తోను, సోయాబీన్ పౌడర్ తోనూ జరిపిన పరీక్షలో ఒక షాపులో మాత్రం స్టాచ్ పౌడర్నీరుమరో షాప్ లో నీరు కలిపినట్లు మా చిన్న పరిశీలలో తెలిసింది, ప్రతి పాల విక్రయ కేంద్రంలో శాంపుల్స్ తీసుకొని సుక్షమ పరీక్షకు, రాష్ట్ర ఆహార భద్రతా,ప్రమాణల, కల్తీ నిరోధక లేబరేటరీ కి పంపించడం జరుగుతుంది. వీటితోపాటు కొన్నిచోట్ల నాణ్యతలేని, లేబులింగ్ లేని నెయ్యి,పన్నీరు, వెన్న, విక్రయిస్తున్నట్లు గుర్తించడం జరిగినది వీటి పైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ల్యాబ్ పరీక్షలో సురక్షితం కాకుండా,ఆరోగ్యానికి హాని కలిగించేవని ధ్రువీకరణ జరిగితే విక్రయ దారులకు ఆహార భద్రత చట్ట ప్రకారము కోర్టులో లక్ష రూపాయలు నుంచి 5 లక్షల వరకుజరిమానా, మరియు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధింస్తారు, అటువంటి శిక్షలు కలిగినటు వంటి ఈ చట్టాన్ని విక్రయ దారులు అందరు గుర్తించుకొని వ్యవహరించాలి,వినియోగదారులకు న్యాయమైన పాలను సరఫరా చేయడానికి బాధ్యతతో కృషి చేయాలి, వినియోగదారులు కూడా అప్రమత్తంతో కేంద్రాలులో కాని,ఇంటికి తెచ్చే పాలు గాని నాణ్యమైనవా, కాదా అని అనుమానం వచ్చినప్పుడు జిల్లా ఆహార భద్రత అధికారికి గాని, జిల్లా వినియోగదారు సమాచార కేంద్రం కి గాని తెలియజే స్తే దాన్ని పరీక్షించి వివరంగా లోపాలను తెలియజేయగలరు, ఇది ప్రతి ఒక్క వినియోగదారు కూడా గుర్తుంచుకొని వ్యవహరించాలని వారు సూచించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల పరిశీలన - పటిష్ట భద్రతా చర్యలు.

ప్రజాభూమి ప్రతినిధి: తిరుపతి





తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపీఎస్., ఈరోజు తిరుపతిలో జరుగుతున్న పలు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పలు కీలక సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ ముఖ్య ఆదేశాలు: పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలి.- పరీక్ష సమయాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి.- పరీక్షా కేంద్రాల వద్ద గుంపులుగా నిలబడకుండా తగిన నియంత్రణ చర్యలు తీసుకోవాలి.- విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన భద్రతా వాతావరణం కల్పించాలి.

# నాగలాపురం స్మశాన రోడ్డుకు మోక్షం

ప్రజాభూమి ప్రతినిధి (నాగలాపురం) కేవీబీ పురం



నాగలాపురం మేజర్ పంచాయతీలోని పట్టణానికి సంబంధించి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో దొమ్మర కాలనీకి సమీపాన అరుణానది ఒడ్డున స్మశానం ఉంది. ఈ స్మశానానికి దారి ఉన్నా దారి పక్కన ఉన్న రైతులు స్మశాన దారి స్థలాన్ని ఆక్రమించేశారు. ప్రస్తుతం గ్రామస్తులు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంకల్పించారు. దీంతో స్మశాన దారిని సర్వే చేయించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుటకు మట్టి పనులు ప్రారంభించారు. రెండు కిలోమీటర్ల దూరం శవాన్ని తీసుకెళ్లిన రెండు ఫర్లాంగుల దూరం శవాన్ని భుజాలపై మోసుకెళ్లాల్సిందే. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్డు నిర్మాణానికి పూనుకున్నారు. త్వరలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.

# కల్తీ ఆహారంపై కఠిన చర్యలు తీసుకోండి


## -- అధికారులకు ఎంపీ గురుమూర్తి ఆదేశాలు

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి



రాష్ట్రంలో కల్తీ పాల అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, ఆహార భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలో ఎక్కడైనా కల్తీ పాలు లేదా కల్తీ ఆహార పదార్థాల విక్రయం జరుగుతుందనే అనుమానం ఉన్న ప్రాంతాల్లో వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలు, పాల సేకరణ కేంద్రాలు, డెయిరీలు, హోటళు ,, స్వీట్లు తయారు చేసే దుకాణాలు, టీ స్టాళ్లు వంటి ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నమూనాలు సేకరించాలని సూచించారు. ల్యాబ్ పరీక్షల ద్వారా పాల నాణ్యతను నిర్ధారించి, కల్తీ నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టొద్దని కోరారు. అదేవిధంగా, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కి లేఖ రాశారు. కల్తీ ఆహార పదార్థాల తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. అవసరమైతే టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేయాలని అభిప్రాయపడ్డారు. ఒకటికి మించి నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారుల లైసెన్సులు రద్దు చేసే చర్యలు కూడా తీసుకోవాలని కోరారు. ప్రజలకు కూడా ఆయన కొన్ని సూచనలు చేశారు. పాలు కొనుగోలు చేసే సమయంలో నాణ్యతపై శ్రద్ధ వహించాలని, అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తక్కువ ధరకు లభిస్తున్న పేరులేని పాల ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో జాగ్రత్త వహించాలని చెప్పారు. పిల్లలు, వృద్ధులు ఎక్కువగా పాలు, పాల పదార్థాలు తీసుకుంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీ ఉండదని ఎంపీ మద్దిల గురుమూర్తి స్పష్టం చేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ లెఖలో ఎంపీ కోరారు.

# యువత భవిష్యత్తు కోసం అసెంబ్లీలో గలం విప్పిన బొజ్జల సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ యువత ఉపాధి అంశంపై ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గట్టిగా స్వరం వినిపించారు. నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించబడుతున్న నేపథ్యంలో, ఆ కంపెనీలు స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టంగా డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మంత్రి నారా లోకేష్ సహకారంతో శ్రీకాళహస్తిలో అనేక ఫ్యాక్టరీలు, కంపెనీలు ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, “మా నియోజకవర్గంలో పరిశ్రమలు వచ్చినప్పుడు మా యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి, అధిక సంఖ్యలో ఉద్యోగాలు ఇవ్వాలి” అని ఆయన గట్టిగా చెప్పారు. స్థానిక యువకులకు ఎక్కువ ఉద్యోగాలు కల్పించేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరారు.అలాగే పరిశ్రమల వల్ల పెరుగుతున్న కాలుష్య సమస్యలపై కూడా ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యం కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు సహా పలు ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.సిఎస్ఆర్ నిధుల వినియోగంపై పారదర్శకత అవసరమని కూడా ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమలు ఖర్చు చేస్తున్న సిఎస్ఆర్ ఫండ్స్‌ను ఏ అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని కోరారు.

# యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి

- జిల్లాలో పాడి రైతులకు విరివిగా రుణాల అందజేయాలి
- ఒక కుటుంబం- ఒక వ్యాపారవేత్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచన
- గ్రామీణ మరియు అర్బన్ ప్రాంతాలలో ఉన్న మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన అనుమతి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



గ్రామీణ మరియు అర్బన్ ప్రాంతాలలో ఉన్న మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి అవకాశాల పెంపులో భాగంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం వారికి అవసరమైన నైపుణ్యాల పెంపునకు చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లాలో గల పరిశ్రమలకు అవసరమైన శిక్షణ కలిగిన సిబ్బంది నిమిత్తం సంబంధిత పరిశ్రమలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.జుణా శిక్షణ పూర్తిచేసిన మహిళా పారిశ్రామికవేత్తల/ావీజు-ఉా యూనిట్లు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 08.03.2026 లోపు గ్రౌండింగ్ చేయబడవలెను. మిగిలిన యూనిట్లు అన్నీ 31.03.2026 లోపు తప్పనిసరిగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. సమావేశం నిర్వహించుటకు ముందుగా ఫ్యాక్టరీల శాఖ మరియు లీగల్ మెట్రాలజీ శాఖల నుండి అనుమతులు పొందిన పారిశ్రామికవేత్తలపై అభిప్రాయ సేకరణ నిర్వహించవలెనని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ గారికి ఆదేశించబడింది. డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేయవలెనని ఆదేశించబడింది. పాడి రైతులకు జిల్లాలోని వివిధ బ్యాంకులు ఎన్ని రుణాలు అందజేశారు. మండలాల వారిగా, బ్యాంకులవారీగా ఎల్ డి ఎం, పశుసంవర్ధక శాఖ, ఆధ్వర్యంలో నాకు నివేదికలా అందజేయాలని ఆదేశించారు. సుమారు కొన్ని కోట్ల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరం లోపల ఖర్చు పెట్టాలని ఆమోదించడం జరిగిందని తెలిపారు, వివిధ పరిశ్రమల స్థాపనలో క్లెయిమ్స్ తిరస్కరణకు గురైన కారణాలు నివేదిక రూపంలో నాకు అందజేయాలని పథకాలపై సమీక్షించారు, మహిళలు, యువత, చిన్న వ్యాపారస్తులకి, వ్యాపార మార్గంలో తొలిసారి ప్రయత్నించే వారికి ఎక్కువ అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సూరిబాబు, జెడ్ ఎం సుబ్బారావు, ఎల్ డి ఎం హరీష్, ఎస్పీడీసీఎల్ ఎస్సీ ఈ ఇస్మాయిల్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, గ్రౌండ్ వాటర్ అధికారి గోవర్ధన్ రెడ్డి, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ ఇటుకల తయారీ పరిశ్రమ కాలుష్యం పై కోమటిగుంటవాసుల ధర్నా

**సిమెంట్ ఇటుకల తయారీ పరిశ్రమ వెదజల్లుతున్న దుమ్ము ధూళి, రసాయన వ్యర్థాల నుండి కాలుష్యం నుండి తమను కాపాడాలని కోరుతూ తిరువతి జిల్లా సత్యవేడు మండలం కోమటిగుంట వానులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు.**

ప్రజా భూమి ప్రతినిధి :సత్యవేడు



సత్యవేడు కోమటికుంట గ్రామం వద్ద ఒక వ్యక్తి సిమెంట్ ఇటుక తయారీ పరిశ్రమను నిర్వహిస్తున్నాడు. సిమెంట్ ఇటుక తయారీ ముసుగులో తమిళనాడు లోని గుమ్మడిపూడి, చెన్నై ప్రాంతాల్లోని ముడి ఇనుము, పవర్ ప్లాంట్ పరిశ్రమల నుండి సేకరించిన రసాయన వ్యర్థపదార్థాలను భారీగా డంప్ చేసుకుని వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఈ రసాయన వ్యర్థపదార్థాలను క్రషింగ్ మిషన్లలో వేసి మెత్తని పొడిగా తయారు చేసి తయారైన మెత్తని పొడిని సిమెంట్ ఇటుకలలో ఉపయోగిస్తున్నాడు. ఈ క్రమంలో పొడిగా మారుతున్న రసాయన వ్యర్థ పదార్థాలు సమీపంలోని నివాస గృహాలు, పంట పొలాలపై పడి విపరీత కాలుష్యం కారణమవుతోంది. ఈ కారణంగా తాము ఊపిరితిత్తులు, శ్వాస కోస, కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురై ఆస్పత్రిలో చుట్టూ తిరుగుతున్నామని కోమిటి గుంట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కాలుష్యానికి కారణం అవుతున్న ఓం శక్తి ఫ్లై యాష్ బ్రిక్స్ యాజమాన్యశీ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పరిశ్రమ విస్తరణల భాగంగా ఇటుకల తయారీ పరిశ్రమకు అనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాలను యదేచ్ఛగా ఆక్రమించి పరిశ్రమను విస్తరించుకున్నాడని ఆరోపించారు. అంతేకాకుండా గ్రామంలో తరతరాలుగా ఉన్న ఎనిమిది ఊటగుంట బావులను కూడా పూడ్చి వేసి తన పరిశ్రమలు కలుపుకున్నాడని ఆరోపించారు. మరోవైపు పరిశ్రమలో బీహార్ నుంచి తీసుకొచ్చిన వలస కూలీల పిల్లలు చేత కూడా వెట్టిచాకిరి చేయించుకుంటున్నాడని గ్రామస్తులు తెలిపారు. పరిశ్రమ ఆవరణలోనే చిన్నపిల్లలు పనులు చేసుకుంటు, దుమ్ము, దూళి, రసాయన వ్యర్థాలు మధ్య ప్రాణాంతకంగా గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ నుండి వస్తున్న దుమ్ము ధూళితో పంటలు సరిగా పంటకుండా, ఒకవేళ పంటలు పండిన చేతికి రాకుండా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. సమీపంలోని మేతకు వెళ్ళిన పశువులు కూడా అనారోగ్యాలు బారిన పడుతుందని పాడి రైతులు గోడు వెల్లబోసుకున్నారు. రసాయన వ్యర్థ పదార్థాల పరిశ్రమతో తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఓం శక్తి ఫ్లై యాష్ బ్రిక్స్ ను మూసివేయాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న సత్యవేడు ఎస్ఐ సాయినాథ్ చౌదరి సిబ్బందితో చేరుకుని పరిశ్రమను పరిశీలించారు. గ్రామస్తులతో చర్చించి విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ప్రస్తుతానికి పరిశ్రమ వద్ద ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించి వెనుతిరిగారు. కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్తులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

- అన్నార్థులకు చేయూతనిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు..బొజ్జల రిషితా రెడ్డి
- బాధిత కుటుంబాలకు సుమారు 78,25,920 విలువచేసే చెక్కులను అందజేసిన
- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి
- కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు





ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థులకు అండగా నిలుసోందని బొజ్జల రిషిత రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నార్తులకు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. సుమారు 78,25,920 రూపాయలు విలువ చేసే సీయంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి అందజేసి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత ఆశయంతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని కొనియాడారు. పేదరికం లేని సమాజ స్థాపనే సంకల్పంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే పలు వ్యాధులతో బాధపడే వారికి, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలోనే పార్టీలకతీతంగా నాలుగు కోట్ల 15 లక్షల 420 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. బాధిత కుటుంబాలను అందుకుంటూ, వారిలో ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ఉండటానికి తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలియజేశారు. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనా దక్షతకు నిదర్శనమని సీఎం సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, కంటా రమేష్, పేట బాలాజీ రెడ్డి, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, ముని కృష్ణారెడ్డి, మునిరాజా యాదవ్, రేణుకమ్మ, కుమారి, ఆర్ముగం, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి వైభవంగా పుష్ప యాగం

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్



తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ దేవాలయశీ శ్రీకాళహస్తి మండలం తొండమంతపురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి అమ్మవార్లకు పుష్ప యాగం నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు గ్రామస్తులు వివిధ రకాల పుష్పాలను సాంప్రదాయ బద్ధంగా ఆలయానికి తీసుకొచ్చారు. పుష్ప పాన్పుపై స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులను చేర్చి అర్చకులు శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించారు. అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని పుష్పయాగాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ జ్ఞాన శేఖర్ మహేష్ సీనియర్ అసిస్టెంట్ మహేష్, ఆల ఇన్స్పెక్టర్ సుధీర్ గ్రామ పెద్దలు దామోదర్ రెడ్డి,కందాటి శేఖర్ రెడ్డి, సంజీవయ్య,విజయ్ కుమార్, మాధవరెడ్డి, చెంగారెడ్డి పాల్గొన్నారు

# సమాజ సేవలో యువత భాగస్వామం కావడం అభినదనీయం ...



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



మాజీ సైనికులు, యూత్ హాస్టల్ మేనేజర్ పూతలపట్టు మోహన్ రెడ్డి .నవ సమాజ ఫెడరేషన్ (యన్. ఎస్. ఎఫ్ ) 15వ వార్షికోత్సవం తిరుపతిలోని యల్. ఎస్. నగర్ నందు గల యన్. ఎస్. ఎఫ్. జాతీయ కార్యాలయం లో జాతీయ కార్యదర్శి యమ్. నందిని అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సైనికులు, యూత్ హాస్టల్ మేనేజర్ పూతలపట్టు మోహన్ రెడ్డి విచ్చేసి ప్రశాంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫిబ్రవరి 25 వ తారీకు 2011 సంవత్సరం నందు యువకుడు, ఉన్నత విద్యావంతుడు నీరుగట్టు నగేష్ చే స్థాపించి నేడు దేశ వ్యాపితముగా అనేక ప్రాంతాల్లో సంస్థ పలు సామజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.గత 15 సంవత్సరాలుగా అనేక సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజా సేవలో పాల్గొనడం మానవ సేవే మాధవ సేవకు నిదర్శనమన్నారు. యన్. ఎస్. ఎఫ్. సంస్థ ద్వారా సమాజ సేవలో భాగస్వామ్యం అవుతున్న కార్యకర్తలకు, నాయకులను సన్మానిశేచారు. అనంతరం ఎన్. యస్. ఎఫ్. వ్యవస్థపాక జాతీయ అధ్యక్షులు నీరుగట్టు నగేష్ , నాయకులు ముఖ్య అతిధులుగా విచ్చేసిన పూతలపట్టు మోహన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో యన్. ఎస్. ఎఫ్ గౌరవఅధ్యక్షులు యమ్. డి. రఫీ, జాతీయ కార్యదర్శి యమ్. నందిని, జాతీయ కమిటీ నాయకులు నీలా విజయ భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు తలారి సూరి బాబు, రాయలసీమ అధ్యక్షులు భరత్ నాయక్,యన్. యన్. ఆర్. టాక్సీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యన్. వెంకటరమణ,నవీన్ రెడ్డి,యన్. ఎస్, ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భార్గవి,తిరుపతి మహిళా అధ్యక్షురాలు కామేశ్వరి,జిల్లా కార్యదర్శి తనూజ, తులసి,యువజన నాయకులు రూపేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యం

## ఈ ఏడాది 65,000 మందిని అక్షరాస్యులుగా మార్చే లక్ష్యంతో చర్యలు

## అక్షరాంధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమం ద్వారా జిల్లాలోని నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. బుధవారం అమరావతి నుండి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ వివిధ జిల్లాల కలెక్టర్లతో' వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అక్షరాంధ్ర కార్యక్రమంలో అమలపై సమీక్షించారు స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా ప్రగతి నుంచి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 65,000 మందిని అక్షరాస్యులుగా మార్చడం లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులను గుర్తించి, వారికి అక్షరాస్యత శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా పరిధిలోని స్వయం సహాయక బృందాల సభ్యుల్లో, డీఆర్డీఏ ద్వారా మందిని, ఉపాధి హామీ పథకం పరిధిలో మొత్తం 65 వేల మందిని మంది కూలీలను అక్షరాస్యత శిక్షణ కోసం ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు మొత్తం 100 గంటల పాటు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం (కూడికలు, తీసివేతలు)పై శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణను ప్రభుత్వం నియమించిన వాలంటీర్ల ద్వారా నిర్వహిస్తున్నామని, ఇందుకోసం అవసరమైన పాఠ్య పుస్తకాలు, వర్క్ షీట్లు అందజేయడంతో పాటు, వీడియో పాఠ్యాంశాల ద్వారా కూడా బోధన కొనసాగుతున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం లబ్ధిదారుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఫిబ్రవరి చివరి వారంలో ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు, అలాగే మార్చి 29వ తేదీన ఫైనల్ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి మహమ్మద్ ఆజాద్, జెడ్పి సీఈవో రవికుమార్ నాయుడు, పిడి శ్రీదేవి, మెప్మా పీడీ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రైల్వే సామాగ్రిని దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు ..

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



రైళ్లలో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు భారతీయ రైల్వే శాఖ నిరంతరం కృషి చేస్తోంది. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైళ్లలో నీటి సదుపాయాలు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు సమకూర్చబడుతున్నాయి. అయినప్పటికీ, కొంతమంది నిందితులు రైళ్లలో అమర్చిన కుళాయిలు, ఇనుప సామగ్రి వంటి రైల్వే ఆస్తులను దొంగిలించి స్క్రాప్ దుకాణాలకు విక్రయించడం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో డి ఎస్ ఈ/ ఆర్ పి ఎఫ్/గుంతకల్ ఏ ఎస్ సి /ఆర్ పి ఎఫ్/రేణిగుంట వారి ఆదేశాల మేరకు ఎం . సందీప్ కుమార్ ఇన్స్పెక్టర్/ఆర్ పి ఎఫ్ /తిరుపతి ఆధ్వర్యంలో తిరుపతి పరిధిలో ప్రత్యేక నిఘా, తనిఖీలు చేపట్టబడినవి. ఈ క్రమంలో నాజీర్ బాషా అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపినపుడు, అతను రైళ్లలో అమర్చిన నీటి కుళాయిలు మరియు రైల్వే పట్టాలపై ఉన్న ఇనుప సామగ్రిని దొంగిలించి స్క్రాప్ షాప్ వద్ద విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. అతని సమాచారం మేరకు సంబంధిత స్క్రాప్ షాప్ యజమాని హజారి లాల్ బెహరాను కూడా అదుపులోకి తీసుకొని, వారిపై రైల్వే చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం ఇద్దరినీ రైల్వే కోర్టులో హాజరు పరిచారు. గౌరవనీయ రైల్వే కోర్టు ఈ నేరాన్ని తీవ్రంగా పరిగణించి, నిందితులను సెంట్రల్ జైలు, నెల్లూరుకు రిమాండ్కు పంపింది. చిన్నచిన్న దొంగతనాలుగా భావించి నిర్లక్ష్యం చేయలేమని, ఇటువంటి చర్యల వల్ల వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడటమే కాకుండా రైల్వే శాఖ ప్రతిష్టకు భంగం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. రైల్వే ఆస్తుల సంరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని ఆర్ పి ఎఫ్ అధికారులు స్పష్టం చేశారు. ఈ చర్య ద్వారా ప్రయాణికులలో భద్రతపై విశ్వాసం మరింత బలపడింది. ప్రయాణికులు మరియు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, తిరుపతి.

# శ్రీ లక్ష్మి వృషబాచలేశ్వర స్వామి ఆలయానికి భద్రత కల్పించాలి

**- భద్రతా ఏర్పాట్లు, అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**- బీజేపీ జిల్లా అధికార గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె:




వేంపల్లి పాపాగ్ని నదీ తీరాన వెలసిన శ్రీ లక్ష్మి వృషబాచలేశ్వర స్వామి ఆలయానికి తగిన భద్రత కల్పించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు బుధవారం తిరుపతిలో టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భానుప్రకాశ్ రెడ్డి రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ అజాద్తో చరవాణి ద్వారా మాట్లాడినట్లు తెలిపారు. ఆలయ కమిటీ తీర్మానం అందిన వెంటనే భద్రతా సిబ్బంది నియామకం, నాయిబ్రాహ్మణుల నియామకానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తూర్పు, పడమర రాజగోపురాలు మరియు ప్రాకార నిర్మాణానికి టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారని గాలి హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నవీన్, గోవిందు గణేష్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో జోరుగా 'మై టిడిపి ' యాప్ ప్రచారం: 786రఫీ

**పోస్టర్లను ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షులు రఫీ!**

**ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు 1, 23, 25 వార్డుల్లో ముమ్మరంగా సాగుతున్న అవగాహన కార్యక్రమం!**

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



తెలుగుదేశం పార్టీని డిజిటల్ రంగంలో బలోపేతం చేసే దిశగా నాయుడుపేట మున్సిపాలిటీలో 'మై టిడిపి' యాప్ ప్రచార కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.వార్డుల్లో యాప్ ఇన్స్టాలేషన్ హడావుడి నాయుడుపేట టిడిపి పట్టణ అధ్యక్షులు 786 రఫీ ఆధ్వర్యంలో 1, 23, 25 వార్డుల్లోని అన్ని ప్రధాన కూడళ్లలో యాప్ పోస్టర్లను ప్రదర్శించారు. పార్టీ నాయకులు స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి వారి మొబైల్ ఫోన్లలో యాప్ను ఇన్స్టాల్ చేయిస్తూ, దాని ఉపయోగార్థం గురించి వివరిస్తున్నారు. పార్టీకి సంబంధించిన సమాచారం ప్రజలకు నేరుగా చేరేలా ఈ యాప్ ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు.

# వైయస్ కుటుంబీకులతోనే పులివెందుల అభివృద్ధి

**అభివృద్ధి అంటే వైయస్.... వైయస్ అంటేనే అభివృద్ధి - నూర్ భాషా దూదేకులసంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్**



ప్రజాభూమి,పులివెందుల
వైఎస్ కుటుంబ సభ్యులతోని పులివెందుల ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందిందని నూరు భాషా దూదేకుల సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ అన్నారు. బుధవారం ఆయన కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్ అంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే వైయస్ అని అన్నారు. వైఎస్ కుటుంబకులు పులివెందులను అన్ని విధాల అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చారన్నారు. పులివెందులలో సిమెంట్ రోడ్లు వేసి పులివెందుల ప్రాంతాన్ని మొట్టమొదటిగా అభివృద్ధి చేసిన ఘనత వైయస్ రాజారెడ్డిదే అన్నారు. వైయస్ రాజారెడ్డి సర్పంచ్ గా ఉన్నప్పటి నుంచి పులివెందులను అన్ని విధాల అభివృద్ధి చేస్తూనే వైఎస్ కుటుంబం ముందుకు సాగుతుందన్నారు. వైయస్ జయమ్మ సర్పంచ్ గా ఉన్నప్పుడు పులివెందులను ఎంతో అభివృద్ధి చేసి అవార్డు కూడా అందుకోవడం జరిగిందన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 190 గ్రామాల కు మంచినీటి పథకాన్ని అందించిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. ప్రజలకు తాగునీటి కష్టాలను లేకుండా చేయాలని వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో శ్రమించి సాగునీటిని పులివెందుల ప్రజలకు అందించడం జరిగిందన్నారు. 2004లో ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ప్రాంతానికి కాలువల ద్వారా కృష్ణా జలాలను తెప్పించిన ఘనత కూడా ఆయనదే అన్నారు. పులివెందుల ముదిగుబ్బ రోడ్డు తో పాటు పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు వేసి అభివృద్ధి వైపు నడిపించిన ఘనత వైయస్ కుటుంబానిదే అన్నారు. ఎక్కడ లేని విధంగా ఒక తాలూకాకు భూగర్భ డ్రైనేజీనే తీసుకొచ్చిన ఘనత కూడా వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. శిల్పారామం, రింగ్ రోడ్లు, జేఎన్టీయూ, ట్రిబుల్ ఐటీ, అంతర్జాతీయ పశు పరిశోధన కేంద్రం, ఇలా అనేక కార్యక్ర మాలను చేపట్టడం జరిగిందన్నా రు.2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మెడికల్ కాలేజీ, నేషనల్ హైవే, అరటి పరిశోధన కేంద్రం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ,ఆర్టీసీ బస్టాండ్ తో పాటు పులివెందుల ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసి చూపించారన్నా రు. పులివెందుల ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు సూర్యుడు ఉదయించక ముందే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. ఇలా వైఎస్ కుటుంబం పులివెందుల ప్రాంత ప్రజలకుఅన్ని విధాలఅభివృద్ధి చేస్తూ అందరికీ అందుబాటులో ఉన్న కుటుంబం వైయస్ కుటుంబం అన్నారు.ఎన్ని పదవులు అధిరోహించిన సామాన్య వ్యక్తుల మాదిరే ప్రజలతో మమేకం అవడం జరుగుతుందన్నారు. వైయస్ కుటుంబానికి పులివెందుల ప్రాంత ప్రజలకు ఎంతో అనుబంధం ఉందన్నారు. ఈ అనుబంధాన్ని ఎన్ని దుష్టశక్తులుతోడైనా కూడా విడదీయలేమన్నారు. వారి తపన ప్రజల సంక్షేమం కోసమే అని ఆయన అన్నారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలంటే అది జగన్మో హన్ రెడ్డితో సాధ్యమని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్

**దారుణం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్**



ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఆడ లేక మద్దెల దరువు అన్న చందంగా కేంద్ర ప్రభుత్వం యొక్క వ్యవహార శైలి ఉందని, ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద ప్రపంచ దేశాల ముందు భారత్ ప్రతిష్టను దిగజారుస్తున్న మోడీ వ్యవహార శైలికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను మరియు యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ను అరెస్టు చేయడం దారుణమని ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ అన్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వేదికగా ఏఐ సమ్మిట్ ను నిర్వహిస్తున్నటువంటి తరుణంలో గల్గోటియాస్ యూనివర్సిటీ చైనా రోబోను తామే తయారు చేశామని చెప్పి దేశం పరువు తీసినటువంటి ఘోరమైన అవమానం, ప్రతి విషయంలోనూ అమెరికా వద్ద భారతదేశాన్ని తాకట్టు పెడుతూ ప్రతి చిన్న విషయానికి కాంప్రమైజ్ అయిన నరేంద్ర మోడీ వ్యవహార శైలికి వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన శాంతియుత నిరసన సమంజసమైనదే అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ పరువు తీస్తు ప్రతి విషయంలో అమెరికా ముందు తలవంచుతున్న నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తీస్తున్న కేంద్ర ప్రభుత్వం యూత్ కాంగ్రెస్ శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే దీనికి భారతీయ జనతా పార్టీ, మోడీ ప్రభుత్వం అవాకులు చవాకులు పేల్చడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని దానికి తోడు బిజెపి యువ మోర్చా నాయకులు ఆంధ్రప్రదేశ్ లో అనేకచోట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడి చేసి ఫ్లెక్సీలను చించడం పనికిమాలిన చర్య అని ఆయన మండిపడుతూ అరెస్ట్ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థుల విజయ రహస్యం - నిత్య యోగా



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంప్‌లో భాగం గా యోగా అవగా హన కార్యక్రమం నిర్వహిం చబడిం దని కళాశాల ప్రిన్సి పాల్ ఎస్.నా గేంద్ర తెలిపారు. కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట శ్రీనివాస్ హార్ట్ ఫుల్ నెస్, యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీరం దృఢంగా, సరళంగా మారి రోగనిరోధక శక్తి పెరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 పిఓ డా. సి.మల్లీశ్వరమ్మ మాట్లాడుతూ, నేటి ఒత్తిడితో కూడిన ప్రపంచంలో ధ్యానం, ప్రాణాయామం మనసును ప్రశాంతంగా ఉంచుతాయని, యోగా చేయడం వల్ల జ్ఞాపకశక్తి మరియు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా, ఓర్పు, సహనం, క్రమశిక్షణ వంటి నైపుణ్యాలను కూడా యోగా ద్వారా అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ. ఆర్. తేజేంద్ర విద్యార్థులతో యోగా ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతలమడుగు పల్లి ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్ షేక్. మస్తాన్ వల్లి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పి-4కార్యక్రమం పకడ్బందీగా జరగాలి-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
లిజిల్లాలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అమలు చేస్తున్న పి-4 (ప్రభుత్వ--ప్రైవేటు--ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళుతున్నామనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్లానింగ్ పీయూష్ కుమార్ కు వివరించారు. బుధవారం అమరావతి నుండి పి-4 అమలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు బుధవారం స్థానిక కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఆర్థిక వృద్ధికి ప్రధాన ఆధారంగా పశుపోషణ రంగం ఉందని, జిల్లాలో రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. రైతులకు రుణ సదుపాయాలు పెంపొందించడం, ప్రభుత్వ సహకారాన్ని మరింత విస్తరించడం ద్వారా జీడీపీ వృద్ధిని సాధించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే జిల్లాలో తయారీ రంగ వాటా కేవలం 20 శాతమే ఉండటంతో పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. ఉపాధి అవకాశాలు పెంచేందుకు కొత్త పరిశ్రమలను ఆకర్షించాల్సిన అవసరం ఉందని, ఉపాధి కొరత కారణంగా బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వలసలు పెరుగుతున్నాయని తెలిపారు, కుప్పం, పుట్టపర్తి, చిత్తూరు, నగరి నియోజకవర్గాలలో పరిశ్రమల ఏర్పాటు దిశగా తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి, శ్రీనివాసులు జిల్లా పంచాయతీ అధికారి, సుధాకర్ డిఆర్డిఏ పిడి శ్రీదేవి, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి కుంభాభిషేక కార్యక్రమంలో... ఉన్నం వాసుదేవ నాయుడు దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు
శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ తాటిపర్తి హరిజనవాడలో శ్రీ శ్రీ రాముల వారి కుంభభిషేకం కార్యక్రమానికి గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, సతీమణి మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొని, అనంతరం వాసుదేవ నాయుడు దంపతులు, స్వామి వారి పూజలు పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు, దర్శనం అనంతరం గ్రామస్తులు అష్ట ఆయురోగ్యాలతో సంతోషంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నారు, వారితోపాటు సర్పంచ్ నాగేంద్ర,తాటి పర్తి గ్రామస్తులు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రజల్లో మూఢనమ్మకాల నిర్మూలన కోసం విద్యార్థులు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం పరిగి మండలం మోద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ పై అవగాహన సదస్సు, మూఢనమ్మకాలపై మ్యాజిక్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ పై అవగాహన పెంపొందిస్తూ మూఢనమ్మకాలపై మ్యాజిక్ షో జనవిజ్ఞాన వేదిక తాలూకా ప్రధాన కార్యదర్శి పెనుబోలు రామకృష్ణయ్య ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యంగా శివలింగం నోటి ద్వారా తీయడం, కర్పూర హారతిని నోట్లో మింగి వేయడం, తదితర రకరకాల మ్యాజిక్ లను సైన్స్ ను ఉపయోగించి ఎలా చేయవచ్చో ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఆయా ప్రదర్శనలను విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చూస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సైన్సును నమ్మి నిజ జీవితంలో వాటిని అవలంబించుకోవాలని సూచించారు. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, సైన్స్ ఉపాధ్యాయులు ఎస్తర్ రాణి, అంజలీదేవి, రామారెడ్డి, విశ్వ ప్రసాద్, ఉపాధ్యాయులు గురురాజారావు, మదనమోహన్ రెడ్డి, మల్లికార్జున, శంకర్, రాజశేఖర్, ప్రసాద్ , హెబ్బాగ్రేసి, మునుస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగులను అన్ని విధాలా ఆదుకుంటాం -వీల్ చైర్ల పంపిణి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
వికలాంగులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ పేర్కొన్నారు. బుధవారం హిందూపురం పట్టణంలో 1వ వార్డు కొట్నూరులో టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు, కొట్నూరు పాస్టర్ జాన్ పాల్ ఆధ్వర్యంలో వికలాంగులకు 25 వీల్ చైర్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. ముఖ్యంగా వికలాంగులు, అవసరమైన వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. వీల్ చైర్లు ఉపయోగించడం వలన వికలాంగులకు ఒకచోట నుండి మరొక చోటకు వెళ్ళుటకు కష్టతరం కాకుండా సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. నాయకులు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు నాగభూషణ, సురేష్, రామాంజి, కిష్టప్ప, రామకృష్ణప్ప, మహేష్, రంగప్ప, సాయి, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో దాతల సహకారం మరువలేనిది

**- మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు**



ప్రజాభూమి, వేంపల్లె
సమాజ సేవలో దాతల సహకారం ఎప్పటికి మరువలేనిదని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. బాడీ ఫ్రీజర్స్ ఉంచడానికి కావలసిన గది నిర్మాణానికి దాతలు సహాయ సహకారాలు అందించడం హర్షణీయమని అన్నారు. మంగళవారం రాజీవ్ కాలనీలో బాడీ ఫ్రీజర్స్ కు సంబంధించిన గది నిర్మాణానికి డాక్టర్ యోగీశ్వర బాబు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ సమాజ సేవలో దాతల సహకారం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. బాడీ ఫ్రీజర్స్ లను ఉంచేందుకు అవసరమైన ప్రత్యేక గది నిర్మాణానికి పలువురు దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఆయన తెలిపారు. పేదలు, అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అంత్యక్రియల సమయంలో ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ ఉచిత బాడీ ఫ్రీజర్స్ సేవను ప్రారంభించినట్లు తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవ చేస్తోందని ఆయన గుర్తు చేశారు. ఈ బాడీ ఫ్రీజర్స్ గది నిర్మాణం పూర్తయిన అనంతరం మరింత సమర్థవంతంగా సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు.

## క్రికెట్ బ్యాట్ పట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**శాసనసభ్యుల క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత**
**క్రికెట్, త్రోబాల్, టెన్నికాయిట్ ఆడిన ఎమ్మెల్యే సునీత**



ప్రజాభూమి, ధర్మవరం
నిత్యం రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా క్షేత్రంలో బిజీగా ఉండే ఎమ్మెల్యే పరిటాల సునీత సరదాగా కాసేపు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన శాసన సభ్యుల క్రీడా పోటీల్లో ఆమె ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లా శ్రీనివాస్- సత్యకుమార్ యాదవ్ టీమ్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరగ్గా మంత్రి సత్య కుమార్ టీంలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఓపెనర్లుగా మంత్రి సవిత, ఎమ్మెల్యే సునీత దిగారు. క్రికెట్ బ్యాట్ పట్టుకుని ఉత్సాహంగా ఆడుతూ సందడి చేశారు.



త్రో బాల్ పోటీలు పరిటాల సునీత వర్సెస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి టీమ్ ల మధ్య జరిగాయి. ఈ పోటీల్లో ఎమ్మెల్యే సునీత టీం గెలుపొందింది. టెన్నికాయిట్ పోటీలు ఎమ్మెల్యేలు సునీత, సింధూర మధ్య జరిగాయి. ఈ పోటీలో సింధూర గెలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజాప్రతినిధులంతా ఒకచోట ఇలా క్రీడా పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది అందరి మధ్య ఒక స్నేహపూర్వకమైన వాతావరణం ఉండటానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు....

## మార్కండేయ నగర్‌లో రహదారి నిర్మాణానికి భూమిపూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మున్సిపల్ పరిధిలోని మార్కండేయ నగర్ లో బుధవారం నూతన రహదారి నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్లతో ఎన్నో సంవత్సరాల నుండి వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఇక నుండి తొలగిపోతాయని తెలిపారు. హిందూపురం పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చారని, ఆ నిధులతో హిందూపురం రూపురేఖలు మారిపోతాయన్నారు. రాష్ట్రంలోనే హిందూపురం అభివృద్ధిలో ముందంజు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, వార్డు ఇంచార్జీ మహమ్మద్ అమీన్, టీడీపీ మైనార్టీ అధ్యక్షులు అన్వర్, టీడీపీ నాయకులు నజీర్, నూర్, ఖాన్, డైమండ్ బాబా, ముసవీర్, షారూక్, షబ్బీర్, ముక్తియార్, ఆరీఫ్, మక్బూల్, భూషణ సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చేనేతను ఆదరించడం అంటే సంస్కృతిని కాపాడటమే -రాటాల రామయ్య



ప్రజాభూమి, సిద్ధవటం: చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు అది ప్రతీక అని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య పేర్కొన్నారు. బుధవారం సిద్ధవటం మండలం ఉప్పరపల్లెలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యంత్రాల ఆధిపత్యం వల్ల చేనేత కార్మికులు ఆర్థికంగా చితికిపోతున్నారని, వారి శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం చేనేత వస్త్రాలను వాడటం అలవాటు చేసుకుంటే వేలాది మంది కళాకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని తెలిపారు. "స్థానికాన్ని ఆదరిద్దాం -- కళాకారులను కాపాడదాం" అనే పిలుపుతో చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఆయన ప్రజలను కోరారు.

## ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి-ఏఐటీయూసీ

**- కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి**




ప్రజాభూమి పోరుమామిళ్ల :
రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, ఆశా యూనియన్ నాయకులు రిజ్వానా విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా కార్యకర్తలు ప్రజలకు ఎన్నో రకాల ఆరోగ్య సేవలు అందిస్తూ శిశు సంరక్షణ కొరకు వారు ఎల్లవేళలా పనిచేస్తున్నారని అయితే రాష్ట్ర ప్రభుత్వం పనికి తగ్గ వేతనం ఇవ్వకపోగా పనిభారాలు అధికంగా పెంచుతూ వెట్టి చాకిరి చేయిస్తున్నారని చేయిస్తూ వాళ్లపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నారా లోకేష్ పాదయాత్రలో ఆశా కార్యకర్తలకు న్యాయం చేకూరుస్తానని కనీస వేతనం అమలు చేస్తానని హామీ ఇచ్చారు రెండు సంవత్సరాలు పూర్తి అయితున్నప్పటికీ కూడా ఇంతవరకు ఆ ఊసే ఎత్తకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్యాని వారు తెలిపారు సుప్రీంకోర్టు నిర్ణయాలు మేరకైనా కనీస వేతనం అమలు చేసి కనీస వేతనాలను ఇవ్వకపోవడం గత ప్రభుత్వంలో కరోనా టైంలో ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించి ఆ క్రమంలో కరోనా సోకి ప్రాణం పోయినా ఆశా కార్యకర్తలు ఉన్నారు వారి కుటుంబానికి ఉద్యోగం కల్పించకపోగా వారికి రావాల్సిన డబ్బులను కూడా చెల్లించకపోవడం ఆశా కార్యకర్తలు 62 సంవత్సరాలు వయసు పైబడిన వాళ్లు వాళ్లని నిర్ధాక్షణంగా విధులలో నిండి తొలగిస్తున్నారు వారు అన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందించి వైస్ అయిపోయిన కాలంలో ఎలాంటి ఆధారం లేకుండా ఖాళీ చేతులతో ఇంటికి పంపించడం ప్రభుత్వాలకు తగదని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి కేశవ, అధ్యక్షులు పిరయ్య, ఖదీజా బేగం, సైదాబి, వెంకటసుబ్బమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి



## సూర్యఘర్‌తో సేవ్ ఎనర్జీ.. సేవ్ మనీ

### - పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఇంధనాన్ని వృధా చేస్తే డబ్బును వృధా చేసినట్లేనని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరిగి సేవ్ ఎనర్జీ – సేవ్ మనీ నినాదాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ ఇంధన పొదుపును పాటించాలని, అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలె క్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. పీఎం సూర్యఘర్ ద్వారా రాయితీతో ఏర్పాటుచేసుకున్న సౌర విద్యుదుత్పత్తి వ్యవస్థ ద్వారా వినియోగించుకోగా అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు ప్రభుత్వం నుంచి తిరిగి డబ్బు పొందేందుకు వీలుందన్నారు. ఇంధన పొదుపును ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని.. సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకర పర్యావరణాన్ని భావితరాలకు బహుమతిగా అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

## అక్షరఆంధ్ర కార్యక్రమము విజయవంతం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :



నూరు శాతం అక్షరాస్యత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ రూపొందించిన అక్షరాస్యత కార్యక్రమం 'ఉల్లాస్'-02 'అక్షర ఆంధ్ర' కార్యక్రమము అమలుకు అన్ని చర్య లు తీసుకోవాలని విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ అన్ని జిల్లాల కల్లెక్టర్ల కు సూచించారు. విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ గత నెల 12 న సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశమునకు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజి హాజరైనారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కోర్సు మొత్తం వ్యవధి: 100 గంటలు అందులో వీడియో పాఠాలు: 15 గంటలు, తరగతి బోధన : 40 గంటలు, వర్క్బు,మోడల్ పేపర్ల అభ్యాసం: 45 గంటలు గా నిర్వహించాలని తెలిపారు. మహిళలకు క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత , డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం వినూత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26 లో కృష్ణాజిల్లాలో మొత్తం 73,237 మంది నిరక్ష్యరాసులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు. జిల్లాలో 25 రూరల్ మండలాల్లో కమిటీలో డిఆర్డిఏ, మెప్మా బాధ్యతలు వివరిస్తూ గుర్తించిన వాలంటీర్లు, అభ్యాసకులను మ్యాచింగ్ బ్యాచింగ్ జరిపి స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా అక్షర ఆంధ్ర యాప్ నందు నమోదు చేయాలి అని తెలిపారు. వయోజన విద్య వాలంటీర్ టీచర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతిరోజూ అక్షర కేంద్రాలను సందర్శించి యాప్ నందు ఫోటోతో పాటు ఆ రోజు జరిగిన బోధన వివరములు సమర్పించవలసిందిగా ఆదేశించారు. అక్షరాస్యతా కార్యక్రమములో భాగముగా భోదన తరగతుల నిర్వహణకు ప్రైమర్లు, అభ్యసన కార్యక్రమములు, వర్క్ షీట్లు అందించారు.. టిసిఎస్ ద్వారా ఫైనాన్షియల్ లిట్రసి, డిజిటల్ లిట్రసి కి సంబందించి 42 వీడియో పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమములో రవికాంత్, జి ఎస్ డబ్ల్యూఎస్ నోడల్ ఆఫీసర్, పి. శేషు కుమార్ పాల్గొన్నారు.

## దక్షిణాసియాలోనే అతిపెద్ద ట్రావెల్ ఎక్స్‌పో 'SATTE'లో మెరిసిన ఏపీ పర్యాటక రంగం


**ఢిల్లీ 'యశోభూమి'లో ఏపీ టూరిజం స్టాళ్లకు విశేష స్పందన**

**జాతీయ, అంతర్జాతీయ టూర్ ఆపరేటర్లతో ఏపీ ప్రతినిధుల బృందం భేటీ**

**రాష్ట్ర పర్యాటక రంగానికి గ్లోబల్ బ్రాండింగ్ కల్పించడమే లక్ష్యం**

అమరావతి/న్యూఢిల్లీ ప్రజా భూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో న్యూఢిల్లీలోని 'యశోభూమి' (IICC)లో ఫిబ్రవరి 25 నుండి 27 వరకు జరుగుతున్న దక్షిణాసియాలోనే అతిపెద్ద ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్ 'SATTE' (సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్)లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రతినిధుల బృందం చురుగ్గా పాల్గొన్నది. రాష్ట్ర పర్యాటక శాఖ తరపున డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పద్మారాణి, మార్కెటింగ్ మేనేజర్ రఫీక్ అహ్మద్ తదితర ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొని ఏపీ పర్యాటక రంగానికి సంబంధించిన విశేషాలను ప్రపంచ దేశాల ప్రతినిధులకు వివరించారు.ఏపీ పర్యాటక శాఖ స్టాళ్లలో రాష్ట్రంలోని ప్రముఖ ట్రావెల్ మరియు హాస్పిటాలిటీ సంస్థలు తమ సేవలను ప్రదర్శించా యి. ఇందులో విశాఖపట్నం నుండి ప్రవాసిన్, ట్రెక్ సమ్, హాలిడే వరల్డ్, రాడిసన్ బ్లు రిసార్ట్ లు, తిరుపతి నుండి బృందావన్ హాలిడేస్, స్టార్ లెట్ స్యూట్, న్యూఢిల్లీ నుండి ఈజ్ మై ట్రిప్ తదితర ప్రముఖ సంస్థలు భాగస్వాములయ్యాయి.ప్రధానంగా రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లను నేషనల్, ఇంటర్నేషనల్ లెవల్ టూర్ ఆపరేటర్లతో అనుసంధానం చేయడం ద్వారా పర్యాటక నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం లక్ష్యంగా ఏపీ బృందం తమదైన ప్రదర్శన చేసింది. ఏపీలోని సుదీర్ఘ తీరప్రాంతం, అరకు లోయ, గండికోట, ఆధ్యాత్మిక క్షేత్రాలైన తిరుపతి, విజయవాడ, శ్రీశైలం వంటి పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తోంది. వివిధ దేశాల పర్యాటకులను ఆకర్షించేలా తక్కువ ఖర్చుతో కూడిన వినూత్న ప్యాకేజీలను టూర్ ఆపరే టర్ల ద్వారా రూపొందించడం వంటి అంశాలను ఈ బృందం చర్చించింది..సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పిం చిన నేపథ్యంలో ఈ సదస్సు ఇన్వెస్టర్లను ఆకర్షించడానికి వేదికగా నిలిచింది. పర్యాటక శాఖ రూపొందించిన '2024-29 నూతన పర్యాటక పాలసీ' గురించి ఇక్కడి ప్రతినిధులకు వివరించారు. దీనివల్ల రాబోయే రోజుల్లో ఏపీకి మరిన్ని విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉం దని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ బ్రాండ్‌ను అంతర్జాతీయ వేదికపై పెంపొందించడమే తమ లక్ష్యమని, SATTE వంటి వేదికల ద్వారా ఏపీ రాష్ట్ర పర్యాటక సంపదను ప్రపంచానికి చూపిస్తున్నామన్నారు. దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేదోడుగా నిలుస్తుందని ఏపీ పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటల నేతృత్వంలో రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ పర్యాటక సదస్సుల్లో పాల్గొని ఏపీ టూరిజాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఏపీటీఏ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న టూర్ ఆపరేటర్స్ కి న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ఈ సదస్సులో ఏపీ పెవీలియన్ తరపున పాల్గొనే అవకాశం లభించడమే గాక జాతీయ, అంతర్జాతీయ ఏజెన్సీస్ ను కలిసే అవకాశం దొరకడం విశేషం.. తద్వారా వారి సేవలు మరింత విస్తరించేందుకు వీలు కలుగుతుంది.. ఈ నేపథ్యంలో ఏపీటీఏ పోర్టల్ లో టూర్ ఆపరేటర్లు త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేసుకుంటే వారికి ఈ అవకాశం కలుగుతుందని అధికారులు వెల్లడించారు.



## ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి – తెలుగుదేశం పార్టీ విస్తరణే లక్ష్యం

**ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**

ప్రజాభూమి ,గొల్లపూడి :



ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి –తెలుగుదేశం పార్టీ విస్తరణే మా ప్రధాన లక్ష్యం” అని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ స్పష్టం చేశారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గొల్లపూడిలో నిర్మాణం చేయనున్న ఎన్టీఆర్ జిల్లా నూతన టీడీపీ కార్యా లయ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టి బాబు ఇతర టిడిపి నాయ కులతో కలిసి పరిశీలించారు.త్వరలో శుభముహూర్తంలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. స్థలాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, భవన రూపకల్పన, విభాగాల వారీ కార్యాలయ గదులు, సమావేశ మందిరం, మీడియా సెంటర్, శిక్షణ హాల్, డిజిటల్ కమ్యూనికేషన్ విభాగం, కార్యకర్తల కోసం ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక సాంకేతిక వసతులతో, పారదర్శకతకు ప్రతీకగా నిలిచే విధంగా కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం కేవలం భవనం మాత్రమే కాకుండా— పార్టీ కార్యకలాపాలకు శక్తివంతమైన కేంద్రంగా, కార్యకర్తలకు మార్గదర్శక వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయ కేంద్రముగా నిలిచేల నిర్మాణం చేస్తామన్నారు. టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత ప్రతిష్టను సంపాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం, పరిపాలనా దక్షత, ప్రజలతో ఉన్న అనుబంధం ఆమెకు బలమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ విస్తరణ, యువతకు బాధ్యతల అప్పగింత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడం, సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం జిల్లా నడిబొడ్డున కార్యాలయం ఉండటం వల్ల అన్ని నియోజకవర్గాల ప్రజలకు, నాయకులకు సులభంగా చేరుకునే అవకాశముంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ, ప్రజల అభిప్రాయాల సేకరణ, సమస్యలపై సమర్థవంతమైన స్పందనకు ఈ కార్యాలయం కేంద్రబిందువుగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద, రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మశేఖర్ , విజయవాడ మార్కెట్ చైర్మన్ నర్రా వాసు , ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను నాయక్, , టిడిపి నాయకులు బొర్రా తిరుపతిరావు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ లతో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## రూ.2.44 కోట్లతో ఐదు రోడ్లు మంజూరు

**మోపిదేవి మండలంలో మూడు రోడ్లకు రూ.1.46లక్షలు**

**చల్లపల్లి మండలంలో రెండు రోడ్లకు రూ.98 లక్షలు**

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:



రూ.2.44 కోట్లతో నాలుగు ప్రధాన రహదారులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ-2.0 కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ నాలుగు రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మోపిదేవి మండలం మోపిదేవి- వెంకటాపురం ప్రధాన రహదారి 0.0 కిలోమీటర్ నుంచి 2.0 కిలోమీటర్ వరకూ రూ.48 లక్షలు, 2.0కిలోమీటర్ నుంచి 3.9 కిలోమీటర్ వరకూ రూ.49 లక్షలు మొత్తం 3.9 కిలోమీటర్లు నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.97 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. మోపిదేవి వద్ద జాతీయ రహదారి-216 నుంచి కొక్కిలిగడ్డ వెళ్లే ప్రధాన రహదారి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వివరించారు. చల్లపల్లి మండలంలో నడకుదురు గ్రామ పంచాయతీ పరిధిలోని రాముడుపాలెం గ్రామ ప్రధాన రహదారి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు, నాదెళ్లవారిపాలెం రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వివరించారు.

## ఈనెల 28న గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు జాబ్ మేళా

**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఫిబ్రవరి 28న శనివారం ఉదయం 09:00 గంటలకు గన్నవరంలోని ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, టెస్ట్2బిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్, బంధన్ బ్యాంక్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, సంతోష్ ఆటోమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిఐఈఎల్, ఇన్నోవ్సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్(మెకానికల్, సివిల్) పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఫిబ్రవరి 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి,ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి , తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/ వెబ్సైట్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9676708041, 9494005725 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఆపన్నహస్తమే జీవితానికి ఆశాకిరణం..

### - దివ్యాంగుని సంకల్పానికి కలెక్టర్ లక్ష్మీశ భరోసా!

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రతికూల పరిస్థితులు మనిషిని వెనక్కి నెట్టవచ్చు! కానీ, ధైర్యం, పట్టుదల ఉంటే అదే పరిస్థితులు విజయానికి పునాది కావచ్చు అనే మాటకు ప్రత్యక్ష నిదర్శనం విజయవాడ బోస్‌నగర్ కండ్రికకు చెందిన ఎం. మల్లికార్జున నాయుడుస్వామి. దివ్యాంగుడైనప్పటికీ జీవితంపై నమ్మకం కోల్పోకుండా స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నారు. చిన్న స్టీల్ దుకాణం ప్రారంభించి, కష్టపడి పనిచేస్తూ బతుకు బండిని లాగిస్తున్నారు. ప్రతిరోజు తన శారీరక ఇబ్బందులను జయిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆత్మగౌరవంతో జీవించాలనే ఆయన తపన చుట్టుపక్కల వారికి స్ఫూర్తిగా నిలుస్తోంది.తన వ్యాపారాన్ని మరింత విస్తరించి, స్థిరమైన ఆదాయ వనరుగా మార్చుకోవాలనే లక్ష్యంతో రూ. 5 లక్షల రుణం మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో తీసుకున్న ముద్రా రుణాన్ని పూర్తిగా చెల్లించానని, ప్రస్తుతం ఎలాంటి బకాయిలు లేవని వివరించారు. బ్యాంకు రుణం అందితే తన దుకాణాన్ని అభివృద్ధి చేసి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. మల్లికార్జున నాయుడు చూపిస్తున్న ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు. “జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే మీ సంకల్పం అభినందనీయం. అవసరమైన విధంగా చేయూత అందించేలా చర్యలు తీసుకుంటాం” అని భరోసా ఇచ్చారు.సమాజంలో అవకా శాల కోసం ఎదురు చూడకుండా, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలనే సందేశాన్ని మల్లికార్జున నాయుడుస్వామి జీవితం ఇస్తోంది. ఆపన్నహస్తం అందితే ఆయన కలలు కచ్చితంగా నిజమవుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :




జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కు సంబంధించిన కీలక పనితీరు సూచికల వివరాలను వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో కీలక పనితీరు సూచికల( కే.పి.ఐ) పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారికి సంబంధించిన కీలక పనితీరు సూచికలు సిద్ధం చేసి వెంటనే అందజేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఒక గూగుల్ స్ప్రెడ్ షీట్ తయారు చేశామని, అందులో వారి వివరాలను పొందుపరచాలన్నారు. ఇదే చివరిసారిగా నివేదిక అడుగుతున్నామని ఇకపై ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నర్సింహులు, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, సి పి ఓ ఉమాదేవి, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డి ఈ ఓ సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జే జ్యోతి, జిజిహెచ్ పర్యవేక్షకులు శ్రీనివాస రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వైజెఆర్ డిఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :




ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని వైజెఆర్ డిఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో యువతి ,యువకులు రక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య , మహిళా పోలీస్ స్టేషన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. రామేష్ బాబు, ఈగల్ టీం, సైబర్ క్రైమ్ శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యువతను దృష్టిలో ఉంచుకుని సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్ అవగాహన, అక్రమ మానవ రవాణా (ఇమ్మోరల్ ట్రాఫికింగ్), యాంటీ ర్యాగింగ్, మహిళల హక్కులు, పోక్సో చట్టం గురించి వివరంగా అవగాహన కల్పించారు.సైబర్ నేరాల నుండి ఎలా రక్షించుకోవాలి, డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలు, ర్యాగింగ్ నేరమని దాని చట్టపరమైన పరిణామాలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, బాలల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం అంశాలను వివరించారు. అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లపై కూడా సమాచారం అందించారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యువత చట్టాలపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుత పౌరులుగా మారాలని అధికారులు పిలుపునిచ్చారు.

## అయోధ్య రామ మందిరం మొదటి వార్షికోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :

మచిలీపట్నం ఈడేపల్లిలో కొలువై ఉన్న అయోధ్య రామమందిరం మొదటి వార్షికోత్స కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని మంగళ తోరణాలతో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సత్య సాయి సేవాసమితి సేవాదళ సభ్యులు ఈ సందర్భంగా నారాయణ సేవను జరిపించారు. సాయి భక్తులు లలితా సహస్ర నామము విష్ణు సహస్ర నామము కాలభైరవ అష్ట కాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో గౌర వెంకటేశ్వరరావు, కుమ్మరి జలా చంద్రుడు, గోపాల వెంకటేశ్వరరావు, కుమ్మరి హర్ష, గోపాల సాయిబాబు, బొంకూరి సురేష్, కుమ్మరి రామాంజనేయులు, దేవనూరు మణిబాబు, గౌర హరిబాబు, సాయి సేవాసమితి కన్వీనర్ పోతు కూచి ఆంజనేయకుమార్, వరప్రసాద్, మోహన్, వెంకటలక్ష్మి, రంగనాయకమ్మ, సుంకర గంగా మహాలక్ష్మి మొదలు సాయి భక్తులు పాల్గొన్నారు.



Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

## ఈస్టెన్ డెల్టా కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ కి శుభాకాంక్షలు



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

ఈస్ట్రెన్ డెల్టా కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ కి పలువురు జనసేన నేతలు జన్మదిన శుభాకాంక్షలు. ఈమేరకు బుధవారం ఆయనను కలిసి పుట్టినరోజు పురస్కరించుకుని పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేసారు.కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, జనసేన నాయకులు బొండా సూర్య సుబ్బారావు నాయుడు ,తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వెంకటేష్ నటించిన మన శంకర వరప్రసాద్ గారు

- వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా
- ఫిబ్రవరి 28న సాయంత్రం 5:30 గంటలకు.. మీ జీ తెలుగులో, జీ5లోనూ అందు బాటులో

**ప్రజాభూమి ప్రతినిధి-అనంతపురం**

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మన శంకర వరప్రసాద్ గారు మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హై-ఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ థియేట్రికల్ రన్‌లో భారీ వసూళ్లు సాధించి, విస్తృత ప్రశంసలు అందుకుంది. మన శంకర వరప్రసాద్ గారు గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28, శనివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన మన శంకర వరప్రసాద్ గారు ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం జీ5(జుజు5) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారు. మెగాస్టార్ చిరంజీవి శంకర వరప్రసాద్ పాత్రలో కనిపించగా, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కెథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. భీమ్స్ సెసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్‌తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారింది. హృదయస్పర్శక కుటుంబ భావాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆత్మీయ ప్రదర్శనలతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా నిలిచింది. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి ప్రేక్షకాదరణను మరింతగా చాటుకుంది. మెగా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వరప్రసాద్ గారు సినిమాని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసేయండి.



## వ్యవసాయ శాఖ మంత్రి కలిసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.



**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు**

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని విజయవాడలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు రైతాంగ, కోకో పంటల రైతుల అంశాలపై మంత్రి అచ్చం నాయుడు తో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చర్చించారు. మంత్రి అచ్చం నాయుడు రైతు సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్ సహా పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సతీష్‌కు కొత్తపేట ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ చేయూత

### రూ.27 వేల ఆర్థిక సాయం అందజేత, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సభ్యులు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్ గంగ్రోతు సతీష్‌కు ది కొత్తపేట నియోజకవర్గ నూతన ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. సభ్యుల సహకారంతో బుధవారం రావులపాలెం మండలం ఈతకోటలో సతీష్‌ను పరామర్శించి రూ.27,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, మీడియా అంటే కులమతాలకు అతీతంగా అందరూ ఒకే కుటుంబ సభ్యులుగా ఉంటామని, తమలో ఎవరికైనా ఆపద వస్తే అందరం కలిసి సహాయం చేసుకుంటామని అందులో భాగంగానే తోటి మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకొని తమవంతుగా సాయం అందిస్తున్నామని, తొందరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగి తన వృత్తిలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. అదే విధంగా అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు రావులపాలెం సి.ఆర్.సి సంస్థ కార్యవర్గ సభ్యులు స్పందించి రూ.25,000 ఆర్థిక సహాయం అందించింది. సి.ఆర్.సి పాలకవర్గ సూచన మేరకు మేనేజర్ వీరభద్రరావు అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఈ మొత్తాన్ని సతీష్‌కు అందజేశారు. సతీష్ కుటుంబ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు సి.ఆర్.సి కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతకు ఇది నిదర్శనమని పలువురు తెలిపారు.



## సిగరెట్ మాఫియాను అరికట్టండి.

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్....

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

రాష్ట్రంలో సిగరెట్టు మాఫియా యదేచ్ఛగా పేట్రేగిపోతుందని ఈ మ్యాఫియాను తక్షణం ప్రభు త్వం అరికట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ బుధవారం ఒక ప్రకట నలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిగరెట్ వ్యసనం అనేది తప్పని అయితే బడ్జెట్ ముందు నుంచి కృత్రిమ కొరత సృష్టించి, అధిక రేట్లకు విక్రయిస్తూ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారని విమర్శించారు. రూ.170 ఉన్న పెట్టె రూ.250 అమ్ముతూ రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. డీలర్లు, వ్యాపారులు ఈ కథంగమంతా నడిపిస్తున్నా వాణిజ్య శాఖ, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణం స్పందించి అధిక రేట్లతో కోట్ల రూపాయలు దండుకుంటూ ప్రభుత్వానికి పన్ను ఎగ్గొడుతున్న మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు.



## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పూర్తి సహకారం అందిస్తుంది

### న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి

**ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి రాజమహేంద్రవరం లోని మనసా మానసిక చికిత్స కేంద్రం ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న వారి వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు మరియు ఇతర సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మానసిక రుగ్మతల నుండి పూర్తిగా ఉపశమనం పొందిన వారిని తిరిగి వారి కుటుంబ సభ్యులతో కలిపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా, చికిత్స పొందుతున్న రోగులతో మరియు వారి కుటుంబ సభ్యులతో కార్యదర్శి మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆసుపత్రి అందిస్తున్న సదుపాయాలు, వైద్యులు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చని రోగులకు వారి కుటుంబ సభ్యులకు సూచించారు.

# పోలీసు స్టేషనులో తణిఖీలు నిర్వహించిన ఐజి. జివిజి అశోక్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ పోలవరంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు ఈ ప్రాంతం యానాం సరిహద్దులో ఉండటం వల్ల మద్యం, పెట్రోలు,డీజిల్ స్మగ్లింగ్ జరుగుతూ ఉంటుంది వీటిని పూర్తగా అరిడతాం.అలాగే ఈ ప్రాంతం హైవే ప్రాంతం కావడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ట్రాఫిక్ అధికంగా ఉండే పాత ఇంజరం - ఎదుర్లంక బ్రిడ్జి, కొమరగిరి ప్రాంతాలను ప్రమాదకరమైన 'బ్లాక్ స్పాట్స్'గా గుర్తించారు. గత మూడేళ్లలో ఇక్కడ 24 మంది మరణించగా, ప్రమాదాల తగ్గింపునకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాము.మరొక ముఖ్య విషయం గోదావరినదిలో దూకి చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, గోదావరి వంతెనపై ఆత్మహత్యలను నిరోధించడానికి 52 సీసీ కెమెరాలు,మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేశాము.అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు పెట్రోలింగ్ మరియు అవగాహన బోర్డులను ఏర్పాటు చేస్తున్నాము.చిన్న పిల్లలపై అఘాయి త్యాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి, సస్పెక్ట్ షీట్లు తెరిచాము పేదరికాన్ని ఆసరాగా చేసుకుని జరిగే ఇటువంటి నేరాల పట్ల విద్యార్థులకు,తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తున్నాము. గంజాయి స్మగ్లింగ్ ను పూర్తిగా అడ్డుకున్నాము. గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకున్నామని అన్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా ఎస్.పి రాహుల్ మీనా, అమలాపురం డి.ఎస్.పి టి.ఎస్.ఆర్.కె ప్రసాద్. ముమ్మిడివరం సిఐ మోహన్ కుమార్, స్థానిక ఎస్.ఐ సిబ్బంది పాల్గొన్నారు.



## పాల కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

జిల్లా వ్యాప్తంగా పాల కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడులు జరుగుతున్నాయి . ఇటీవల రాజమండ్రిలో కల్తీ పాల వల్ల ఐదుగురు మృతి చెందిన సంఘటన నేపథ్యంలో పాలలో కల్తీ జరుగుతోందన్న సమాచారం మేరకు ఉన్నత అధికారులు విస్తృతమైన తనిఖీలు చేపట్టారు.బుధవారం జిల్లాలోని పలు మండలాలు, పట్టణాల్లో ఉన్న పాల సేకరణ కేంద్రాలు, డెయిరీలు, కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ బృందాలు సమన్వయంతో దాడులు నిర్వహించాయి. పాల నాణ్యతను పరిశీలిస్తూ కొవ్వు శాతం, నీటి మిశ్రమం, సింథటిక్ పదార్థాల వినియోగంపై నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు.ఫుడ్ సేఫ్టీ అధికారి కె. వెంకటరత్నం మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కల్తీ పాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని, ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. నిబంధనలు పాటించని పాల కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇక ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఉన్న పాలపై వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఈ దాడులతో జిల్లాలో పాల నాణ్యతపై పర్యవేక్షణ మరింత కట్టుదిట్టమైంది.

# పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- ఎమ్మెల్యే బండారు కృషితో నియోజకవర్గంలో అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుంది.
- తెదేపా యువనాయకులు బండారు సంజీవ్.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**


పేద, మధ్యతరగతి వర్గాల్లో అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తించని వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సీ.ఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని యువనాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని చెక్కులను అందజేశారు. అనంతరం సంజీవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో మన నియోజకవర్గం లో అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కొత్తపేట మండలానికి చెందిన 56 మందికి రూ.23,50,326లు విలువైన చెక్కులు అందజేశారు.



## వాహన ప్రయాణంలో హెల్మెట్ ప్రాణానికి రక్షణ

**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు**

ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని పెదపాడు మండల ఎస్ ఐ ఆర్. శ్రీను అన్నారు. 16 నంబరు జాతీయ రహదారి కలపర్రు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.పలువురు హెల్మెట్ లేని వాహనదారులతో హెల్మెట్ కొనుగోలు చేయించి ధరింపజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనుకోని ప్రమా దమైన జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ ప్రయాణాన్ని సాగించాలని సూచించారు.



# ప్రకృతి వ్యవసాయానికి కొత్త ఊపునిచ్చిన కొనుగోలు దారులు

- విక్రేతల అనుసంధాన సమావేశం
- ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాజీ స్పెషల్ సిఎస్ టి.విజయ కుమార్

**ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**

రాజమహేంద్రవరంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై స్థానిక జె ఎన్ రోడ్డు లోని (సూర్య గార్డెన్స్) కొనుగోలు దారులు – విక్రేతల అనుసంధాన సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలియ చేశారు. అందుకు అనుసరించి తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కొనసీమ, కృష్ణా, కాకినాడ (డెల్టా ప్రాంతం) జిల్లాలకు చెందిన బి ఆర్ సి (బయో రిసోర్స్ సెంటర్) ఉత్పత్తులు మరియు ఇన్‌పుట్‌ల స్టాల్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ డెల్టా ప్రాంత రైతులు, అగ్రిగేటర్లు, ప్రాసెసర్లు, రిటైలర్లు మరియు సర్వీస్ ప్రొవైడర్లు పరస్పర అనుసంధానం కావడానికి ఈ సమావేశం వేదికగా నిలిచిందన్నారు. రైతు ఉత్పత్తులకు ప్రత్యక్ష మార్కెట్ కల్పించడమే లక్ష్యంగా ఈ నెట్‌వర్కింగ్ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయన రహిత, నాణ్యమైన ఆహార ఉత్పత్తులను వినియోగ దారులకు అందించవచ్చని ఆమె తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయ రంగంలో ఉత్పత్తి మాత్రమే కాకుండా మార్కెటింగ్ వైపు కూడా దృష్టి సారించాలని సూచించారు. రైతు నుండి వినియోగదారుడికి నేరుగా అనుసంధానం ఏర్పడితే రైతు ఆదాయం గణనీయంగా పెరుగు తుందని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రజల ఆరోగ్య పరిస్థితుల్లో కూడా మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. రైతులు ధైర్యంగా ముందడుగు వేసి ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతు స్వావలంబన సాధిస్తారని, సమాజానికి ఆరోగ్య భద్రత కల్పించగలమని పేర్కొన్నారు. ప్రతి రైతు ఒక మార్పు దూతగా మారి, తన పొలంలో ప్రారంభించిన ప్రకృతి వ్యవసాయాన్ని పక్క రైతులకు కూడా పరిచయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం అనేది కేవలం పంటల ఉత్పత్తి కాదు ఇది భూమి, మనిషి మరియు ప్రకృతి మధ్య సమతుల్యతను నిలబెట్టే సుస్థిర జీవన విధానం అని ఉద్ఘాటించారు.మాజీ స్పెషల్ ప్రధాన కార్యదర్శి, రైతు సాధికార సమితి కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు, టి. విజయ్ కుమార్ (రిటైర్డ్ ఐఏఎస్) జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొని రైతులు, వ్యాపారవేత్తలు, కొనుగోలు దారులతో ప్రత్యక్షంగా సంభాషించడం జరిగింది. విత్తనం నుండి పంట కోత వరకు ప్రకృతి వ్యవసాయ విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. భూమి ఆరోగ్యం కాపాడుతూ స్వచ్ఛమైన ఆహార ఉత్పత్తులు పండించడంలో ప్రకృతి వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, ఇది కేవలం ఒక పద్ధతి మాత్రమే కాకుండా రైతు జీవన విధానంలో సానుకూల మార్పు తీసుకువచ్చే ఉద్యమమని వివరించారు. రసాయనాల అధిక వినియోగంతో భూమి సారవంతత తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రకృతి వ్యవసాయం భూమికి మళ్లీ జీవం పోసే సాధనమని తెలిపారు. జీవామృతం, ఘనజీవామృతం, వృక్ష కషాయాలు వంటి సహజ పద్ధతుల ద్వారా నేలలోని సూక్ష్మజీవులను సంరక్షించి, భూమి ఉత్పాదకతను దీర్ఘకాలికంగా పెంచుకోవచ్చని చెప్పారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, దిగుబడులు స్థిరంగా లభిస్తాయని, మార్కెట్‌లో రసాయన రహిత ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ రైతుకు మెరుగైన ఆదాయాన్ని అందిస్తుందని వివరించారు. భూమిని తల్లిలా భావించి దానిని రక్షించడం ప్రతి రైతు బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన నేల మరియు స్వచ్ఛమైన ఆహారం అందించడం మనందరి కర్తవ్యమని స్పష్టం చేశారు.



**రైతుల అనుభవాలు**

రైతులు సత్యనారాయణ, శ్రీనివాస్, రాంబాబు, మల్లికార్జునరావు తమ ప్రకృతి వ్యవసాయ అనుభవాలను వివరించారు. ఇతర రైతుల నుండి ఉత్పత్తులు సేకరించి వ్యాపారవేత్తలుగా ఎదిగిన విధానాన్ని తెలియజేశారు. రాంబాబు తన వద్ద దేశీ వరి, మిల్లెట్స్, పండ్లు, బెల్లం, తేనె తదితరంగా 40--45 ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, ప్రతి రైతు ఉత్పత్తి దశతో పాటు మార్కెటింగ్ దశలోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. రైతు ఒక ఉత్పత్తిదారుడిగానే కాకుండా వ్యాపారవేత్తగా కూడా ఆలోచించే దిశగా ముందుకు రావాలని పేర్కొన్నారు. ఉత్పత్తులకు బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ నుండి సాంకేతిక మార్గదర్శకత్వం, శిక్షణా కార్యక్రమాలు, మార్కెటింగ్ అనుసంధానం, ప్రభుత్వ పథకాల ద్వారా పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. రైతులు సమూహాలుగా ఏర్పడి పనిచేస్తే ప్రభుత్వ సహకారం మరింత సమర్థవంతంగా అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ అధికారులు సి. చంద్రశేఖర్ (ఎస్ టీ ఎల్ ), ప్రణయ్ భార్గవ్ (సీనియర్ కన్సల్టెంట్ – ఈ డి టీ ), బిజయ్ నరసింగ్ దేవ్ (టీ ఎల్ ), అలాగే జిల్లా అధికారులు కె. రాబర్ట్ పాల్ (డీఏఓ), మల్లికార్జునరావు (డీహెచ్ఓ), చక్రధర్ (డీడీఎం -- నాబార్డ్), ఎం. సునిల్ వినయ్ (ఏడీ మార్కెటింగ్), తూర్పు గోదావరి జిల్లా డీపీఎం తాతారావు, డెల్టా జిల్లాల డీపీఎంలు వెంకటేష్, నూకరాజు, ఎలియజార్, శ్రీనివాసరావు, శంకర్ నాయక్, ప్రకృతి వ్యవసాయ రైతులు, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, సహాయ సంచాలకులు ప్రాజెక్ట్ మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో రూ.35 లక్షల సీసీ రోడ్లు-డ్రైన్ల పనులకు శ్రీకారం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

గ్రామాభివృద్ధికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని తోటపల్లి గ్రామ సర్పంచ్ ఆరేపల్లి పద్మ అన్నారు. మంత్రి సహకారంతో మంజూరైన రూ.35 లక్షల నిధులతో తోటపల్లి గ్రామంలో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణ పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఆర్ వాసుదేవరావు మాట్లాడుతూ 3 మీటర్ల వెడల్పుతో 302 మీటర్ల పొడవు గల సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆరేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి సారథి సహకారంతో గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలలో కూడా రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి సారథికి తోటపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సహాయకురాలు కృష్ణవేణి,వెశీకన్న బాబు,బెజవాడ శివరాం ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు.



ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 26, ఫిబ్రవరి 2026

## ఇంటర్ ఇంగ్లీష్ పరీక్షకు 122 మంది హాజరు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష శాంతి యుతంగా నిర్వహించబడిందని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ జి. సుజాత తెలిపారు. మొత్తం 126 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 122 మంది పరీక్షకు హాజరయ్యారని, నలుగురు గైర్హాజరైనట్లు ఆమె వెల్లడించారు.

## మూడు గ్రామాలకు మౌలిక సదుపాయాల వరం

–రూ.3 కోట్ల సిసి రహదారులకు శ్రీకారం




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తెలిపారు. మంత్రి సహకారంతో ఆగిరిపల్లి మండలంలోని మూడు గ్రామాలకు సుమారు రూ.3 కోట్ల వ్యయంతో సిసి రహదారులు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని శోభనాపురం – ఈదర గ్రామాల మధ్య సిసి రహదారి నిర్మాణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. సుమారు ఒక కిలోమీటరు పొడవు, మూడు మీటర్ల వెడల్పుతో సిమెంట్ రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ రహదారి పూర్తయితే మూడు గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, వ్యవసాయ మరియు దినసరి అవసరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దొండపాటి ఏసుబాబు, నల్లజాల హరిబాబు, సాదం ఇందిర తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి సారథికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపన్నహస్తమే జీవితానికి ఆశాకిరణం..

– దివ్యాంగుని సంకల్పానికి కలెక్టర్ లక్ష్మీశ భరోసా!



ప్రజా భూమి ప్రతినిధి–విజయవాడ

ప్రతికూల పరిస్థితులు మనిషిని వెనక్కి నెట్టవచ్చు! కానీ, ధైర్యం, పట్టుదల ఉంటే అదే పరిస్థితులు విజయానికి పునాది కావచ్చు అనే మాటకు ప్రత్యక్ష నిదర్శనం విజయవాడ బోస్‌నగర్ కండ్రికకు చెందిన ఎం. మల్లికార్జున నాయుడుస్వామి. దివ్యాంగుడైనప్పటికీ జీవితంపై నమ్మకం కోల్పోకుండా స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నారు. చిన్న స్టీల్ దుకాణం ప్రారంభించి, కష్టపడి పనిచేస్తూ బతుకు బండిని లాగిస్తున్నారు. ప్రతిరోజు తన శారీరక ఇబ్బందులను జయిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆత్మగౌరవంతో జీవించాలనే ఆయన తపన చుట్టుపక్కల వారికి స్ఫూర్తిగా నిలుస్తోంది. తన వ్యాపారాన్ని మరింత విస్తరించి, స్థిరమైన ఆదాయ వనరుగా మార్చుకోవాలనే లక్ష్యంతో రూ. 5 లక్షల రుణం మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో తీసుకున్న ముద్రా రుణాన్ని పూర్తిగా చెల్లించానని, ప్రస్తుతం ఎలాంటి బకాయిలు లేవని వివరించారు. బ్యాంకు రుణం అందితే తన దుకాణాన్ని అభివృద్ధి చేసి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. మల్లికార్జున నాయుడు చూపిస్తున్న ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు. "జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే మీ సంకల్పం అభినందనీయం. అవసరమైన విధంగా చేయూత అందించేలా చర్యలు తీసుకుంటాం" అని భరోసా ఇచ్చారు. సమాజంలో అవకాశాల కోసం ఎదురు చూడకుండా, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలనే సందేశాన్ని మల్లికార్జున నాయుడుస్వామి జీవితం ఇస్తోంది. ఆపన్నహస్తం అందితే ఆయన కలలు కచ్చితంగా నిజమవుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# పంచాయతీ అధికారులు మురికి నీటిని తొలగించరా...?

- ఎన్నాళ్లు దోమలు బెడదతో బాధపడాలి...
- రోగాలు పడుతున్నాం బాబోయ్...
- మర్రివీడు పంచాయతీ ప్రజల ఆక్రందన....

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం మారుమూల గ్రామపంచాయతీ మర్రి వీడు గ్రామంలో సుమారు మూడు నెలల నుండి మురికి నీరు పల్లపు ప్రాంతమైన తమ వీధిలో నిల్వ ఉండి దోమలతో రాత్రులు పగలు నిద్ర లేకుండా చంటి బిడ్డలతో అల్లాడుపోతున్నామని ఆ గ్రామానికి చెందిన సిరిపరపు శివ గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని ప్రజా భూమికి బుధవారం తెలిపారు. తమ వీధిలో సుమారు మూడు నెలలు పైనుండే గ్రామంలో ప్రజల వాడుక నీరు అంతా వచ్చి తమ ఇంటి ముందరే ఉంటుందని కనీసం కాల్వ లో పూడిక తీయించేందుకైనా అధికారులు చొరవ తీసుకుపోకవడంతో చిన్న బిడ్డలతో ఆరోగ్య సమస్యలు కలిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని శివ వాపోయాడు. అంతేకాక నా ఇంట్లో ఉన్న చిన్న బిడ్డలు బయటకు వస్తే ఆ మురికి నీటితో ఆరోగ్య సమస్యలు రావచ్చు



అని ఆయన వెల్లడించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీలో ఉన్న పారిశుద్ధ్య నిర్మూలనకు అధికారులు సత్వర చర్యలు తీసుకోమని హెచ్చరించిన ఈ గ్రామపంచాయతీ అధికారులకు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం తొలగించే క్రమాన్ని ఎప్పటికప్పుడు మండల ఎంపీడీవో క్షేత్రస్థాయి పరిశీలన చేయకపోవడంతో తమ బాధను ఎవరికి చెప్పుకోవాలని సిరిపురపు శివ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యను పత్రిక ద్వారా తెలియపరుస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికైనా ఏలేశ్వరం మండల అభివృద్ధి అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# అధైర్య పడకండి... అండగా ఉంటా

- పులివెందులలో ప్రజా దర్బార్ నిర్వహించిన మాజీ సీఎం వైఎస్ జగన్
- ప్రజా దర్బార్‌లో జగన్‌కు వినతుల వెల్లువ
- సావదానంగా సమస్యలను విన్న వైయస్ జగన్

ప్రజా భూమి ప్రతినిధి–పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం ఆయన కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నలుమూలల నుండి వచ్చిన ప్రజలు, వైకాపా నాయకుల ,కార్యకర్తల, సమస్యలను ఆయన దృష్టికి కొంతమంది స్వయంగా తీసుకు వెళ్లారు. మరికొందరు అర్జీల రూపంలో ఆయన అందజేశారు. వారి సమస్యలను ఆయన సావదా నంగా విని, అర్జీలోని సమస్యలను చదివి అధైర్య పడవద్దని మీకు నేను అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. కొంతమంది సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరింపజేశారు. ఆయనను కలవడానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల పై సీత కన్ను వేశారని ఆయన అన్నారు. 20 నెలల నుండి పులివెందుల మున్సిపాలిటీకి ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదన్నారు. నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. మున్సిపాలిటీలో పోయిన వీధి దీపాలు కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడం దారుణం



అన్నారు. పులివెందుల నిధులు రాకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలబడిపోయాయి అన్నారు. గత ప్రభుత్వంలో పులివెందుల రూపురేఖలను మార్చడం జరిగిం దన్నారు. కూటమి ప్రభుత్వంలో వైకాపా నాయకుల పై కక్ష సాధింపులు, తప్పుడు కేసులు పెట్టడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయనతోపాటు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# బీచ్ సాండ్ ఖనిజాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## టైటానియం, రేర్ ఎర్త్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త దిశ : కొల్లు రవీంద్ర

ప్రజా భూమి ప్రతినిధి–విజయవాడ

ఆంధ్రప్రదేశ్‌ను టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని గనులు, భూగర్భ వనరుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాలు రాష్ట్రానికి సహజ వరమని, వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే భారీ పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. ఖనిజాలను తవ్వి ఎగుమతి చేసే దశను దాటుకుని, రాష్ట్రంలోనే శుద్ధి, ప్రాసెసింగ్, తుది ఉత్పత్తుల తయారీ వరకు పూర్తి విలువ పెంపు గొలుసును నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడ నోవోటెల్ లో "బీచ్ సాండ్ ఖనిజాల నుంచి టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ , శాశ్వత అయస్కాంతాలు -- ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం: అవకాశాలు" అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి కొల్లు మాట్లాడుతూ, టైటానియం, రేర్ ఎర్త్ పదార్థాలు రక్షణ, అంతరిక్ష, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలకు కీలకమని వివరించారు. భవిష్యత్ సాంకేతిక రంగాలన్నీ ఈ వ్యూహాత్మక ఖనిజాలపై ఆధారపడి ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు స్పష్టమైన విధానం, వేగవంతమైన అనుమతులు, భూకేటాయింపులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని టైటానియం, రేర్ ఎర్త్ పరిశ్రమల హబ్‌గా



తీర్చిదిద్దడంలో ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాజీ డీఆర్‌డీఓ చైర్మన్ , ప్రభుత్వ సలహాదారు డా. జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా టైటానియం, రేర్ ఎర్త్ మాగ్నెట్లకు భారీ డిమాండ్ పెరుగుతోందన్నారు. రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతికత, అధునాతన ఇంజినీరింగ్ రంగాల్లో ఈ పదార్థాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని వివరించారు. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండ దేశం ముందుకు సాగగలదన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా లభించే బీచ్ సాండ్ ఖనిజాలను సాంకేతిక పరిజ్ఞానంతో విలువ పెంచితే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడే స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు కలిసి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని సతీష్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (గనులు) ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ, దీర్ఘకాలిక ఖనిజ సరఫరా భద్రతతో పాటు పరిశ్రమలకు అనుకూల విధాన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

బీచ్ సాండ్ ఖనిజాల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక విధాన స్థిరత్వం, స్పష్టమైన మార్గదర్శకాలు అందుబాటులో ఉంటాయని ముఖేష్ కుమార్ మీనా భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారులకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, పోర్ట్ కనెక్టివిటీ వంటి అంశాలు ఆంధ్ర ప్రదేశ్ కు ఉన్న బలాలని చెప్పారు. వేగవంతమైన నిర్ణయాలతో పరిశ్రమలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరిశ్రమల వాతావరణాన్ని రాష్ట్రంలో ఏర్పరచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. ఏపీఎండీసీ వైస్ చైర్మన్ , ఎండీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గుర్తించిన బీచ్ సాండ్ ఖనిజ నిల్వలు పరిశ్రమలకు దీర్ఘకాలిక ముడి సరుకు భద్రతను అందిస్తాయని తెలిపారు. శాస్త్రీయ తవ్వకాలు, సమర్థవంతమైన ఖనిజ వేరు చేసే యూనిట్లు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ముడి ఖనిజాల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వరకు ఏపీఎండీసీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణ విస్తరణతో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుత తవ్వకాలతో పాటు పారదర్శకతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో నిపుణుల ప్యానెల్ చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేయనుంది.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై యుద్ధం!

- 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్. పి. వి. టీకా
- 1,683 ఆరోగ్య కేంద్రాల ద్వారా పంపిణీ
- 28న లాంఛనంగా జాతీయ స్థాయిలో పీఎం మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబుచే ప్రారంభం
- తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి–అమరావతి

మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్) నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్రంలోని 14 సంవత్సరాలు నిండిన సుమారు 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్.పీ.వీ(హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ఇవ్వనున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 0.5 ఎంఎల్ వ్యాక్సిన్ ను ఇంజక్షన్ రూపంలో ఇస్తామని, తద్వారా హెచ్.పీ.వీ వైరస్ ద్వారా వచ్చే క్యాన్సర్ల నుంచి రక్షణ లభిస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1,683 ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. తొలివిడత కింద ఇప్పటికే కేంద్రం నుంచి 1,90,890 డోసుల వ్యాక్సిన్ రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. అవసరాలకు తగ్గట్లు వ్యాక్సిన్ కేంద్రం నుంచి రాష్ట్రానికి అందుతుందని తెలిపారు. ఈ నెల 28న ప్రధాని మోదీ రాజస్థాన్ లోని అజ్మీర్లో ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, దీనికి అనుగుణంగా రాష్ట్రంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి తెలిపారు. వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమ ప్రారంభం, ఇతర ఏర్పాట్లపై మంత్రి సత్యకుమార్ బుధవారం ఉన్నతస్థాయిలో సమీక్ష జరిపారు.

### సర్టిఫికేట్ జారీ!

రాష్ట్రంలో కోల్డ్ చైన్ (నిల్వ) సదుపాయం కలిగిన 1,683 ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో మాత్రమే బాలికలకు వ్యాక్సిన్ అందిస్తారు. బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చేముందు అధికారులు తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి. ఆరోగ్య కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య వ్యాక్సిన్ ఇస్తారు. బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చినట్లు సర్టిఫికేటు అందచేస్తారు. విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సుమారు 3 నెలలపాటు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుంది. వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించిన వివరాలు యు-విన్ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లో రియల్ టైం డేటా కింద నమోదుచేస్తారు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెచ్.పీ.వీ వైరస్ క్యాన్సర్ల (టైప్ 6,11,16,18 ) ముప్పు దాదాపుగా తగ్గుతుంది.

### కర్నూలు జిల్లాలో అత్యధికంగా 23 వేల మంది బాలికలు

14 ఏళ్లు నిండి 15 ఏళ్లలోపు కలిగిన బాలికలు రాష్ట్రంలో 3,45,377 మంది ఉన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల శాఖ నుంచి సేకరించిన సమాచారం ప్రకారం అత్యధికంగా



కర్నూలు జిల్లాలో 23,957 మంది ఉన్నారు. తక్కువగా పోలవరం జిల్లాలో 2,777 మంది బాలికలు ఉన్నారు. 28 జిల్లాల్లో ఉన్న బాలికల సంఖ్యకు అనుగుణంగా వ్యాక్సిన్ ను జిల్లాలకు పంపిణీ జరుగుతోంది.

### సర్వైకల్లోనే హైరిస్కు కేసుల అత్యధికం!

మహిళలు క్యాన్సర్ బారినపడకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలను ఇంతకుముందే ప్రారంభించింది. రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం సత్యకుమార్ తొలి సంతకాన్ని క్యాన్సర్ సర్వే ఫైలుపైనే పెట్టారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 1.71 కోట్ల మందికి ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ (ఎన్సీడీ – 04) జరిగింది. ఇందులో 53,63,867 మంది మహిళలు ఉన్నారు. వీరిలో 6.40% (3,43,487 మంది) సర్వైకల్ క్యాన్సర్కు సంబంధించి హైరిస్కుతో ఉన్నారని గుర్తించారు . బ్రెస్ట్ క్యాన్సర్లో 4.64%, ఓరల్ క్యాన్సర్ లో 2.90% చొప్పున హై రిస్కు కేసులు ఉన్నట్లు గుర్తించారు. వీరికి దశల వారీగా పరీక్షలు నిర్వహించి.. ఫలితాల ఆధారంగా నిర్ధారణ జరిగిన అనంతరం మెరుగైన చికిత్స అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు.

### వ్యాక్సిన్ ఖరీదు రూ.3,927

దేశంలో అత్యధికంగా వెలుగుచూస్తోన్న క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ రెండోస్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్. పీ. వీ) వైరస్ వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 ఏళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి దాదాపు 6 లక్షల కేసులు నమోదువుతుండగా ఇందులో 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దేశంలో ఈ క్యాన్సర్ ప్రాబల్యం ఎక్కువగా ఉంది. 2040 నాటికి దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటా 20 లక్షలకు చేరే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 2 కోట్ల మంది క్యాన్సర్ బారినపడుతుండగా భారతీయులు 15 లక్షల మంది వరకు ఉన్నారు. సర్వైకల్ క్యాన్సర్ను రూపుమాపే అంతర్జాతీయ వ్యూహంలో భాగంగా ఈ వ్యాక్సిన్ కీలకపాత్ర పోషించబోతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సుల మేరకు కేంద్రం వ్యాక్సిన్ (గార్డాసిల్-4) బాలికలకు వేయనున్నారు. దీని ఖరీదు రూ.3,927. సింగిల్ డోస్ టీకా కార్యక్రమం 90 దేశాల్లో అమల్లో ఉంది.